# భవిష్యత్ ప్రజాపాలన

మా వార్త రేపటి భవిష్యత్‌కు నిదర్శనం

తెలుగు దినపత్రిక

bhavishyatprajapalana.in / epaper.bhavishyatprajapalana.in

ASN NEWS

ఎడిటర్ : చిట్ల విజయ్‌కుమార్ రెడ్డి తెలంగాణ - రంగారెడ్డి సంపుటి : 01 సంచిక : 209 శుక్రవారం , ఆగస్టు 28, 2026 , పేజీలు - 12 వెల : 1 /-


## ఏఐసీసీ పరిధిలో

# కొండా సురేఖ ఎపిసోడ్

**ఏ నిర్ణయమైన స్వాగతిస్తాం**



**నిజామాబాద్, ఆగస్టు 27:** మంత్రి కొండా సురేఖ అంశం కాంగ్రెస్ పార్టీలో తీవ్ర దుమారాన్ని రేపుతున్న విషయం తెలిసిందే. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కొండా సురేఖ కూతురు సుస్మిత తీవ్ర వ్యాఖ్యలు చ ం.. దీనిపై సురేఖకు క్రమశిక్షణ కమిటీ నోటీసులు ఇవ్వగా.. కుమార్తె కామెంట్స్‌కు తనను బాధ్యు రాలిని చేయొద్దంటూ మంత్రి వివరణ ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది. తాజాగా, ఈ వ్యవహారంపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. కొండా సురేఖ ఎపిసోడ్ ఏఐసీసీ పరిధిలో ఉందన్నారు. క్రమశిక్షణ కమిటీ నివేదికను ఏఐసీసీకి పంపించడం జరిగిందని తెలిపారు.కాంగ్రెస్ పార్టీలో ఎవరిపైనా కోపాలు, కక్షలు ఉండవని.. కొండా మురళి తనతో ఎలాంటి సంప్రదింపులు జరుప లేదని మహేశ్ స్పష్టం చేశారు. అధిష్ఠానం ఎలాంటి నిర్ణయం తీసుకున్నా.. స్వాగతిస్తామని చెప్పారు. బీసీలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చినంత ప్రాధాన్యం ఏ పార్టీ ఇవ్వలేదన్నారు. తెలంగాణకు రావాల్సిన నీటి వాటాలో రాజీ ఉండదని తేల్చిచెప్పారు. తెలంగాణకు ఏ రకం గానూ అన్యాయం జరగకుండా చూసే బాధ్యత ప్రభుత్వానిదని అన్నారు. తనకు నోటీసు అందిందని.. వివరాలు సమర్పిస్తానని ఈ సం దర్భంగా మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

## నేపాల్‌లో చిక్కుకున్న 23 మంది

# తెలంగాణ వాసుల గుర్తింపు

**హైదరాబాద్:** నేపాల్‌లో చిక్కుకున్న తెలంగాణకు చెందిన 23 మందిని ప్రాథమికంగా గుర్తించినట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. వీరికి సంబంధించిన వివరాలను కేంద్ర విదేశాంగ శాఖకు పంపించినట్లు వెల్లడించారు. నేపాల్‌లో ఉన్న తెలంగాణ ప్రజల భద్రతకు సంబంధించి కేంద్ర ప్రభుత్వంతో రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం సమన్వయం చేసుకుంటోందని మంత్రి తెలిపారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.నేపాల్ రాజధాని కాఠ్మాండులోని భారత రాయబార కార్యాలయంతో పాటు నేపాల్ అధికారులతో కూడా రాష్ట్ర ప్రభుత్వం సంప్రదింపులు జరుపుతోందని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. అక్కడ చిక్కుకున్న తెలంగాణ వాసుల పరిస్థితి, వారి భద్రతకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నట్లు చెప్పారు.ప్రత్యేక హెల్ప్‌లైన్, కంట్రోల్ రూమ్‌తెలంగాణ భవన్‌లో ప్రత్యేక హెల్ప్‌లైన్, కోఆర్డినేషన్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు మంత్రి వెల్లడించారు. రాష్ట్ర సచివాలయంలోనూ ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి పరిస్థితిని పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. నేపాల్‌లో చిక్కుకున్న వారి కుటుంబ సభ్యులు ఆందోళన చెందవద్దని మంత్రి విజ్ఞప్తి చేశారు. బాధితుల కుటుంబాలకు అవసరమైన సమాచారం అందించేందుకు, సహాయక చర్యలను సమన్వయం చేసేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా పనిచేస్తోందని చెప్పారు. నేపాల్‌లో ఇంకా ఎవరైనా తెలంగాణకు చెందిన వారు చిక్కుకుని ఉంటే వారి వివరాలను రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేయాలని మంత్రి



కోరారు. బాధితుల వివరాలు అందిన వెంటనే వారి పరిస్థితిని తెలుసుకుని అవసరమైన సహాయం అందించేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి పొంగలేటి తెలిపారు.ప్రస్తుతం మన దేశంలో విపత్తుల గురించి సమాచారం, అప్రమత్తం అందించే వ్యవస్థలు ఎలా ఉన్నాయి?ఒకప్పటితో పోల్చితే ఇప్పుడు చాలా ముందస్తుగానే విపత్తుల గురించి తెలుసుకోగలుగుతున్నాం. దేశాల మధ్య సమన్వయంతో కలిసి అప్రమత్తం చేసుకొని, పరస్పరం సహాయం చేసుకుంటే ఇంకా వేగంగా చర్యలు తీసుకోవడానికి అవకాశం ఉంటుంది.పర్వత ప్రాంతాల్లో వరద విపత్తులకు హైడ్రో ప్రాజెక్టులు, వంతెనలు, రోడ్లు కారణమవుతాయా?హైడ్రో ప్రాజెక్టులతో నీటిని ఆపుతాం. రోడ్ల నిర్మాణం ద్వారా నీటి ప్రవాహాన్ని మళ్లిస్తాం. ఇలా చేయడం వల్ల రిజర్వాయర్లకు నీటి ఒత్తిడి ఎక్కువవుతుంది. ఫలితంగా అక్కడి భూమి లోపలి పొరలు కరిగిపోవడం, కుంగిపోవడంతో జలాశయాలు తెగిపోతాయి. దీంతో ఒక్కసారిగా వరదలు సంభవిస్తాయి. డ్యామ్?లు, రోడ్ల నిర్మాణం ద్వారా ప్రకృతిపై ప్రభావం పడుతుంది. ఇది విపత్తుగా మారి రిజర్వాయర్ల మీద కూడా ప్రభావం చూపుతుంది. రెండు పరస్పరం నష్టం చేసుకునే అవకాశం ఉంది.భవిష్యత్తులో మన దేశానికి ఇలాంటి విపత్తులు రాకుండా ఉండాలంటే ఎలాంటి చర్యలు చేపట్టాలి?సాధ్యమైనంత వరకు నీటి ప్రవాహానికి ఆటంకం కలిగించకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. పర్వత ప్రాంతాల్లో నీరు స్వేచ్ఛగా ప్రవహించేలా తగిన ఏర్పాట్లు చేయాలి. ప్రభావిత ప్రాంతాలకు ఎగువ, దిగువన ఉండే వారితో సమన్వయం కలిగి ఉండాలి. ముందస్తుగా విపత్తులను పసిగట్టి, అక్కడి ప్రజలకు దాని గురించి అవగాహన కల్పించి అప్రమత్తం చేయాలి. ప్రవాహ ఉద్ధృతి ఎక్కువగా ఉండే ప్రాంతాలకు దూరంగా ఉండాలి. ఒకవేళ అలాంటి ప్రదేశాల్లో నివసిస్తే విపత్తు నిర్వహణలో పాల్గొనేలా శిక్షణ పొంది ఉంటే మంచిది.

## హనుమకొండలో మాజీమంత్రి

# హరీశ్‌రావు అరెస్టు



**హనుమకొండ, ఆగస్టు 27:** జిల్లాలోని కలెక్టరేట్ వద్ద ఉద్రిక్తత చోటు చేసుకుంది. టీఎన్జీవోలు చేపట్టిన ధర్నాలో పాల్గొన్న మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావును పోలీసులు అరెస్ట్ చేశారు. అయితే పోలీస్ వాహనం ఎక్కేందుకు మాజీ మంత్రి నిరాకరించారు. కాలినడకనే పోలీస్‌స్టేషన్ వెళ్లారు. కలెక్టరేట్ నుంచి సమీపంలోని పోలీస్ స్టేషన్ వరకూ హరీశ్ రావు కాలినడకన వెళ్లారు. మాజీ మంత్రి అరెస్ట్‌కు నిరసనగా సుబేదారి పోలీస్ స్టేషన్ ఎదుట బీఆర్ఎస్ శ్రేణులు బైఠాయించారు. మాజీ మంత్రిని వెంటనే విడుదల చేయాలంటూ నినాదాలు చేశారు. సీఎం రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేయడంతో సుబేదారి పోలీస్ స్టేషన్ వద్ద టెన్షన్ వాతావరణం నెలకొంది.కాంగ్రెస్ ప్రభుత్వంలో రిటైర్మెంట్ బెనిఫిట్స్ రావాలంటే 15 శాతం కమిషన్ ఇవ్వాలని మాజీ మంత్రి హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యోగులకు మెరు గైన ఇవ్వాలని, పెండింగ్ చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రజాప్రభుత్వం లో ఉపము ఖ్యమంత్రి భట్టిని కలవాలంటే సెల్‌ఫోన్ కూడా అనుమతి ఇవ్వడం లేదన్నారు. రేవంత్ సర్కార్ అన్ని వర్గాలను మోసం చేసింది ఆరోపించారు. రైతులు, ఉద్యోగులు, నిరుద్యోగు లు, విద్యా ర్థులు రోడ్డెక్కుతున్నా పట్టించుకోవడం లేదని మండిపడ్డారు.

## తెలంగాణలో జనగణనకు

# గెజిట్ నోటిఫికేషన్




**హైదరాబాద్:** తెలంగాణలో జనఅంబం 2027కు సంబంధించి ప్రభుత్వం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. జనగణనకు సంబంధించిన గెజిట్ నోటిఫికేషన్‌ను మరోసారి ప్రచురించాలని ఆదేశించింది. ఈ మేరకు ఆగస్టు 29న తెలంగాణ గెజిట్‌లో నోటిఫికేషన్ ప్రచురించనున్నారు. జనఅంబం 2027లో భాగంగా ప్రజలకు సంబంధించిన మొత్తం 40 రకాల వివరాల సేకరణకు కేంద్రం ఆదేశాలు జారీ చేసింది.వ్యక్తిగత వివరాల నమోదు జనగణనలో భాగంగా ప్రతి వ్యక్తికి సంబంధించిన ప్రాథమిక వివరాలను సేకరించనున్నారు. ఇందులో పేరు, వయస్సు, లింగం, వైవాహిక స్థితి వంటి వివరాలు ఉంటాయి. అలాగే కులం, మతం, ఎస్సీ, ఎస్టీ తదితర వివరాలను కూడా నమోదు చేయాలని ఆదేశాలు ఇచ్చారు. విద్యార్హతలు, ఉద్యోగం, వృత్తి తదితర వివరాలను కూడా జనగణనలో నమోదు చేయనున్నారు. ఒక వ్యక్తి ఏ రంగంలో పనిచేస్తున్నారు? వారి వృత్తి ఏమిటి? వంటి అంశాలను కూడా సేకరించనున్నారు.వలసల వివరాలపై ప్రత్యేక దృష్టిప్రజల వలసలకు సంబంధించిన సమాచారాన్ని కూడా జనఅంబం 2027లో నమోదు చేయనున్నారు. వ్యక్తి పుట్టిన ప్రదేశం, ప్రస్తుతం ఎక్కడ నివసిస్తున్నారు, గతంలో ఎక్కడ నివసించారు వంటి వివరాలను సేకరించనున్నారు. బ్యాంక్ ఖాతాలు, మొబైల్ నంబర్ వంటి వివరాల సేకరణకు కూడా అవకాశం కల్పించారు. అదేవిధంగా ఆధార్, ఓటర్ ఐడీ, పాస్‌పోర్ట్ వంటి గుర్తింపు పత్రాల వివరాలను నమోదు చేసే అవకాశం ఉంటుందని గెజిట్‌లో పేర్కొ న్నారు.

## ధాన్యం నిల్వకు తెలంగాణ

# సర్కార్ భారీ ప్లాన్




**హైదరాబాద్:** తెలంగాణలో పెరుగుతున్న వరి ఉత్పత్తి, ధాన్యం సేకరణకు అనుగుణంగా ఆధునిక నిల్వ వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేస్తోంది. ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా భారీ స్థాయిలో ఆధునిక ధాన్య సైలోలను నిర్మించనున్నట్లు పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.పౌరసరఫరాల శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్షలో మంత్రి ఈ అంశాలపై చర్చించారు. భవిష్యత్‌లో ధాన్యం నిల్వ అవసరాలను తీర్చేందుకు సంప్రదాయ గోదాములపై మాత్రమే ఆధారపడటం సాధ్యం కాదని ఆయన పేర్కొన్నారు. కొత్తగా నిర్మించే సైలోల ద్వారా అదనంగా 5 నుంచి 10 లక్షల మెట్రిక్ టన్నుల శాస్త్రీయ నిల్వ సామర్థ్యాన్ని అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు.రబీలో 90 లక్షల టన్నుల ధాన్యం సేకరణకు సన్నద్ధతరానున్న రబీ సీజన్‌లో రాష్ట్రంలో 90 లక్షల మెట్రిక్ టన్నుల వరకు ధాన్యం సేకరించే అవకాశం ఉందని మంత్రి తెలిపారు. దీనికి అనుగుణంగా ముందస్తు నిల్వ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. తక్షణ అవసరాల కోసం సుమారు 12 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని నిల్వ చేసే ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ వద్ద సుమారు 6 లక్షల మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యం మాత్రమే ఉందని అధికారులు మంత్రికి వివరించారు.

## నేపాల్ వరదల్లో 288 మంది

# భారతీయులు గల్లంతు



**న్యూ ఢిల్లీ :**నేపాల్‌లో సంభవించిన భయానక వరదల ప్రభావం తీవ్రంగా కొనసాగుతోంది. ఈ విపత్తులో 288 మంది భారతీయులు గల్లంతైనట్లు భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ (ఎంఈఏ) గురువారం వెల్లడించింది. వీరిలో జలవిద్యుత్ ప్రాజెక్టుల్లో పనిచేస్తున్న ఉద్యోగులతో పాటు పర్యాటక బృందాలకు చెందిన వారు కూడా ఉన్నారని తెలిపింది. విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ ఈ వివరాలను వెల్లడించారు. గల్లంతైన భారతీయుల ఆచూకీ కోసం నేపాల్‌లోని భారత రాయబార కార్యాలయం స్థానిక అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతోందని చెప్పారు.గల్లంతైన వారిలో 73 మంది భారతీయులు త్రిశూలి-1 జలవిద్యుత్ ప్రాజెక్టులో పనిచేస్తున్నట్లు రణధీర్ జైస్వాల్ తెలిపారు. వీరి ప్రస్తుత పరిస్థితిపై మరింత సమాచారం తెలుసుకునేందుకు కాఠ్‌మాండులోని భారత రాయబార కార్యాలయం ప్రాజెక్టు అధికారులతో సంప్రదింపులు జరుపుతోందని చెప్పారు. నేపాల్ వరదల్లో చిక్కుకున్న తమిళనాడుకు చెందిన 21 మంది భారతీయులను సురక్షితంగా రక్షించినట్లు తెలిపారు. వీరిని సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అధికారులు చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. అలాగే టిబెట్‌లోని 200 మంది భారతీయులు సాయం కోరినట్లు చెప్పారు. వరదల ప్రభావం, రాకపోకలు, కమ్యూనికేషన్ సమస్యల నేపథ్యంలో వారు సహాయం కోసం భారత అధికారులను సంప్రదించినట్లు తెలిపారు. నేపాల్‌లో నెలకొన్న విపత్కర పరిస్థితులను ఎదుర్కొనేందుకు అవసరమైన అన్ని రకాల సహాయాన్ని అందించేందుకు భారత్ సిద్ధంగా ఉందని జైస్వాల్ స్పష్టం చేశారు. ఈ కష్టకాలంలో భారత్ నేపాల్‌కు అండగా నిలుస్తోంది' అని పేర్కొన్నారు. నేపాల్ ప్రభుత్వం కోరే అవసరాలకు అనుగుణంగా సహాయక చర్యలను మరింత విస్తరిస్తామని తెలిపారు.

### తుమ్మిడిహెట్టి ఆనకట్ట అంశం - సెప్టెంబర్ 1న సమావేశం ఏర్పాటు చేసిన కేంద్రం

**హైదరాబాద్:**ప్రాణహిత నదిపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన తుమ్మిడిహెట్టి ఆనకట్ట నిర్మాణానికి సంబంధించిన సాంకేతిక, అంతర్రాష్ట్ర అంశాలపై వచ్చే నెల ఒకటో తేదీన దిల్లీలో కీలక సమావేశం జరగనుంది. కేంద్ర జలసంఘం ఛైర్మన్ అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో తెలంగాణ నీటి పారుదల, మహారాష్ట్ర జల వనరుల శాఖల ఉన్నతాధికారులు పాల్గొంటారు.తుమ్మిడిహెట్టి ఆనకట్టపై 2 రాష్ట్రాలతో సంప్రదింపులు : తుమ్మిడిహెట్టి ఆనకట్ట విషయమై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మే 26వ తేదీన మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్?కు లేఖ రాసి, రెండు రాష్ట్రాల మధ్య సమావేశం ఏర్పాటు చేసి పరస్పర ఆమోదయోగ్యమైన పరిష్కారం సూచించాలని కోరారు. తుమ్మిడిహెట్టి ఆనకట్టపై రెండు రాష్ట్రాలతో సంప్రదింపులు జరపాలని కేంద్ర జలసంఘం ఛైర్మన్‌కు కేంద్ర జలశక్తి శాఖ ఆదేశించింది. భవన్‌లో సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

## భారత అథ్లెట్ల నుంచి నేను ఎంతో స్ఫూర్తి పొందా

### 2036 ఒలింపిక్స్‌కు సిద్ధమవ్వాలి



**న్యూ ఢిల్లీ :**యువతను పాడుచేస్తున్న డ్రగ్స్ వ్యసనానికి వ్యతి రేకంగా పోరాడటంలో క్రీడలు ఒక అద్భుతమైన ఆయుధంగా పనిచేస్తాయని ప్రధాని నరేంద్ర మోదీ ఉద్ఘాటించారు. క్రీడలు జీవితాలను ఎలా మార్చగలవో చెప్పడానికి మన పారా అథ్లెట్లు ఒక ఉదాహరణ అని, వారి నుంచి తాను ఎంతో స్ఫూర్తి పొందానని అన్నారు. క్రీడల పట్ల తన దృక్పథం కేవలం పతకాలు సాధించడం మాత్రమే కాదని, దేశ నిర్మాణ ప్రక్రియలో వాటిని ఒక అంతర్భాగంగా మార్చడమేనని పేర్కొన్నారు. గురువారం నిర్వహించిన ఖేలో ఇండియా డైలాగ్‌లో మోదీ వర్చువల్‌గా పాల్గొని మాట్లాడారు. ఇందులో వివిధ ప్రాం తాల నుంచి వందలాది మంది క్రీడాకారులు, విద్యార్థులు, వాలంటీర్లు పాల్గొన్నారు.” ఒలింపిక్స్‌లో అనేక రకాల క్రీడలు ఉంటాయి. కానీ భారతీయ జట్లు వాటిలో కనీసం సగం విభాగాల్లో కూడా పాల్గొనడంలేదు. ఇదొక చేదు నిజం. ఎందుకంటే, 2024 పారిస్ ఒలింపిక్స్‌లో మొత్తం 32 క్రీడా విభాగాలలో భారత్ కేవలం 16 విభాగాల్లో మాత్రమే పాల్గొంది. మొత్తం పతకాల సంఖ్యలో గణనీయమైన భాగానికి మనం పోటీనే పడటం లేదు. దశాబ్దాలుగా ఇదే పరిస్థితి కొనసాగుతోంది. ప్రపంచంలోని ఇతర దేశాలు క్రీడల్లో పతకాలు సాధిస్తుంటే, మనం కనీసం వాటిలో పాల్గొనడం కూడా లేదు. పతకాల సంఖ్యను పెంచుకోవాలంటే సంబంధిత క్రీడల్లో నైపుణ్యాన్ని పెంచుకోవాలి.

# 108 అంబులెన్స్‌లోనే పండంటి మగబిడ్డకు జన్మనిచ్చిన గర్భిణి

- మార్గమధ్యంలో పురిటినొప్పులు.. అప్రమత్తంగా వ్యవహరించిన 108 సిబ్బంది
- సమయస్ఫూర్తితో అంబులెన్స్‌లోనే సాధారణ ప్రసవం.. తల్లి, బిడ్డ క్షేమం



**మహేశ్వరం భవిష్యత్ ప్రజాపాలన, రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం పరిధిలోని:** అత్యవసర సమయంలో 108 అంబులెన్స్ సిబ్బంది చూపిన సమయస్ఫూర్తి, సేవాభావం ఓ గర్భిణి, ఆమె బిడ్డకు రక్షణగా నిలిచింది. ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో పురిటినొప్పులు తీవ్రం కావడంతో పరిస్థితిని వెంటనే గుర్తించిన 108 సిబ్బంది అంబులెన్స్‌ను సురక్షితంగా పక్కకు నిలిపి, అత్యవసర వైద్య సేవలు అందిస్తూ అంబులెన్స్‌లోనే సాధారణ ప్రసవం నిర్వహించారు. దీంతో గర్భిణి పండంటి మగబిడ్డకు జన్మనిచ్చింది. తల్లి, బిడ్డ క్షేమంగా ఉండటంతో కుటుంబ సభ్యుల్లో ఆనందం నెలకొంది. మహేశ్వరం మండలం కె.సి. తండాకు చెందిన రాహుల్, రీతు దంపతులకు ఇది తొలి సంతానం. రీతుకు మొదటి కాన్పు కావడంతో కుటుంబ సభ్యులు ఆమె ఆరోగ్య పరిస్థితిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. ఈ క్రమంలో రీతుకు పురిటినొప్పులు ప్రారంభమై క్రమంగా తీవ్రం కావడంతో కుటుంబ సభ్యులు వెంటనే ఆమెను మహేశ్వరంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చారు. అక్కడ వైద్యులు రీతిని పరీక్షించి మెరుగైన వైద్యం, ప్రసవం కోసం హైదరాబాద్‌లోని పేట్లబురుజులో ఉన్న ప్రభుత్వ జనరల్ మెటర్నిటీ ఆసుపత్రికి తరలించాలని సూచించారు. వైద్యుల సూచన మేరకు రీతును 108 అంబులెన్స్‌లో పేట్లబురుజు ప్రభుత్వ జనరల్ మెటర్నిటీ ఆసుపత్రికి తరలించడం ప్రారంభించారు. అయితే హైదరాబాద్ వైపు ప్రయాణిస్తున్న సమయంలో రీతుకు ఒక్కసారిగా పురిటినొప్పులు మరింత తీవ్రమయ్యాయి. ఆమె పరిస్థితిని గమనించిన ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ సురేందర్, అంబులెన్స్ పైలెట్ యాదయ్యలు అప్రమత్తమయ్యారు. ప్రసవ సమయం దగ్గరపడిందని గుర్తించిన సిబ్బంది ఎలాంటి ఆందోళనకు గురికాకుండా వెంటనే అంబులెన్స్‌ను సురక్షిత ప్రదేశంలో పక్కకు నిలిపారు. అనంతరం అత్యవసర వైద్య పరిస్థితులకు అనుగుణంగా అవసరమైన ఏర్పాట్లు చేసి రీతుకు ధైర్యం చెబుతూ ప్రసవ ప్రక్రియను నిర్వహించారు. సిబ్బంది సమయస్ఫూర్తితో వ్యవహరించడంతో అంబులెన్స్‌లోనే రీతికి సాధారణ ప్రసవం జరిగింది. పండంటి మగబిడ్డ జన్మించాడు. తల్లి, శిశువు ఆరోగ్య పరిస్థితిని పరిశీలించిన 108 సిబ్బంది అనంతరం ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రయాణాన్ని కొనసాగించారు. పేట్లబురుజులోని ప్రభుత్వ జనరల్ మెటర్నిటీ ఆసుపత్రికి చేరుకున్న తర్వాత తల్లి, బిడ్డను వైద్యుల పర్యవేక్షణకు అప్పగించారు. ప్రస్తుతం తల్లి, శిశువు క్షేమంగా ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

**సమయస్ఫూర్తికి అభినందనలు**

అత్యవసర పరిస్థితిలో ఏమాత్రం ఆలస్యం చేయకుండా స్పందించి అంబులెన్స్‌లోనే సురక్షితంగా ప్రసవం నిర్వహించిన ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ సురేందర్, పైలెట్ యాదయ్యలను రీతు కుటుంబ సభ్యులు, బంధువులు అభినందించారు. ఆపద సమయంలో తమకు అండగా నిలిచి తల్లి, బిడ్డను సురక్షితంగా ఆసుపత్రికి చేర్చిన 108 సిబ్బందికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. "అత్యవసర సమయంలో సమయస్ఫూర్తితో తీసుకున్న నిర్ణయం ఎంతో కీలకం. 108 సిబ్బంది ధైర్యంగా స్పందించి అంబులెన్స్‌లోనే ప్రసవం నిర్వహించడం వల్ల తల్లి, బిడ్డ సురక్షితంగా ఉన్నారు. వారి సేవాభావం, సమయస్ఫూర్తి అభినందనీయం" అని రీతు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.

**సేవే లక్ష్యంగా.. ఆపదలో అండగా 108**

అత్యవసర పరిస్థితుల్లో క్షణాల్లో స్పందిస్తూ ప్రజలకు వైద్య సహాయం అందించే 108 అంబులెన్స్ సేవల ప్రాధాన్యతను ఈ ఘటన మరోసారి చాటిచెప్పింది. సాధారణంగా ఆసుపత్రికి వెళ్లే మార్గంలో ప్రసవం జరగడం కుటుంబ సభ్యులకు తీవ్ర ఆందోళన కలిగించే పరిస్థితి. అయితే ఈ ఘటనలో 108 సిబ్బంది పరిస్థితిని అంచనా వేసి ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా బాధ్యతగా వ్యవహరించారు. తల్లి, బిడ్డ క్షేమమే లక్ష్యంగా ముందుకు సాగి సురక్షితంగా ప్రసవం నిర్వహించడం కుటుంబ సభ్యులకు ఊరటనిచ్చింది. పండంటి మగబిడ్డ జన్మించడంతో రాహుల్--రీతు దంపతుల కుటుంబంలో ఆనందం వెల్లివిరిసింది. తొలిసంతానం కావడంతో కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేస్తూ 108 సిబ్బందికి అభినందనలు తెలిపారు. "ఆపదలో ఆదుకోవడమే అసలైన సేవ.. సమయానికి అందించిన వైద్యం ఒక కుటుంబానికి జీవితాంతం గుర్తుండిపోయే ఆనందాన్ని అందిస్తుంది" అనేలా ఈ ఘటనలో 108 సిబ్బంది సేవలు నిలిచాయి.

# ఆర్టీసీ ఎక్స్ రోడ్స్‌లో ఏకైక గేటెడ్ కమ్యూనిటీ

## అత్యంత ఎత్తైన ప్రాజెక్ట్ అయిన ఏఎస్‌బిఎల్ లెగసీని ప్రారంభించిన ఏఎస్‌బిఎల్




**హైదరాబాద్, 27 ఆగస్టు 2026:** సెంట్రల్ హైదరాబాద్ నడిబొడ్డున ఉన్న ఆర్టీసీ ఎక్స్ రోడ్స్‌లో ఏఎస్‌బిఎల్ తమ కొత్త నివాస ప్రాజెక్ట్‌ను ప్రారంభించింది. సాంప్రదాయకంగా చూస్తే ఈ ప్రాంతంలో చాలా నివాస నిర్మాణాలు విడివిడి భవనాల రూపంలోనే ఉన్నప్పటికీ మొట్టమొదటి సారిగా ఈ ప్రాంతానికి ఏఎస్‌బిఎల్ ఈ ప్రాజెక్ట్‌తో ఒక గేటెడ్ కమ్యూనిటీని తీసుకువస్తోంది. నగర నడిబొడ్డున నివసిస్తూనే తమ జీవనశైలిని ఉన్నతీకరించుకోవాలనుకునే వారి కోసం ఏఎస్‌బిఎల్ లెగసీని రూపొందించారు. హైదరాబాద్ అభివృద్ధి చెందుతున్న కొద్దీ, నగరంలోని పశ్చిమ, అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలలో పెద్ద గేటెడ్ కమ్యూనిటీలు ఒక ముఖ్యమైన భాగంగా మారాయి. అయితే, బలమైన కనెక్టివిటీ, ఇప్పటికే ఉన్న సామాజిక మౌలిక సదుపాయాలకు అందుబాటు ఉన్నప్పటికీ, సెంట్రల్ హైదరాబాద్‌లో ఇటువంటి నిర్మాణాలు తక్కువగా ఉన్నాయి. సెంట్రల్ హైదరాబాద్‌ను చక్కగా అనుసంధానించే ప్రదేశాలు, రవాణా, సామాజిక మౌలిక సదుపాయాలకు నివాసితులను దగ్గరగా ఉంచుతూనే, నగరంలోని ఈ ప్రాంతానికి గేటెడ్ కమ్యూనిటీ అనుభవాన్ని తీసుకురావడమే ఏఎస్‌బిఎల్ లెగసీ లక్ష్యం. సుమారు 7.97 ఎకరాలలో విస్తరించి ఉన్న ఏఎస్‌బిఎల్ లెగసీ, జి ౦50 అంతస్తుల వరకు ఉండే మూడు టవర్లను కలిగి ఉంటుంది, ఇది ఆర్ టి సి ఙ రోడ్స్ ప్రాంతంలోనే అత్యంత ఎత్తైన ప్రాజెక్ట్‌గా నిలుస్తుంది. ఈ ప్రాజెక్ట్ రూ. 1.99 కోట్ల ప్రారంభ ధరతో 3 మరియు 4 బి హెచ్ కె గృహాలను అందిస్తుంది, ఇందులో 73.25% స్థలాన్ని ఖాళీ స్థలంగా కేటాయించారు. ఇందులో 74,000 చదరపు అడుగుల క్లబ్‌హౌస్ మరియు సుమారు 1.70 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో 50కి పైగా సౌకర్యాలు కూడా ఉంటాయి. ఈ ప్రాజెక్ట్ కమ్యూనిటీలోనే, క్రీడలు, ఫిట్‌నెస్, విశ్రాంతి, రోజువారీ సౌకర్యాలను ఒకచోట చేర్చుతుంది. వీటిలో స్కైలైన్ వీక్షణలతో కూడిన టెర్రస్ స్విమ్మింగ్ పూల్, బ్యాడ్మింటన్, ఫుట్‌సల్ కోర్టులు, పికిల్‌బాల్ మరియు బాస్కెట్‌బాల్ కోర్టులు, క్రికెట్ నెట్లు, స్కేటింగ్ రింక్, జాగింగ్, సైక్లింగ్ ట్రాక్‌లు, పిల్లల ఆట స్థలాలు, పెంపుడు జంతువుల పార్క్, 17,000 చదరపు అడుగుల ఫెస్టివల్ లాన్ ఉన్నాయి. టవర్ బి గ్రౌండ్ లెవల్‌లో ఉన్న 12,000 చదరపు అడుగుల అర్బన్ కారిడార్, కో-వర్కింగ్ స్పేస్‌లు, ఇండోర్ గేమ్స్, ఒక క్లినిక్, ఫిజియోథెరపీ గది, ట్యూషన్ గది వంటి సౌకర్యాలను కూడా అందిస్తుంది. లెగసీ, ఆర్టీసీ ఎక్స్ రోడ్స్ మెట్రో స్టేషన్ నుండి కేవలం రెండు నిమిషాల దూరంలో, కాచిగూడ రైల్వే స్టేషన్ నుండి సుమారు ఎనిమిది నిమిషాల దూరంలో మరియు ఎంజీబీఎస్ నుండి సుమారు 15 నిమిషాల దూరంలో ఉంది. ఈ ప్రాజెక్ట్‌లో వాహన రహిత పోడియం, రెండంతస్తుల ఎత్తు గల లాబీ, రెండు మీటర్ల వెడల్పు గల కారిడార్లు, ఫోయర్ ప్రవేశాలు మరియు ప్రతి అంతస్తులో ప్రతి యూనిట్‌కు ఒక లిఫ్ట్ వంటి సౌకర్యాలు కూడా ఉన్నాయి. "హైదరాబాద్ వాస్తవానికి ఎలా అభివృద్ధి చెందిందో మీరు గమనిస్తే, దాని వేగవంతమైన అభివృద్ధి దశ చాలావరకు పశ్చిమ దిశలో జరిగింది. ఎందుకంటే అక్కడే ఎక్కువ శాతం భూములు అందుబాటులో ఉన్నాయి. ఒక ప్రాంతంలో అభివృద్ధి మొదలైనప్పుడు, అది తక్షణమే దానికి తగిన డిమాండ్‌ను సృష్టిస్తుంది. మరోవైపు, సెంట్రల్ హైదరాబాద్‌లో డిమాండ్‌కు ఎప్పుడూ కొరత లేదు. సరైన గేటెడ్ కమ్యూనిటీని నిర్మించడానికి సరిపడా పెద్ద ప్రాంతాలు లేకపోవడమే ఈ కొరతకు కారణం. ఈనాడు నగర కేంద్రంలో నాణ్యమైన గృహాల కొరత ఉండటానికి అసలు కారణం ఇదే, డిమాండ్ లేకపోవడం మాత్రం కాదు. ఒక మైక్రోమార్కెట్‌గా, సెంట్రల్ హైదరాబాద్‌లో గణనీయమైన రీతిలో ఇంకా వినియోగించుకోని సామర్థ్యం ఉంది. అదే సమయంలో ఇది డిజైన్ చేయడానికి భిన్నమైన ప్రాంతం. ఇది ఇప్పటికే స్థిరపడి, నివాసయోగ్యంగా ఉంది. ఇది దాని స్వంత అవకాశాలను, పరిమితులను తెస్తుంది. మనం ఏమి నిర్మించగలమో, నివాసితులు దానిని వాస్తవంగా ఎలా ఉపయోగించుకుంటారో అనే రెండింటినీ ఇది ప్రభావితం చేస్తుంది" అని ఏఎస్‌బిఎల్ సీఈఓ ఽ వ్యవస్థాపకుడు అజితేష్ కొరుపోలు అన్నారు. 2017లో స్థాపించబడిన ఈ సంస్థ, నగరం అంతటా అనేక ప్రాజెక్టులను పూర్తి చేసిఅందించింది లేదా ప్రారంభించింది. దీని ఇటీవలి ప్రాజెక్టులకు కొనుగోలుదారుల నుండి అపూర్వ మైన స్పందన లభించింది. ఏఎస్‌బిఎల్ బ్రాడ్‌వే ప్రారంభ రోజు అమ్మకాలు మరియు ఆసక్తి వ్యక్తీకరణల (EOI) ద్వారా రూ. 1,000 కోట్లకు పైగా నమోదు చేయగా, ఏఎస్‌బిఎల్ ల్యాండ్‌మార్క్ ప్రారంభ రోజున రూ..500 కోట్లకు పైగా నమోదు చేసింది.ఏఎస్‌బిఎల్ హైదరాబాద్ అంతటా తమ కార్యకలాపాలను విస్తరిస్తూనే ఉంది. గత



సంవత్సరం ఈ సంస్థ భారతదేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రియల్ ఎస్టేట్ కంపెనీగా కూడా గుర్తింపు పొందింది. ఏఎస్‌బిఎల్ లెగసీతో, ఈ సంస్థ సెంట్రల్ హైదరాబాద్‌లోకి అడుగుపెట్టింది. నగరంలోని అత్యంత స్థిరమైన ప్రాంతాలలో ఒకటైన ఈ సెంట్రల్ హైదరాబాద్‌కు తన గేటెడ్ కమ్యూనిటీ నమూనాని తీసుకువచ్చింది. ఏఎస్‌బిఎల్ లెగసీ గురించి మరింత సమాచారం కోసం, వారి అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించండి.

# పోలీసుల తనిఖీల్లో 40 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత

**భవిష్యత్ ప్రజాపాలన పాలకుర్తి:** సమాచారం మేరకు గురువారం తెల్లవారుజామున పాలకుర్తి ఎస్ఐ మరియు సిబ్బంది వాహనాల తనిఖీలు నిర్వహించగా, సుమారు 40 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం రెండు వాహనాల్లో తరలిస్తున్నట్లు గుర్తించి పట్టుకున్నారు.

**పట్టుబడిన వాహనాల వివరాలు:**

1. TS07UN5612 - **అశోక్ లేలాండ్ వాహనం:** సుమారు 30 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం. యజమాని-డ్రైవర్ మాలోతు మోహన్, రాజుపేట, యాదాద్రి భువనగిరి జిల్లా.
2. TS08UB**9032 వాహనం:** సుమారు 10 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం. యజమాని-డ్రైవర్ భూల్య నామా, తుర్కపల్లి, యాదాద్రి భువనగిరి జిల్లా.




ప్రాథమిక విచారణలో ఇరువురు డ్రైవర్లు గ్రామస్థుల వద్ద నుంచి పీడీఎస్ బియ్యాన్ని సేకరించి తరలిస్తున్నట్లు వెల్లడైంది. ఈ ఘటనపై పాలకుర్తి పోలీసులు తదుపరి విచారణ చేపట్టి, నిబంధనల ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నారు.

# కీలక ఖనిజాల వైపు సింగరేణి పరుగులు

- నైనీ స్ఫూర్తితో.. దేవదుర్గపై ఫోకస్

**ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**



**హైదరాబాద్ భవిష్యత్ ప్రజాపాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ ఆగస్టు 27:** కర్ణాటకలోని దేవదుర్గ బంగారం, రాగి ఖనిజ బ్లాక్‌లో అన్వేషణ పనులను వేగవంతం చేయాలని సింగరేణి అధికారులను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశించారు. బుధవారం మహాత్మా జ్యోతిరావు పూలే ప్రజాభవన్‌లో సింగరేణి నూతన ప్రాజెక్టులు, భవిష్యత్ విస్తరణ ప్రణాళికలపై సంస్థ ఉన్నతాధికారులతో ఉప ముఖ్యమంత్రి ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. కర్ణాటకలో సింగరేణి దక్కించుకున్న దేవదుర్గ బంగారం, రాగి ఖనిజ అన్వేషణ బ్లాక్‌పై ప్రత్యేకంగా చర్చించారు. సమావేశంలో సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాశ్ జ్యోతి, డైరెక్టర్లు సూర్యనారాయణ, వెంకటేశ్వర్లు, తిరుమలరావు తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. దేవదుర్గ బంగారం, రాగి ఖనిజ అన్వేషణ బ్లాక్‌పై క్షేత్రస్థాయిలో పరిస్థితులను స్వయంగా అధ్యయనం చేసేందుకు గురువారం సింగరేణి ఉన్నతాధికారులతో కలిసి దేవదుర్గ బ్లాక్‌ను సందర్శించనున్నట్లు తెలిపారు. ఖనిజ అన్వేషణకు అవసరమైన అనుమతులు, మౌలిక సదుపాయాలు, ఇతర అంశాల్లో కర్ణాటక రాష్ట్ర




ప్రభుత్వం నుంచి సంపూర్ణ సహకారాన్ని తీసుకుంటామని ఆయన చెప్పారు. దేవదుర్గ ప్రాజెక్టును విజయవంతంగా ముందుకు తీసుకెళ్లడం ద్వారా బొగ్గు నుంచి కీలక, వ్యూహాత్మక ఖనిజాల రంగంలోకి సింగరేణి విస్తరణకు బలమైన పునాది పడుతుందని ఆయన చెప్పారు. మైనింగ్ రంగంలో సుదీర్ఘ అనుభవం ఉన్న సింగరేణి ఇకపై బొగ్గు తవ్వకాలకే పరిమితం కాకుండా కీలక, వ్యూహాత్మక ఖనిజాల అన్వేషణ, మైనింగ్ రంగాల్లోకి విస్తరించాలని ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఇందుకు ప్రజా ప్రభుత్వం అన్ని విధాలా సహకారం అందిస్తుందని భరోసా ఇచ్చారు. తెలంగాణకు గుండెకాయలాంటి ప్రభుత్వ రంగ సంస్థ సింగరేణిని మరింత లాభదాయకంగా తీర్చిదిద్ది, భవిష్యత్ తరాలకు బలమైన సంస్థగా అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.

**దేవదుర్గపై ప్రత్యేక దృష్టి:**

దేవదుర్గ బంగారం, రాగి ఖనిజ బ్లాక్‌లో ఇప్పటి వరకు చేపట్టిన పనులు, భౌగోళిక పరిస్థితులు, ఖనిజ నిక్షేపాల అన్వేషణకు చేపట్టాల్సిన తదుపరి చర్యలపై ఉప ముఖ్యమంత్రి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అన్వేషణ ప్రక్రియను మరింత వేగవంతం చేసేందుకు అవసరమైన కార్యాచరణను రూపొందించాలని సూచిం చారు. క్షేత్రస్థాయిలో ఎదురవు తున్న పరిస్థితులను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు గురువారం సింగరేణి ఉన్నతాధికారుల బృందంతో కలిసి దేవదుర్గ బ్లాక్‌ను సందర్శించనున్నారు. ఖనిజ అన్వేషణ వేగవంతానికి అవసరమైన సహకారంపై కర్ణాటక ప్రభుత్వంతో చర్చించనున్నట్లు తెలిపారు. కీలక ఖనిజాల రంగంలో సింగరేణి విస్తరణకు దేవదుర్గ బ్లాక్‌ను ఒక కీలక అవకాశంగా మలచాలని అధికారులకు సూచించారు.

**అన్ని ఖనిజ వేలాల్లో పాల్గొనాలి:**

దేశీయంగానే కాకుండా అంతర్జాతీయ స్థాయిలోనూ సింగరేణి తన కార్యకలాపాలను విస్తరించాలని భట్టి విక్రమార్క సూచించారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో జరిగే బొగ్గు, కీలక ఖనిజాల వేలం ప్రక్రియలను ఎప్పటికప్పుడు అధ్యయనం చేస్తూ, సింగరేణికి అనుకూలమైన ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని ఆదేశించారు. సింగరేణి ఇకపై కేవలం బొగ్గు మైనింగ్‌కే పరిమితం కాకుండా ఇతర ఖనిజాల మైనింగ్‌లోనూ తనదైన ముద్ర వేయాలని పేర్కొన్నారు. త్వరలో వనాడియం, టైటానియం వంటి కీలక ఖనిజ బ్లాక్‌లు వేలానికి వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో వాటిని దక్కించుకునేందుకు ఇప్పటి నుంచే సమగ్ర కార్యాచరణతో సిద్ధం కావాలని సూచించారు. ఇందుకు అవసరమైన అన్ని విధాల సహకారాన్ని ప్రజా ప్రభుత్వం అందిస్తుందని స్పష్టం చేశారు. ప్రపంచ వ్యాప్తంగా ఇంధన, పారిశ్రామిక రంగాల్లో వస్తున్న మార్పులకు అనుగుణంగా కాపర్, గ్రాఫైట్, లిథియం, కోబాల్ట్ వంటి కీలక ఖనిజాల మైనింగ్ వైపు సింగరేణి అడుగులు వేయాలని ఉప ముఖ్యమంత్రి సూచించారు. భవిష్యత్తులో ఈ ఖనిజాలకు పెరగనున్న ప్రాధాన్యాన్ని దృష్టిలో పెట్టుకుని కొత్త అవకాశాలను గుర్తించాలని చెప్పారు. అంతర్జాతీయ స్థాయిలో ఖనిజ అవకాశాలను అధ్యయనం చేసేందుకు దక్షిణాఫ్రికా, బ్రెజిల్, ఆస్ట్రేలియా, చిలీ తదితర దేశాల్లోని అవకాశాల పరిశీలనకు అంతర్జాతీయ కన్సల్టెంట్లను నియమించినట్లు తెలిపారు. అంతర్జాతీయంగా అందుబాటులోకి వచ్చే అవకాశాలను పరిశీలించి సింగరేణికి ప్రయోజనకరమైన ప్రాజెక్టులపై ముందడుగు వేయాలని సూచించారు.

**డిమాండ్‌కు తగ్గట్టుగా బొగ్గు ఉత్పత్తి:**

ఒకవైపు కీలక ఖనిజాల రంగంలో విస్తరిస్తూనే మరోవైపు సంస్థ ప్రధాన కార్యకలాపమైన బొగ్గు ఉత్పత్తిపై ప్రత్యేక దృష్టి కొనసాగించాలని ఉప ముఖ్యమంత్రి సూచించారు. ఎల్‌నినో ప్రభావంతో విద్యుత్ అవసరాలు పెరుగుతున్న నేపథ్యంలో డిమాండ్‌కు అనుగుణంగా బొగ్గు ఉత్పత్తిని పెంచేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో విద్యుత్, ఇంధన భద్రతకు మరింత ప్రాధాన్యం ఏర్పడిందని, ఈ విషయంలో సింగరేణి కీలక పాత్ర పోషించాలని పేర్కొన్నారు. బొగ్గు ఉత్పత్తిలో అనుభవాన్ని ఉపయోగించుకుంటూనే, కీలక ఖనిజాల రంగంలోనూ సింగరేణిని దేశంలో అగ్రగామి సంస్థగా తీర్చిదిద్దేందుకు పటిష్ఠమైన కార్యాచరణతో ముందుకు సాగాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులకు దిశానిర్దేశం చేశారు.

# తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క బెంగళూరులో కర్ణాటక ఇంధన శాఖ మంత్రి కే.జే జార్జ్‌తో సమావేశం అయ్యారు



ఇప్పటికే ఉన్న ఇంధన సరఫరా ఒప్పందంలో భాగంగా సింగరేణి బొగ్గు సరఫరా పై ఇరు రాష్ట్రాల ఎనర్జీ మంత్రులు చర్చించారు. కర్ణాటక రాష్ట్రానికి చెందిన జెన్కో కు చత్తీస్ ఘడ్, ఒడిషా రాష్ట్రాల్లో ఉన్న బొగ్గు బ్లాక్ మైనింగ్‌లో సింగరేణి అనుభవాన్ని వినియోగించుకోవాలని తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కర్ణాటక ఇంధన శాఖ మంత్రి జార్జ్ కి ప్రతిపాదించారు. మైనింగ్ లో కర్ణాటక పవర్ కార్పొరేషన్ లిమిటెడ్, సింగరేణి సంస్థ సంయుక్త భాగస్వామ్యంతో ముందుకు వెళ్దామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చేసిన ప్రతిపాదనపై కర్ణాటక ఇంధన శాఖ మంత్రి సానుకూలంగా స్పందించారు. ఇందన రంగంలో కర్ణాటక జెన్కోకు ఉన్న అనుభవాన్ని కూడా సింగరేణి సంస్థ తన భవిష్యత్తు ప్రాజెక్టులలో ఉపయోగించుకోవాలని అధికారులకు డిప్యూటీ సీఎం సూచించారు. ప్రస్తుతం కర్ణాటకతో సింగరేణికి ఉన్న బొగ్గు సరఫరా ఒప్పందాల పైన, బొగ్గు సరఫరా సరళిపైన ఇరు రాష్ట్రాల మంత్రులు సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఎల్ నినో ప్రభావ నేపథ్యంలో కర్ణాటక రాష్ట్రానికి కూడా నిరంతరాయంగా బొగ్గు సరఫరా చేయాలని కర్ణాటక ఇంధన శాఖ మంత్రి కే. జే జార్జ్ తెలంగాణ డిప్యూటీ సిఎంను కోరారు. కర్ణాటక పవర్ కార్పొరేషన్ లిమిటెడ్‌కి రోజుకు నాలుగు బొగ్గు రేకులను సరఫరా చేయాల్సిందిగా సింగరేణి అధికారులను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అక్కడికక్కడే ఆదేశాలు ఇచ్చారు. కర్ణాటక విద్యుత్ అవసరాల కోసం ఒడిస్సా రాష్ట్రంలోని నైని బొగ్గు గని నుంచి ఏడాదికి ఒక మిలియన్ టన్ను బొగ్గును అందించేందుకు సంసిద్ధంగా ఉన్నట్లు సింగరేణి అధికారులు ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకురాగా ఆయన ఈ విషయాన్ని కర్ణాటక ఇంధన శాఖ మంత్రి కి తెలిపారు. ఈ సమావేశం అనంతరం సింగరేణి వేలంలో దక్కించుకున్న కర్ణాటక రాష్ట్రంలోని రాయచూరు జిల్లా, దేవదుర్గ తాలుకా లింగదహళ్ళి గ్రామంలో బంగారం, రాగి ఖనిజ బ్లాకును రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సింగరేణి అధికారులతో కలిసి పరిశీలిస్తారు. ఖనిజ అన్వేషణ విషయంలో స్థానిక అధికార యంత్రాంగంతో సమావేశమై దిశ నిర్దేశం చేయనున్నారు. ప్యూటీ సీఎం వెంట సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధ ప్రకాష్ జ్యోతి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకన్న తదితరులు ఉన్నారు.

# సిద్ధార్థ పాఠశాల విద్యార్థినీ విద్యార్థుల పర్యావరణ పరిరక్షణపై అవగాహన





**భవిష్యత్ ప్రజాపాలన పాలకుర్తి:** పాలకుర్తి మండల కేంద్రంలోని సిద్ధార్థ విద్యానిలయం విద్యార్థినీ విద్యార్థులు పోలీస్ స్టేషన్లో మరియు రాజీవ్ చౌరస్తా నుండి ప్రతి ఒక్క షాపుకు వెళ్లి పర్యావరణంపై అవగాహన కల్పిస్తూ చెట్లను నరికి వేయడం వల్ల జరిగే అనర్థాలు, ప్లాస్టిక్ వాడకం వల్ల పేరుకుపోతున్న వ్యర్థాల పై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పిస్తూ ఏఎస్ఐ రాజిరెడ్డి, రైటర్ యాకన్న, సురేష్, అశ్విని, రమణ కానిస్టేబుల్ ప్రతిజ్ఞ చేయిస్తున్న విద్యార్థులు,పలువురి షాప్ యజమానులు విద్యార్థులు అవగాహన కల్పించే విధానాన్ని చూసి మంత్రముగ్ధులయ్యారు, ఇప్పటికైనా పర్యావరణ పరిరక్షణ మన చేతిలోనే ఉందని భావితరాలకు స్వచ్ఛమైన గాలిని పిలుచుకోవాలన్న చెట్లను నరికి వేయకూడదని విద్యార్థిని విద్యార్థులు ఈ సందర్భంగా తెలియజేశారు. ఉపాధ్యాయులు దామోదర్, దేవేందర్ పిఈటి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

భవిష్యత్ ప్రజాపాలన
తెలుగు దినపత్రిక
శుక్రవారం, ఆగస్టు 28, 2026


# సృజన లక్ష్మీనగర్‌లో అభివృద్ధికి కొత్త ఊపు

- మంత్రి వివేక్ వెంకటస్వామి చొరవతో సీసీ రోడ్డు పనులకు శ్రీకారం
- ఇప్పటికే అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పూర్తి.. త్వరలో రోడ్డు నిర్మాణ పనులు



**బీరంగూడ- ఆగష్టు27:** సిఎంసీ డివిజన్ పరిధిలోని సృజన లక్ష్మీనగర్ కాలనీలో మౌలిక వసతుల అభివృద్ధి పనులు ముందుకు సాగుతున్నాయి. సంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, పటాన్‌చెరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ చొరవతో కాలనీలో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు అమీన్పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు శశిధర్ రెడ్డి తెలిపారు. ఇప్పటికే అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తికాగా, తాజాగా సీసీ రోడ్డు నిర్మాణ పనులకు చర్యలు ప్రారంభమయ్యాయని చెప్పారు.

**డ్రైనేజీ పనులు పూర్తి**

సృజన లక్ష్మీనగర్‌లో మౌలిక వసతుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లినట్లు శశిధర్ రెడ్డి తెలిపారు. మంత్రి వివేక్ వెంకటస్వామి గతంలో అమీన్పూర్ సర్కిల్ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారని, వాటిలో భాగంగా సృజన లక్ష్మీనగర్‌లో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు చేపట్టి పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. డ్రైనేజీ వ్యవస్థ పూర్తవడంతో కాలనీలో మురుగునీటి నిర్వహణకు మెరుగైన సదుపాయం ఏర్పడిందన్నారు. డ్రైనేజీ పనులతో పాటు రోడ్ల అభివృద్ధి కూడా అవసరమని గుర్తించి సీసీ రోడ్డు నిర్మాణానికి చర్యలు చేపట్టినట్లు వివరించారు.



**రోడ్ల పరిస్థితిపై పరిశీలన**

సీసీ రోడ్డు పనులు త్వరలో ప్రారంభం కానున్న నేపథ్యంలో శశిధర్ రెడ్డి గురువారం సంబంధిత అధికారులతో కలిసి సృజన లక్ష్మీనగర్‌లో పర్యటించారు. కాలనీలోని ప్రధాన రహదారులతో పాటు అంతర్గత రోడ్ల పరిస్థితిని పరిశీలించారు. రోడ్డు నిర్మాణం చేపట్టాల్సిన ప్రాంతాలను అధికారులతో కలిసి పరిశీలించి, పనుల ప్రణాళికపై చర్చించారు. కాలనీలో ప్రజలు ఎదుర్కొంటున్న రహదారి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. రోడ్డు పనులు ప్రారంభించిన తర్వాత ఎలాంటి జాప్యం లేకుండా వేగంగా పూర్తి చేయాలని కోరారు. ముఖ్యంగా నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని అధికారులకు సూచించారు.

**నాణ్యతతో పనులు పూర్తి చేయాలి**

ప్రజలకు ఉపయోగపడే మౌలిక వసతుల నిర్మాణంలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని శశిధర్ రెడ్డి అన్నారు. సీసీ రోడ్డు నిర్మాణం పటిష్టంగా ఉండేలా అధికారులు పర్యవేక్షించాలని కోరారు. పనులు పూర్తయిన తర్వాత రోడ్డు ఎక్కువకాలం మన్నికగా ఉండేలా నాణ్యమైన నిర్మాణ సామగ్రిని ఉపయోగించాలని సూచించారు. రోడ్డు నిర్మాణ సమయంలో స్థానిక ప్రజలకు తాత్కాలిక ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. పనులు పూర్తయిన అనంతరం కాలనీవాసులకు మెరుగైన రాకపోకల సౌకర్యం అందుబాటులోకి వచ్చేలా ప్రణాళికాబద్ధంగా పనులు చేపట్టాలని కోరారు.

**రాకపోకలకు మెరుగైన సౌకర్యం**

సృజన లక్ష్మీనగర్‌లో సీసీ రోడ్డు నిర్మాణం పూర్తయితే కాలనీవాసులకు రాకపోకలు మరింత సులభతరం కానున్నాయి. ప్రస్తుతం ఉన్న రోడ్ల సమస్యలకు పరిష్కారం లభించడంతో వాహనదారులు, పాదచారులకు సౌకర్యం కలుగుతుందని శశిధర్ రెడ్డి తెలిపారు. వర్షాకాలంలో రోడ్లపై నీరు నిలవడం, రహదారులు దెబ్బతినడం వంటి సమస్యలను తగ్గించేందుకు డ్రైనేజీ, రోడ్ల అభివృద్ధి రెండూ కీలకమని పేర్కొన్నారు. ఇప్పటికే అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తవడంతో ఇప్పుడు సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టడం ద్వారా కాలనీ మౌలిక వసతులు మరింత మెరుగుపడతాయని అన్నారు.

**అభివృద్ధికి ప్రాధాన్యత**

అమీన్పూర్ సర్కిల్ పరిధిలోని కాలనీల్లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని శశిధర్ రెడ్డి తెలిపారు. రోడ్లు, డ్రైనేజీ వంటి ప్రాథమిక సదుపాయాలను మెరుగుపరిచేందుకు దశలవారీగా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, పటాన్‌చెరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ చొరవతో అభివృద్ధి పనులు ముందుకు సాగుతున్నాయని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులతో సమన్వయం చేస్తున్నట్లు తెలిపారు.

**ప్రజల అవసరాలే ప్రాధాన్యం**

కాలనీల అభివృద్ధిలో స్థానిక ప్రజల అవసరాలను ప్రధానంగా పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉందని శశిధర్ రెడ్డి అన్నారు. రహదారులు, డ్రైనేజీ వంటి మౌలిక వసతులు మెరుగుపడితే ప్రజల దైనందిన జీవనం సులభతరం అవుతుందని పేర్కొన్నారు. సృజన లక్ష్మీనగర్‌లో చేపట్టిన అభివృద్ధి పనులు పూర్తయిన తర్వాత కాలనీకి మరింత మెరుగైన రూపం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో అవసరమైన ఇతర మౌలిక వసతుల అభివృద్ధిపైనా దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు.

**కాలనీవాసుల్లో హర్షం**

అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తవడంతో పాటు సీసీ రోడ్డు పనులకు చర్యలు ప్రారంభం కావడంపై సృజన లక్ష్మీనగర్ కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు నిర్మాణ పనులు త్వరగా ప్రారంభించి పూర్తి చేయాలని వారు కోరుతున్నారు. నాణ్యమైన సీసీ రోడ్డు నిర్మాణంతో కాలనీలో రాకపోకలకు ఇబ్బందులు తగ్గుతాయని, వర్షాకాలంలో కూడా రహదారుల పరిస్థితి మెరుగ్గా ఉండే అవకాశం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. మిగిలిన మౌలిక వసతుల సమస్యలను కూడా దశలవారీగా పరిష్కరించాలని కోరుతున్నారు.

**అభివృద్ధి పనులపై పర్యవేక్షణ**

సీసీ రోడ్డు పనులు ప్రారంభమైన తర్వాత అధికారులు క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని శశిధర్ రెడ్డి సూచించారు. పనుల నాణ్యత, నిర్మాణ ప్రమాణాలు, వేగం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా పనులను సమన్వయంతో పూర్తి చేయాలని, నిర్మాణం పూర్తయిన తర్వాత రోడ్డు నాణ్యత విషయంలో ఎలాంటి ఫిర్యాదులకు అవకాశం లేకుండా చూడాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు.

**అభివృద్ధి బాటలో సృజన లక్ష్మీనగర్**

సృజన లక్ష్మీనగర్‌లో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తికావడం, ఇప్పుడు సీసీ రోడ్డు నిర్మాణానికి చర్యలు ప్రారంభం కావడంతో కాలనీ అభివృద్ధిలో మరో ముందడుగు పడినట్లయింది. మౌలిక వసతులు మెరుగుపడితే ప్రజలకు సౌకర్యవంతమైన వాతావరణం ఏర్పడుతుందని శశిధర్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తే కాలనీల్లో అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయవచ్చని అన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని అభివృద్ధి పనులను కొనసాగిస్తామని పేర్కొన్నారు. మంత్రి వివేక్ వెంకటస్వామి, కాటా శ్రీనివాస్ గౌడ్ చొరవతో చేపడుతున్న అభివృద్ధి పనులు ప్రజలకు నేరుగా ఉపయోగపడేలా ఉండాలని, సృజన లక్ష్మీనగర్‌లో సీసీ రోడ్డు పనులను త్వరగా పూర్తి చేసి కాలనీవాసులకు మెరుగైన రహదారి సౌకర్యం కల్పించాలని శశిధర్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# ప్రకటన.. స్ట్రోక్‌లింగ్స్..



రాఖీ పౌర్ణమి సందర్భంగా టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారి శుభాకాంక్షలు, రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని తెలంగాణ ప్రజలకు, ముఖ్యంగా అక్కా చెల్లెళ్లకు, అన్నదమ్ములకు టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. రాఖీ పౌర్ణమి అన్నా చెల్లెళ్ల మధ్య ప్రేమ,ఆప్యాయత, అనురాగం, నమ్మకానికి ప్రతీక అని ఆయన పేర్కొన్నారు. రాఖీ కేవలం ఒక దారం కాదని, కుటుంబ బంధాలను మరింత బలోపేతం చేసే పవిత్రమైన అనుబంధానికి ప్రతీక అనిఅన్నారు. అక్కాచెల్లెళ్ల గౌరవం, భద్రత, సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో స్వావలంబన సాధించి, ఆత్మగౌరవంతో జీవించేలా ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. ఈ రాఖీ పౌర్ణమి ప్రతి కుటుంబంలో ఆనందం, సంతోషం, సోదరభావం నింపాలని, అన్నాచెల్లెళ్ల అనుబంధం చిరకాలం వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు.తెలంగాణ ప్రజలందరికీ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు.



మహేష్ కుమార్ గౌడ్
అధ్యక్షులు, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (TPCC).

## రాజీవ్ ఆరోగ్యశ్రీ జిల్లా నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక...



**నాగర్ కర్నూల్ : భవిష్యత్ ప్రజా పాలన జర్నలిస్ట్ రఘు సాగర్ :** రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య ఉద్యోగుల జిల్లా నూతన కార్యవర్గం 2026-28 వ ఎన్నిక నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని బాబు జగ్జీవన్ రామ్ భవన్లో గురువారం నిర్వహించిన రాజీవ్ ఆరోగ్యశ్రీ ఉద్యోగుల జిల్లా సమావేశంలో నూతన కార్యవర్గాన్ని రాష్ట్ర ఉపాధ్యక్షులు విష్ణు గారి ఆధ్వర్యంలో జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షుడుగా దేవరపాగా బంగారయ్య జిల్లా అధ్యక్షులు గా వేముల కుర్మయ్య, ప్రధాన కార్యదర్శి. : కుందేటి మహేష్ కోశాధికారిగా కొత్త పరశురాములు, ఉపాధ్యక్షులుగా పారిజాత,బొల్లం శ్రీశైలం, నరసింహ, బాల నారాయణ, నాగేశ్వరరావు, సహాయ కార్యదర్శిగా జయమ్మ శేఖర్, వెంకటేష్, నరేందర్ గౌడ్ తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# మిర్ ఆలం చెరువుకు సర్కారు కొత్త హంగులు



- ఫ్యామిలీ టూరిస్టు హబ్ గా డెవలప్‌మెంట్
- అకస్మికంగా పరిశీలించిన సీఎం రేవంత్ రెడ్డి
- గడువులోగా పనులు పూర్తి చేయాలని ఆదేశం
- సస్పెన్షన్ బ్రిడ్జి, వాటర్ స్పోర్ట్స్, ఐలాండ్ల అభివృద్ధికి ప్రణాళికలు

**హైదరాబాద్ భవిష్యత్ ప్రజాపాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ ఆగస్టు 27:** చారిత్రక ప్రాధాన్యం కలిగిన మిర్ ఆలం చెరువుకు తెలంగాణ ప్రభుత్వం కొత్త రూపు, సరి కొత్త హంగులు ఇవ్వాలని యోచన చేస్తోంది. కుటుంబ సమేతంగా వచ్చి రోజంతా ప్రకృతి, వినోదం, విశ్రాంతిని ఆస్వాదించేలా దీనిని ప్రముఖ పర్యాటక, వినోద కేంద్రంగా అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. మిర్ ఆలం చెరువును ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి గురువారం అకస్మికంగా పరిశీలించి, అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్షించారు. చెరువు చుట్టూ జరుగుతున్న పనులు, మిర్ ఆలం చెరువుపై నిర్మిస్తున్న ఐకానిక్ సస్పెన్షన్ బ్రిడ్జి పనులను సీఎం పరిశీలించారు. అధికారులు ఫోటో ప్రదర్శన ద్వారా పనుల పురోగతిని సీఎంకు వివరించారు. నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో మిర్ ఆలం ట్యాంక్ అభివృద్ధి పనులు సాగుతున్నాయి. చెరువు పునరుజ్జీవనం, చెరువు పరిసర ప్రాంతాలు, అందులోని ఐలాండ్ల అభివృద్ధి, చెరువుపై ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణం.. ఈ మూడు ప్రధాన అంశాలపై సమగ్ర ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. అయితే, మిర్ ఆలం చెరువులోకి మురుగు నీరు చేరకుండా పటిష్ఠ చర్యలు తీసుకోవాలని సీఎం





అధికారులను సందర్శన సందర్భంగా ఆదేశించారు. చెరువు నుంచి మూసీ నదిలోకి వరద నీరు సాఫీగా వెళ్లేలా నాలాలను విస్తరించాలని సూచించారు.చెరువు పునరుజ్జీవనంతో పాటు నీటినాణ్యతను మెరుగు పరచడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని చెప్పారు.

**వాటర్ స్పోర్ట్స్‌కు డిజైన్**

మిర్ ఆలం చెరువులో వాటర్ స్పోర్ట్స్ నిర్వహించేలా అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాలని సీఎం సూచించారు. అవసరమైన సాంకేతిక, పర్యావరణ, భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా బోటింగ్, జల క్రీడలు, అడ్వెంచర్ కార్యకలాపాలకు అవకాశాలను పరిశీలించాలన్నారు. దీంతో యువతతో పాటు కుటుంబాలకు కూడా ఆకర్షణీయమైన వినోద కేంద్రంగా మిర్ ఆలం మారుతుందని అభిప్రాయపడ్డారు. చెరువు చుట్టూరా ఫుడ్‌కోర్టులు, పచ్చని పార్కులు, విశ్రాంతి ప్రదేశాలు, కుటుంబ వినోద సదుపాయాలు ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. చిన్నారుల కోసం ప్రత్యేక ఆట స్థలాలు, వినోద, కార్యకలాపాల కేంద్రాలను కూడా అభివృద్ధి చేయాలన్నారు. పాదచారులకు అనుకూలంగా వాకింగ్, పబ్లిక్ స్పేస్‌లను తీర్చిదిద్దడంతో పాటు రాకపోకల సౌకర్యాన్ని మెరుగుపరచనున్నారన్నారు.

**ఐలాండ్లకూ కొత్త రూపు**

మిర్ ఆలం చెరువులో ఉన్న ఐలాండ్లను అభివృద్ధి చేయాలని సీఎం సూచించారు.ప్రకృతి ఆధారిత విశ్రాంతి కేంద్రాలు, గ్లాంపింగ్(టెంట్లు వేయడం), ఇతర పర్యాటక కార్యకలాపాలకు ఈ ప్రాంతాన్ని వినియోగించుకునే అవకాశాలను అధికారులను పరిశీలించా లని చెప్పారు. వెడ్డింగ్, ఈవెంట్ డెస్టినేషన్ల ఏర్పాటుకు కూడా ప్రణాళికలు సిద్ధం చేసే అంశంపై దృష్టి సారించాలన్నారు. నాణ్యమైన పర్యాటక, వినోద సదుపాయాల అభివృద్ధిలో పీపీపీ విధానంలో ప్రైవేటు భాగస్వామ్యాన్ని ప్రోత్సహించి ఉపాధి అవకాశాలు కల్పించాలని వెల్లడించారు.

**జూ పార్కుతో సమగ్ర పర్యాటక అనుసంధానం**



సమీపంలోని నెహ్రూ జూలాజికల్ పార్కుతో మిర్ ఆలం ట్యాంక్ అభివృద్ధిని అనుసంధానం చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. జూ సందర్శన, ప్రకృతి, చెరువు అందాలు, కుటుంబ వినోదం అన్నీ ఒకే పర్యాటక అనుభవంగా అందించడమే లక్ష్యంగా ఉండా లని చెప్పారు. ట్యాంక్ పునరుజ్జీవనం, పరిసర ప్రాంతాలు, ఐలాండ్ల అభివృద్ధికి సంబంధించిన డీపీఆర్ ప్రస్తుతం రూపుదిద్దుకుంటుందన్నారు.

**సస్పెన్షన్ బ్రిడ్జి పనుల్లో 50 శాతం పురోగతి**

అయితే, మిర్ ఆలం ట్యాంక్‌పై నిర్మిస్తున్న ఐకానిక్ బ్రిడ్జి పనులు కూడా పురోగతిలో ఉన్నాయి. ఆగస్టు 27, 2026 నాటికి లక్ష్యంగా పెట్టుకున్న 544 పైల్స్‌లో 273 పూర్తయ్యాయి. అంటే 50.18 శాతం పనులు పూర్తయ్యాయి. 62 పైల్ క్యాప్స్‌లో 28 పూర్తికాగా, 45.16 శాతం పురోగతి నమోదైంది. 62 పియర్-కమ్-పియర్ క్యాప్స్‌లో ఇప్పటివరకు ఆరు పూర్తయ్యాయి. విమానాశ్రయానికి సమీపంలో ఉన్న మిర్ ఆలం చెరువును పర్యాటకులను ఆకర్షించేలా అభివృద్ధి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి సందర్భంగా సూచించారు. చారిత్రక చెరువు, పచ్చని పరిసరాలు, నెహ్రూ జూ పార్కు సమీపం, ఐలాండ్లు, వాటర్ స్పోర్ట్స్, కుటుంబ వినోదం, ఫుడ్‌కోర్టులు, ఐకానిక్ సస్పెన్షన్ బ్రిడ్జితో మిర్ ఆలం ట్యాంక్‌కు సరికొత్త గుర్తింపు తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యంగా ఉంది. సమగ్ర అభివృద్ధి పూర్తయితే హైదరాబాద్ నగరవాసులతో పాటు దేశ, విదేశీ పర్యాటకులను ఆకర్షించే ప్రముఖ పర్యాటక కేంద్రంగా మిర్ ఆలం ట్యాంక్ మారనుంది. కుటుంబం మొత్తం ఒకే చోట రోజంతా ప్రకృతి, వినోదం, జలక్రీడలు, విశ్రాంతిని ఆస్వాదించేలా మిర్ ఆలం చెరువును తీర్చిదిద్దనున్నారు.



## పండుగ మెరిసేలా...

శుభాల మాసం శ్రావణం. వేడుకల్ని మోసుకొచ్చే ఈ నెలలో వెలిగిపోవాలని ఆశించని వారుండరు. అందుకే ధగధగలాడే నగలెన్నో ఈ వారాల్లో వరుస కడతాయి. వాటి సంగతేంటో ఓసారి చూద్దామా!స్థానిక ఈవెంట్ టిక్కెట్లను బుక్ చేయడం శ్రావణమాసం వచ్చిందంటే పెండ్లి సందడి మొదలైనట్టే. చీరలు, నగలు, మెహెందీ డిజైన్లతో పాటు ఈసారి వధువుల మేకప్‌లో కొత్తగా చోటు దకించుకున్న యాక్సెసరీ 'బ్రైడ్ లెటర్డ్ ఫేస్‌లెట్స్'. కండ్లజోడు తరహాలో కేవలం కింది వైపు మాత్రమే ఫ్రేమ్ వచ్చి అద్దం లేకుండా ఉండే ఫేస్‌లెట్‌లు మనకు తెలిసినవే. వీటిని వధువుల అలంకరణలో ఎక్కువగా వినియోగిస్తున్నారు. అయితే ఇప్పుడు మరో అడుగు వేసి పెండ్లికూతురు అని అర్థం వచ్చేలా ఇంగ్లిష్, హిందీల్లో బ్రైడ్ అని రాసి ఉన్న ఫేస్‌లెట్‌లు మార్కెట్లోకి వస్తున్నాయి. సంగీత్, మెహెందీ, హల్దీ, రిసెప్షన్, ప్రీ-వెడ్డింగ్ ఫొటోషూట్లలో ఇవి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. నాజూకైన వైర్ ఫ్రేమ్‌కు ముత్యాలు, స్టోన్స్ అమర్చి ముఖాకృతికి అనుగుణంగా డిజైన్ చేయడం వల్ల సంప్రదాయ ఆభరణాలకు ఆధునిక టచ్ లభిస్తున్నది.టైమ్ మేనేజ్‌మెంట్ క్యాలెండర్‌లను ఉపయోగించడం

**అబ్బాయికో నగ!**

అలంకారం అంటే అమ్మాయిలకే ఉండాలా... అబ్బాయిలు మాత్రం ముస్తాబై ముచ్చటగొలిపేలా కనిపించొద్దా... అనుకుంటున్నారేమో డిజైనర్లు, చూడగానే కళ్లను కట్టిపడేసేలా అందమైన నగల్లాంటి బ్రూచ్‌లను తయారు చేస్తున్నారు. పచ్చలు, కెంపులు, వజ్రాలతో పాటు కుందన్లు, పోల్కీలు పొదిగి మగువల నగలకు దీటుగా వీటిని తీర్చిదిద్దుతున్నారు. గణపతి, జగన్నాథుడి లాంటి దేవతా మూర్తులతో పాటు ఏనుగులు, నెమళ్ల రూపాలు ఉంటున్నాయిందులో. వీటికి జతగా ధరించేలా చిన్న చిన్న రాళ్ల బిళ్లల్లా కనిపించేవీ తయారవుతున్నాయి. కుర్తా, షేర్వాణీలతో పాటు చొక్కాల మీదకీ ధరించేలా వస్తున్న ఇవి వేడుకలకు కొత్త కళ తెస్తున్నాయి.

**సూర్య చంద్రులే అలంకారం**

పెండ్లిపేరంటాల ముస్తాబులో భాగంగా తలపైనా నగలు ధరిస్తాం మనం. పాపిట బిళ్లతో పాటు రెండు వైపులా సూర్య వంక, చంద్ర వంకలను అలంకరించడం కొన్నేళ్ల కిందటి వరకూ సంప్రదాయ ముస్తాబులో భాగమైంది. ఆ తర్వాత అవి కనుమరుగై పోయినా... ఇప్పుడు మళ్లీ అవే బిళ్లలు సరికొత్త డిజైన్లలో తయారవుతూ నగల పెట్టెలో చేరుతున్నాయి.

# ప్రతి ఇంటిలో మొక్కలు పెంచే సంస్కృతిని ప్రోత్సహించాలి

- **20వ గ్రాండ్ నర్సరీ మేళాను ప్రారంభించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**
- **హరిత వాతావరణం ప్రోత్సహించడంలో అందరం భాగస్వాములు కావాలి: మంత్రి తుమ్మల**
- **ఐదు రోజుల పాటు ఆల్ ఇండియా హార్టికల్చర్ & అగ్రికల్చర్ షో**



**హైదరాబాద్ భవిష్యత్ ప్రజా పాలన సీనియర్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ ఆగస్టు 27 :** ప్రతి ఇంటిలో మొక్కలు పెంచే సంస్కృతిని ప్రోత్సహించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. నగర జీవనంలో పెరుగుతున్న ఒత్తిడి, కాలుష్యం నేపథ్యంలో హరిత వాతావరణాన్ని పెంపొందించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లోని ఐమ్యాక్స్ థియేటర్ పక్కన హెచ్‌ఎండీఏ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన 20వ గ్రాండ్ నర్సరీ మేళా - ఆల్ ఇండియా హార్టికల్చర్ & అగ్రికల్చర్ షోను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గురువారం ప్రారంభించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన స్టాల్స్ ని పరిశీలించిన మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. 2015 సంవత్సరం నుంచి ప్రతి ఏడాది జనవరి, ఆగస్టు నెలల్లో క్రమం తప్పకుండా నర్సరీ మేళాను నిర్వహించడం అభినందనీయమని మంత్రి అన్నారు. ప్రజలకు వివిధ రకాల మొక్కలను ఒకే వేదికపై అందుబాటులోకి తీసుకురావడం ద్వారా ఇంటి స్థాయిలో గార్డెనింగ్‌ను ప్రోత్సహించడానికి ఈ మేళా మంచి అవకాశంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఆగస్టు 27 నుంచి 31వ తేదీ వరకు ఐదు రోజుల పాటు జరగనున్న ఈ మేళాలో 110కి పైగా స్టాల్స్ ఏర్పాటు చేశారు. దేశవ్యాప్తంగా వివిధ నర్సరీల నుంచి తీసుకొచ్చిన అనేక రకాల మొక్కలను ప్రజలకు అందుబాటులో ఉంచారు. టెర్రస్ గార్డెనింగ్, వెర్టికల్ గార్డెనింగ్, హైడ్రోపోనిక్ గార్డెనింగ్‌కు అవసరమైన మొక్కలతో పాటు పూల మొక్కలు, మెడిసినల్ ప్లాంట్స్, బోన్సాయి, అలంకరణ మొక్కలు వంటి విభిన్న రకాల మొక్కలు మేళాలో అందుబాటులో ఉన్నాయి. పశ్చిమ బెంగాల్‌లోని డార్జిలింగ్, కోల్కతాతో పాటు ఢిల్లీ, హర్యానా, గుజరాత్, ముంబయి, బెంగళూరు, పూణే, షిర్డీ, చెన్నై, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ తదితర ప్రాంతాల నుంచి మొక్కలను తీసుకొచ్చారు. నాగాలాండ్ నుంచి వచ్చిన కాక్టస్ వంటి ప్రత్యేక ఆకర్షణ కలిగిన మొక్కలు కూడా మేళాలో ఉన్నాయని వివరించారు. సాధారణ ప్రజలకు అందుబాటులో ఉండేలా రూ. 20 నుంచి రూ. 2.5 లక్షల విలువైన మొక్కల వరకు వివిధ రకాల మొక్కలు మేళాలో లభిస్తున్నాయని మంత్రి తెలిపారు. మొక్కల పెంపకానికి అవసరమైన మెటీరియల్స్, ఆర్గానిక్ ఎరువులు, ఫెర్టిలైజర్లు, టెర్రకోట కుండీలు తదితర సామగ్రి కూడా ఒకే చోట లభించడం మేళా ప్రత్యేకతగా పేర్కొన్నారు. దేశంలోని వివిధ ప్రాంతాల్లో లభించే అరుదైన, ప్రత్యేకమైన మొక్కలను హైదరాబాద్ నగర ప్రజలకు ఒకే వేదికపై అందుబాటులోకి తీసుకురావడం గొప్ప విషయమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ప్రతి ఇంటిలో మొక్కలు పెంచే సంస్కృతిని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. మొక్కలు ఇంటి అందాన్ని పెంచడమే కాకుండా ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందిస్తాయని మంత్రి తెలిపారు. ఇంటి ఆవరణలో మొక్కలు పెంచడం ద్వారా ఒత్తిడి తగ్గి మానసిక ఉల్లాసం కలుగుతుందని, ఇంటి పరిసరాల్లో చల్లని వాతావరణం ఏర్పడటానికి కూడా మొక్కలు దోహదపడతాయని అన్నారు. మొక్కల పెంపకాన్ని అలవాటుగా చేసుకోవడం ద్వారా సమయాన్ని సృజనాత్మకంగా వినియోగించుకోవచ్చని మంత్రి పేర్కొన్నారు. నగర జీవనంలో పెరుగుతున్న ఒత్తిడి, కాలుష్యం నేపథ్యంలో హరిత వాతావరణాన్ని పెంచుకోవడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ మేళా ద్వారా ప్రజలకు మొక్కలపై అవగాహన పెరగడంతో పాటు ఇంటి స్థాయిలో గార్డెనింగ్‌ను ప్రోత్సహించడానికి మంచి అవకాశం లభిస్తుందని మంత్రి అన్నారు. హైదరాబాద్ నగర వాసులందరూ ఈ ఐదు రోజుల నర్సరీ మేళాను సందర్శించి, తమకు నచ్చిన మొక్కలను కొనుగోలు చేసి తమ ఇళ్లను మరింత పచ్చదనంతో నింపాలని కోరారు.

# ఆధ్యాత్మిక శోభతో విరజిల్లుతున్న పెద్ద చింతరేవుల

# శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం

- **వైభవంగా పీఠాధిపతి శ్రీ 1008 శ్రీ విద్యాదిశ శ్రీపాదుల వారి 70వ జయంతోత్సవం...**







**గద్వాల్ : భవిష్యత్ ప్రజా పాలన జర్నలిస్ట్ రఘు సాగర్ :** శ్రీ వ్యాస రాయల వారి చే 15వ శతాబ్దం లో ప్రతిష్టింపబడి నేటికి పూజలందుకుంటున్న గద్వాల జిల్లా దారూర్ మండల పరిధిలోని పెద్ద చింతరేవుల శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం ఆధ్యాత్మిక కేంద్రంగా శోభాయానంగా మారింది. ఉడిపి ఫలిమారు పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ 1008 విద్యా దీశ శ్రీపాదుల వారు స్వామిజి, శ్రీ 1008శ్రీ విద్యా రాజేశ్వర శ్రీపాదుల వారు ఆధ్వర్యంలో 48వ చాతుర్ మాస్య పూజలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా స్వామీజీలు మూలరాముల సంస్థాన పూజలు నిర్వహించి, ఏక దశవిధ హారతులు శాస్త్రోక్తంగా సమర్పించారు. అనంతరం శ్రీ ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనేకమంది భక్తులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు అందుకున్నారు.

**ఘనంగా స్వామీజీ పుట్టినరోజు వేడుకలు..**

ఉడిపి పాలిమర్ మఠం పీఠాధిపతులు శ్రీ విద్యా దిశ శ్రీ పాదుల స్వామి వారి 70 పుట్టిన రోజు సందర్భంగా వేద పండితులచే శాంతి యాగం, హోమ పూజలు నిర్వహించి స్వామీజీకి భక్తులు పుష్పాభిషేకం,ముత్యాల కనకాభిషేకం నిర్వహించి స్వామి ఆశీస్సులు అందుకున్నారు. ఆంజనేయ అన్నప్రసాద ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో విశేషంగా వచ్చిన భక్తులకు 70 రకాల ఫలహారాలతో కూడిన అన్నప్రసాద పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు ఆద్య చక్రవర్తి కేశవాచార్యులు, మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి అర్చకులు పరిమళాచారి,అర్చకులు ఆర్య వామనాచారి, ఆద్య మద్వాచారి, ఆద్య కిష్టాచారి, దేవస్థాన చైర్మన్ గిరి రావు, ఉడిపి వేద పండితులు,వారి కుటుంబ సభ్యులు వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు, భక్తిశ్రద్ధలతో అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థులేమైనా టెర్రరిస్టులా? పాలిటెక్నిక్ పిల్లల గొంతులు పిసుకుతారా?

- **స్కిల్ యూనివర్సిటీ పేరుతో లక్ష మంది విద్యార్థుల జీవితాలతో చెలగాటం.**
- **జీవో 97 రద్దు చేయాలి.. ఏపీ, ఢిల్లీ తరహాలో తప్పును వెనక్కి తీసుకోవాలి.**
- **మమ్మల్ని అరెస్ట్ చేస్తే వరంగల్ పాలిటెక్నిక్ విద్యార్థుల సమస్యలు తీరిపోతాయా?**
- **ఢిల్లీకో నీతి, తెలంగాణకో నీతి.. రాహుల్ గాంధీ ఇక్కడికొచ్చి ఎందుకు పోరాడరు?**
- **మెస్ బంద్ చేసి, కాలేజీకి తాళాలు వేసి పిల్లలకు అన్నం పెట్టకుండా పోలీస్ పాలన.**
- **ఇది ప్రజా పాలన కాదు, రాక్షస, తుగ్లక్ పాలన**

**మాజీ మంత్రి హరీశ్ రావు**





వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థుల ధర్నాకు మద్దతు తెలపడానికి వెళు
న్న క్రమంలో పోలీసులు తనను అక్రమంగా అరెస్ట్ చేసి సుబేదారి పోలీస్ స్టేషన్‌కు తరలించడం పట్ల మాజీ మంత్రి, బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉపనేత హరీశ్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సుబేదారి పోలీస్ స్టేషన్ వద్ద ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ తీరుపై తీవ్ర స్థాయిలో మండి పడ్డారు. విద్యార్థుల గొంతు నొక్కేలా వ్యవహరిస్తున్న పోలీసుల తీరును తీవ్రంగా ఖండించారు.

**ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూ..**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు అత్యంత కర్కశంగా పాలిటెక్నిక్ విద్యార్థుల గొంతులు పిసుకుతున్నారు. అక్రమ కేసులు బనాయించి, భౌతిక దాడులకు పాల్పడుతున్నారు. ఆ పిల్లలేమైనా టెర్రరిస్టులా? లేక సంఘ విద్రోహ శక్తులా? తమ భవిష్యత్తును నాశనం చేయొద్దని, పాలిటెక్నిక్ విద్యను స్కిల్ యూనివర్సిటీలో కలపొద్దని వాళ్లు పోరాటం చేస్తుంటే.. విద్యాశాఖ మంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి వారితో చెలగాటం ఆడుతున్నారు. ముఖ్యమంత్రిగా విద్యాశాఖను మీరే అట్టిపెట్టుకోవడం రాష్ట్ర విద్యార్థుల దౌర్భాగ్యం. ఇటీవల ఇంజనీరింగ్ విద్యార్థులంతా క్రిమినల్ వేస్ట్ అని సీఎం మాట్లాడారు. అదే విద్యార్థులు ఏమంటున్నారంటే.. రేవంత్ రెడ్డి రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావడం అంతకంటే క్రిమినల్ వేస్ట్ అని వాళ్లు మాట్లాడుకునే పరిస్థితి వచ్చింది.మమ్మల్ని ఎందుకు అరెస్ట్ చేశారు రేవంత్ రెడ్డి? వరంగల్ పాలిటెక్నిక్ కళాశాలకు వెళ్లి ఆ పిల్లల బాధలు వినడం వల్ల మీకు వచ్చిన ఇబ్బంది ఏంటి? అసలు పాలిటెక్నిక్ కళాశాలలను స్కిల్ యూనివర్సిటీలో కలపమని ఎవరైనా మీకు దరఖాస్తు ఇచ్చారా?స్కిల్ యూనివర్సిటీ అనేది పబ్లిక్ ప్రైవేట్ పార్టిసిపేషన్ PPP మోడల్‌తో ఏర్పాటు చేశారు. దీనికి ప్రభుత్వంతో సంబంధం ఉండదు. ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలను అందులో కలపడం అంటే ప్రైవేటుపరం చేయడమే. ప్రస్తుతం పాలిటెక్నిక్ పిల్లలు సంవత్సరానికి కేవలం రూ. 5,000 చొప్పున మూడేళ్లకు రూ. 15,000 ఫీజు కడితే చదువు పూర్తవుతుంది. రేపు స్కిల్ యూనివర్సిటీలో కలిపి ప్రైవేట్ పరం చేసి అడ్డగోలుగా ఫీజులు పెంచితే ఆ పేద పిల్లల భవిష్యత్తు ఏం కావాలి.. ఏఐసీటీఈ అనుమతితో చదువుతున్నారు కాబట్టే పాలిటెక్నిక్ పిల్లలకు డైరెక్ట్‌గా ఇంజనీరింగ్ సెకండ్ ఇయర్‌లో సీటు వస్తుంది. స్కిల్ యూనివర్సిటీలో కలిపితే వాళ్లు ఆ అవకాశాన్ని కోల్పోయి ఆగమైపోతారు. నీకు కనీస అవగాహన లేక ఐటీఐలతో పాలిటెక్నిక్‌ను కలపడం వల్ల వారి జీవితాలు నాశనం అవుతున్నాయి. ఒక్క వరంగల్ పాలిటెక్నిక్ కళాశాలలోనే 10 మంది విద్యార్థుల తల్లిదండ్రులు భయపడిపోయి టీసీలు తీసుకుని వెళ్లిపోయారు. రేవంత్ రెడ్డి పుణ్యమా అని ఆ పిల్లల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. రేవంత్ రెడ్డి.. ఇప్పటికైనా కళ్లు తెరువు. బేషజాలకు పోకుండా తక్షణమే జీవో 97ను రద్దు చేయాలి. పాలిటెక్నిక్ విద్యను యథావిధిగా ప్రభుత్వంలోనే నడపాలని మేం డిమాండ్ చేస్తున్నాం. మీరు వేసిన కమిటీలు దేనికి? పిల్లలు మాత్రం స్కిల్ యూనివర్సిటీలో కలపడాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నారు.. ప్రతిదానికీ మీ గురువుగారు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఆదర్శంగా తీసుకుంటావు కదా.. ఏపీలోనే పాలిటెక్నిక్‌లను స్కిల్ యూనివర్సిటీలో కలిపి పొరపాటు చేశామని, పిల్లల భవిష్యత్తు దెబ్బతింటుందని నాలుక కరుచుకుని.. తిరిగి అక్కడి ప్రభుత్వం పాలిటెక్నిక్ విద్యను వెనక్కి తీసుకుంది. ఢిల్లీలో కూడా ఇలాగే ఫెయిల్ అయ్యారు. మరి ఢిల్లీ, ఏపీల్లో ఫెయిల్ అయిన ఈ చెత్త విధానాన్ని ఇక్కడ ఎందుకు రుద్దుతున్నావు.. నేను రాహుల్ గాంధీని సూటిగా అడుగుతున్నాను.. ఏవో సమస్యలపై ఢిల్లీలో, బీహార్‌లో పోరాటాలు చేస్తున్నావ్. మరి తెలంగాణకు ఎందుకు వస్తలేవు? ఇక్కడ నిరుద్యోగులు, విద్యార్థులు, రైతులు రోడ్లెక్కి పోరాడుతున్నారు కద.. ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం, ఉద్యోగ నోటిఫికేషన్ల కోసం యువత కదం తొక్కుతుంటే.. ఎన్నికల ముందు లైబ్రరీల చుట్టూ తిరిగిన మీరెందుకు ఇప్పుడు రావడం లేదు రాహుల్ గాంధీ? ఢిల్లీకో నీతి, తెలంగాణకో నీతా? మీరు నిజాయితీపరులైతే ఇక్కడికొచ్చి మా పాలిటెక్నిక్ విద్యార్థులతో మాట్లాడండి. రేవంత్ రెడ్డికి మొట్టికాయలు వేసి జీవో 97ను రద్దు చేయించండి. మేం వరంగల్ పాలిటెక్నిక్ కళాశాలకు వస్తున్నామని తెలిసి, పిల్లలకు మధ్యాహ్నం అన్నం కూడా పెట్టకుండా మెస్ బంద్ చేశారు. కాలేజీకి తాళం వేసి పిల్లలను బయటకు రాకుండా నిర్బంధించారు. ఇదా కాంగ్రెస్ ఇందిరమ్మ రాజ్యం? ఇది ప్రజా పాలన కాదు.. పోలీస్ పాలన. రాక్షస, తుగ్లక్ పాలన. బాధ్యతాయుతమైన ప్రజాప్రతినిధులుగా మేం పిల్లల వద్దకు వెళ్తే మీకు వచ్చిన నొప్పేంటి రేవంత్ రెడ్డి.. రాహుల్ గాంధీ వెంటనే జోక్యం చేసుకోకపోతే, తెలంగాణలో యువతరం తిరగబడి ఢిల్లీ తరహా ఉద్యమం వస్తుంది. మహబూబాబాద్‌లో పాలిటెక్నిక్ విద్యార్థి గొంతును ఓ సీఐ పిసికాడు, సూర్యాపేటలో విద్యార్థులపై లాఠీచార్జ్ చేశారు. డీజీపీ గారూ మీరేం చేస్తున్నారు? ఇప్పటివరకు వారిపై ఎందుకు చర్యలు తీసుకోలేదు.. ఆరు డీఏలు, పీఆర్సీ, హెల్త్ ఇన్సూరెన్స్ ఇలా అన్నీ పెండింగ్‌లోనే ఉన్నాయి. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తుంటే ప్రతిపక్షం గొంతు నొక్కుతున్నారు, అరెస్టులు చేస్తున్నారు, అక్రమ కేసులు పెడుతున్నారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు ప్రతిపక్షానికి లేదా? మీరు చేస్తున్న ఈ దౌర్జన్యాలకు ఏదో ఒక రోజు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు. ప్రజలు తిరగబడే రోజు దగ్గర్లోనే ఉందని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తీవ్రంగా హెచ్చరిస్తున్నాం.

# శ్రావణ జంటకు.. సంసార గీత



శ్రావణ మేఘాలు రాగాలు తీస్తున్నవేళ.. కొంగుముడి వేసుకుంటున్న కొత్త జంటల్లో ఉరిమే ఉత్సాహం! ఉభయులూ ఒకరికొకరు అభయం ఇచ్చుకున్నా.. బయటికి కనిపించని బెరుకేదో ఆ ఆనందానికి బ్రేక్ వేస్తుంటుంది. పెండ్లికి ముందు ఎంత తెలుసుకున్నా.. మూడుముళ్లు పడిన తర్వాత ఇరువురి జీవితమూ వింత ప్రశ్నలతో కూడిన ప్రహేళి కలా మారిపోతుంది. సంసార సూత్రాలు, దాంపత్య రహస్యాలు కలివిడిగా పూరిస్తేనే.. పదకేళిక వినోదభరితంగా సాగుతుంది. ఆమెకు జవాబు తట్టకపోతే.. ఆయన వెన్నుతట్టాలి. ఆయనకు ప్రశ్న అర్థం కాకపోతే.. ఆమె విడమర్చి చెప్పాలి. ముద్దులు ఇచ్చి పుచ్చుకున్నంత ఇదిగా... సలహాలు, సూచనలు పంచుకోవాలి. మురిపాలు తోడుకున్నంత ఆత్రంగా.. ఒకరి కష్టంలో మరొకరు తోడుండాలి. ఏడడుగులతో మొదలయ్యే జీవన యానంలో ఒక్కసారిగా తలెత్తే మార్పులు కొత్తజంటను తడబడేలా, పొరబడేలా చేయొచ్చు. అకస్మాత్తుగా మారే దినచర్య అతనిలో కంగారు పుట్టిస్తే, అనివార్యంగా ఎత్తుకోవాల్సిన బాధ్యతలు ఆమె ఓపికకు పరీక్షగా నిలుస్తాయి. ఆ కంగారు తగ్గాలన్నా, ఈ పరీక్ష నెగ్గాలన్నా.. ఇద్దరం ఒక్కటే అన్న స్పృహ సదా కలిగి ఉండాలి. ఈ శ్రావణంలో ఒక్కటవుతున్న జంటల కోసమే ఈ ప్రణయగీత. సంసార యోగం, శృంగార యాగం, అనుబంధాల రాగం.. కలగలిసిన ఈ గీత మీ కల్యాణ గీతికను కల్యాణీరాగమంత కమనీయంగా మార్చేస్తుంది.రొమాంటిక్ డేట్ ప్లాన్‌లను అన్వేషించడం

**-కణ్వస**

రుణానుబంధ రూపేణ పశుపత్ని సుతాలయాః అని ఆర్షవాక్కు. ఎంత పెద్దలు కుదిర్చినా, ప్రేమించి పెండ్లి చేసుకున్నా.. రాసిపెట్టి ఉంటేగానీ పెండ్లిపుస్తకం శ్రీకారం చుట్టుకోదు! పెండ్లి దాకా ఒక లెక్క.. పెండ్లి తర్వాత ఇంకో లెక్కగా ఉంటుంది లైఫ్! పైగా ఇప్పుడు ముడిపడుతున్న జంటలన్నీ దాదాపు జెన్ జీ తరానికి చెందినవే! పెద్దల మాటలు చెవికెక్కించుకోవడం అంతగా అలవాటు లేని తరమిది! డేటింగ్ వలపు వలలు దాటుకొని వచ్చిన ఘనులే చాలామంది. 'పెండ్లంటే... నూరేండ్ల పంట' అని హితవు పలికితే ఎగాదిగా చూసే రకమే అంతా! తరం ఏదైనా.. పెండ్లి తర్వాత కుటుంబం ఏర్పడుతుంది. బాధ్యతలు విస్తరిస్తాయి. అనుబంధాలు వెల్లివిరుస్తాయి. ఆప్యాయతలు పలకరిస్తాయి. కొత్త సంబంధాలు ఏర్పడతాయి. అదే సమయంలో సరికొత్త సవాళ్లు ఎదురవుతాయి. ముఖ్యంగా ఆడపిల్లకు. సంసారంలో ఆమె పాత్ర అతి కీలకం. భార్యగా, కోడలిగా, వదినగా, అత్తగా ఇలా ఒక్కసారిగా అనేక పాత్రల్లో పరకాయ ప్రవేశం చేయాల్సిన సందర్భం ఏర్పడుతుంది.ప్రతి పాత్రకూ నూటికి నూరుపాళ్లూ న్యాయం చేయాల్సిన అవసరం లేదు.కానీ,ఆ పాత్రోచితంగా వ్యవహరించినా.. సంసారం సజావుగా సాగిపోతుంది. అబ్బాయి విషయానికి వస్తే.. సంపాదనాపరుడననే గర్వం మొన్నటి తరంతో అటకెక్కింది.

# చంద్రధన గ్రామ అభివృద్ధికి పరిశుభ్రతే ప్రథమ ప్రాధాన్యం

- **కలుపు మొక్కల నివారణకు ప్రత్యేక చర్యలు.. ఆరోగ్యకరమైన వాతావరణం కోసం పారిశుద్ధ్య కార్యక్రమాలు**
- **గ్రామాన్ని పరిశుభ్రంగా, పచ్చగా, ఆహ్లాదకరంగా తీర్చిదిద్దడమే లక్ష్యం: సర్పంచ్ సొల్లు రంగమ్మ**

**మహేశ్వరం భవిష్యత్ ప్రజాపాలన, రంగా రెడ్డి జిల్లా: చంద్రధన**

గ్రామ అభివృద్ధిలో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ చంద్రధన గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో పలు పారిశుద్ధ్య కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. గ్రామాన్ని పరిశుభ్రంగా, ఆహ్లాదకరంగా, ఆరోగ్యకరమైన వాతావరణంతో తీర్చిదిద్దాలనే లక్ష్యంతో గ్రామ సర్పంచ్ సొల్లు రంగమ్మ, సొల్లు సుధాకర్ ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా గ్రామంలోని వివిధ ప్రాంతాల్లో పెరిగిన కలుపు మొక్కలు, గడ్డి, పిచ్చి మొక్కలను నియంత్రించేందుకు కలుపు మందు పిచికారీ కార్యక్రమాన్ని నిర్వహించారు. వర్షాకాలంలో గ్రామంలోని ఖాళీ ప్రదేశాలు, రహదారుల పక్కన, కాలువల పరిసర ప్రాంతాలు, ఇతర ఖాళీ స్థలాల్లో గడ్డి, కలుపు మొక్కలు పెద్దఎత్తున పెరిగే అవకాశం ఉంటుంది. దీంతో ఆయా ప్రాంతాలు అపరిశుభ్రంగా కనిపించడంతో పాటు దోమలు, ఇతర కీటకాలు వృద్ధి చెందేందుకు అనుకూల పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ముందస్తు జాగ్రత్తగా కలుపు మొక్కలను తొలగిస్తూ, అవసరమైన ప్రాంతాల్లో కలుపు మందు పిచికారీ చేసి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు చేపట్టారు.

**పరిశుభ్రతతోనే ఆరోగ్యకరమైన గ్రామం**

గ్రామ అభివృద్ధి అంటే కేవలం రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్ వంటి మౌలిక వసతుల కల్పన మాత్రమే కాదని, ప్రజలకు పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన జీవన వాతావరణాన్ని అందించడం కూడా గ్రామ అభివృద్ధిలో కీలక భాగమని గ్రామ పాలకవర్గం పేర్కొంది. ఈ ఉద్దేశంతో గ్రామంలోని రహదారులు, పరిసర ప్రాంతాలు, కాలువల సమీప ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండేలా నిరంతరం పారిశుద్ధ్య కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. "పరిశుభ్రమైన గ్రామమే ఆరోగ్యకరమైన గ్రామానికి పునాది. ప్రజల ఆరోగ్యం, గ్రామ పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ చంద్రధనను అందంగా, ఆహ్లాదకరంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం" అని గ్రామ సర్పంచ్ సొల్లు రంగమ్మ తెలిపారు. గ్రామంలో అనవసరంగా పెరిగే పిచ్చి మొక్కలు, గడ్డి, కలుపు మొక్కలను తొలగించడం ద్వారా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు దోమలు, పురుగుల వ్యాప్తికి అవకాశం లేకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రజలు కూడా తమ ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ గ్రామ పంచాయతీ నిర్వహించే పారిశుద్ధ్య కార్యక్రమాలకు సహకరించాలని కోరారు.

**ప్రజల భాగస్వామ్యంతో మరింత అభివృద్ధి**

చంద్రధన గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడంతో పాటు పరిశుభ్రత, పచ్చదనం, ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నట్లు గ్రామ పాలకవర్గం తెలిపింది. గ్రామంలోని ప్రతి ప్రాంతాన్ని పరిశీలిస్తూ ప్రజలకు అవసరమైన చోట పారిశుద్ధ్య చర్యలు చేపట్టేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నామని పేర్కొంది. "గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడం ఒక్కరి బాధ్యత కాదు.. ప్రతి ఒక్కరి బాధ్యత. ప్రజలు కూడా తమ పరిసరాలను శుభ్రంగా ఉంచేందుకు సహకరిస్తే చంద్రధనను మరింత పరిశుభ్రంగా, పచ్చగా, ఆరోగ్యకరంగా తీర్చిదిద్దవచ్చు" అని గ్రామ పాలకవర్గం పేర్కొంది. గ్రామంలోని ఖాళీ ప్రదేశాల్లో చెత్త పేరుకుపోకుండా చర్యలు తీసుకోవడం, రోడ్ల పక్కన పెరిగిన గడ్డి, కలుపు మొక్కలను తొలగించడం, కాలువల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం వంటి కార్యక్రమాలను నిరంతరం కొనసాగించనున్నట్లు తెలిపారు. వర్షాకాలంలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు.

**అభివృద్ధి పనుల్లో వేగం**

చంద్రధన గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో సర్పంచ్ సొల్లు రంగమ్మ, సొల్లు సుధాకర్ ముందుకు సాగుతున్నారు. ప్రజల అవసరాలను గుర్తించి వాటికి అనుగుణంగా అభివృద్ధి, పారిశుద్ధ్య కార్యక్రమాలను చేపడుతున్నారు. గ్రామంలో పరిశుభ్రమైన వాతావరణాన్ని నెలకొల్పడంతో పాటు ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు సంబంధించిన కార్యక్రమాలకు నిరంతరం ప్రాధాన్యం ఇస్తామని, గ్రామ పరిశుభ్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా చర్యలు తీసుకుంటామని గ్రామ సర్పంచ్ హామీ ఇచ్చారు. గ్రామ ప్రజలు కూడా పంచాయతీ సిబ్బందికి సహకరిస్తూ చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా, తమ ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని కోరారు.

**కార్యక్రమంలో పాల్గొన్న వారు**

ఈ పారిశుద్ధ్య కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సొల్లు రంగమ్మ, సొల్లు సుధాకర్, ఉప సర్పంచ్ ఎన్నెడ్ల రవీందర్ రెడ్డి, గ్రామ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ రెడ్డి, వార్డు సభ్యులు ఈటమోని అజయ్, ముసిలి పార్వతమ్మ వెంకటయ్య, గ్రామ పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. గ్రామ అభివృద్ధి, పరిశుభ్రత కార్యక్రమాలను నిరంతరం కొనసాగించేందుకు సమష్టిగా కృషి చేయాలని ఈ సందర్భంగా వారు తెలిపారు.



# ట్రాఫిక్ నిర్వహణ, రోడ్డు భద్రతపై సమగ్ర కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలి



● రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు

**హైదరాబాద్ భవిష్యత్ ప్రజాపాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ ఆగస్టు 27:** హైదరాబాద్ నగరం, ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో ట్రాఫిక్ రద్దీని నియంత్రించడం, రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు సమగ్ర కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు. గౌరవ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి గారి ఆదేశాల మేరకు గురువారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ప్రధాన కార్యదర్శి ట్రాఫిక్ నిర్వహణ, రోడ్డు భద్రతపై విస్తృతంగా



సమీక్షించారు. ఈ సందర్భంగా రోడ్డు భద్రత, ట్రాఫిక్ సిగ్నళ్ల నిర్వహణ, ప్రమాదకర ప్రాంతాల గుర్తింపు, అత్యవసర సేవలకు వేగవంతమైన మార్గాల కల్పన తదితర అంశాలపై చర్చించారు. రాష్ట్రంలోని అన్ని ప్రధాన నగరాలు, జిల్లా కేంద్రాలు, మున్సిపాలిటీలు, పట్టణ ప్రాంతాలు, ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో ట్రాఫిక్ సిగ్నలింగ్ వ్యవస్థను మరింత పటిష్టం చేయాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు మున్సిపల్, పోలీస్, రవాణా తదితర శాఖలు సమన్వయంతో పనిచేయాలని, ఇందుకు సంబంధించిన డీపీఆర్‌ను వీలైనంత త్వరగా సిద్ధం చేయాలని సీఎస్ ఆదేశించారు. నవంబర్, డిసెంబర్ నాటికి అవసరమైన ప్రాంతాల్లో సిగ్నలింగ్ వ్యవస్థలను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని



సూచించారు.

**శాఖల మధ్య సమన్వయం**

నార్కోటిక్ బ్యూరో, తరహాలో ట్రాఫిక్ నిర్వహణ, రోడ్డు భద్రత కోసం పేరుతో ప్రత్యేక, స్వతంత్ర వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. సిగ్నలింగ్ వ్యవస్థను ఆధునీకరించడంతో పాటు ఎలక్ట్రానిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌ను మరింత పటిష్టం చేయాలని,గౌరవ సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా రోడ్డు భద్రతా చర్యలు చేపట్టాలని సీఎస్ ఆదేశించారు. ఫుట్‌పాత్‌ల ఆక్రమణలను నిరోధించేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జీహెచ్‌ఎంసీ పరిధిలో ప్రస్తుతం 429 ట్రాఫిక్ సిగ్నలింగ్ వ్యవస్థలు ఉన్నాయని, వీటిలో అధునాతన సిగ్నల్ నియంత్రణ వ్యవస్థలను వినియోగిస్తున్నట్లు అధికారులు సీఎస్‌కు వివరించారు. ట్రాఫిక్ నిర్వహణ, రోడ్డు భద్రత ఒకే శాఖకు పరిమితమైన అంశాలు కావని, పోలీస్, రవాణా, రోడ్లు-భవనాలు, మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి తదితర శాఖలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని సీఎస్ పేర్కొన్నారు. ప్రతి ప్రాంతానికి సంబంధించిన ట్రాఫిక్ డేటాను సమీకరించి, ఒకే వేదికపై విశ్లేషించేందుకు ఇంటిగ్రేటెడ్ ట్రాఫిక్ డేటా ప్లాట్‌ఫామ్ ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ట్రాఫిక్ నిర్వహణను మరింత సమర్థవంతంగా, సురక్షితంగా మార్చేందుకు కృత్రిమ మేధస్సు (AI) ఆధారిత సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగించేందుకు సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సీఎస్ సూచించారు. సాంకేతిక పరిజ్ఞానం వినియోగం కేవలం ట్రాఫిక్ ఉల్లంఘనలను గుర్తించడానికే పరిమితం కాకుండా, ప్రజలకు సురక్షితమైన, వేగవంతమైన, సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించేలా ఉండాలని స్పష్టం చేశారు. ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారాలను గుర్తించేందుకు డేటా ఆధారిత, సాంకేతికత ఆధారిత, ప్రజా ప్రయోజనకరమైన విధానాలను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా AI ఆధారిత ట్రాఫిక్ నిర్వహణ, రోడ్డు భద్రతకు సంబంధించి అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అధ్యయనం చేసి, అవసరమైన ప్రాంతాల్లో పైలట్ ప్రాజెక్టులను చేపట్టాలని సూచించారు. పైలట్ ప్రాజెక్టుల ఫలితాల ఆధారంగా వాటిని దశలవారీగా రాష్ట్రవ్యాప్తంగా విస్తరించేందుకు చర్యలు తీసుకోవాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ సమావేశంలో డీజీపీ సి.వి. ఆనంద్, రవాణా, రోడ్లు-భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, రవాణా శాఖ కమిషనర్ ఇలంబర్తి, మల్కాజిగిరి మున్సిపల్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి, హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనార్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# బీసీల హక్కుల కోసం ఐక్య పోరాటం అవసరం

● కులగణనతోనే బీసీలకు న్యాయమైన వాటా సాధ్యం

**పద్మశాలి సర్పంచుల అభినందన సభలో ఐఏఎస్ పరికిపండ్ల నరహరి**

**హైదరాబాద్; ఆగస్టు 27 (భవిష్యత్ ప్రజాపాలన):** బీసీల హక్కులు, జనాభా ప్రాతిపదికన వారికి దక్కాల్సిన వాటా కోసం ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని ప్రముఖ రచయిత పరికిపండ్ల నరహరి అన్నారు. గురువారం బిసి జనాధికార సమితి , బీసీ సమాజ్ సంయుక్త ఆధ్వర్యంలో ఇటీవల ఎన్నికల్లో గెలుపొందిన పద్మశాలి సామాజిక సర్పంచుల అభినందన సభ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఇదే కార్యక్రమంలో బీసీల సామాజిక, ఆర్థిక, రాజకీయ స్థితిగతులను సమగ్రంగా చర్చిస్తూ ప్రముఖ రచయిత ఐఏఎస్ నరహరి రూపొందించిన 'బీసీ పోరుబాట-2 పుస్తకావిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై బీసీ ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ మాజీ ఐఏఎస్ చిరంజీవులు, రిటైర్డ్ డిజిపి పూర్ణచందర్ రావు, జనసేన తెలంగాణ అధికార ప్రతినిధి మోలికుంట్ల సాగర్, మాజీ ఎమ్మెల్యే అనిల్,బీసీ జనాధికార సమితి అధ్యక్షులు చీరాల నారాయణ,బీసీ సమాజ్ అధ్యక్షులు సంగెం సూర్య రావు, తదితరులతో కలిసి పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ




సందర్భంగా నరహరి మాట్లాడుతూ.. దేశంలో ఓబీసీల జనాభా, వారి సామాజిక పరిస్థితులపై స్పష్టమైన గణాంకాలు అందుబాటులోకి రావాల్సిన అవసరం ఉందన్నారు. కులగణన ద్వారా బీసీల వాస్తవ జనాభా, వారి వెనుకబాటుతనం, విద్య, ఉద్యోగాలు, రాజకీయ ప్రాతినిధ్యం తదితర అంశాలపై స్పష్టత వస్తుందని తెలిపారు.జనాభాలో పెద్ద సంఖ్యలో ఉన్న బీసీలకు విద్య, ఉద్యోగాలు, రాజకీయ రంగాల్లో తగిన ప్రాతినిధ్యం లభించాల్సి ఉందన్నారు. బీసీల సమస్యలు కేవలం రిజర్వేషన్లకే పరిమితం కాకుండా ఆర్థిక, సామాజిక, రాజకీయ సాధికారతతో ముడిపడి ఉన్నాయని వివరించారు.బీసీ సమాజం తమ హక్కుల కోసం సంఘటితంగా ముందుకు సాగాలని, వివిధ బీసీ కులాలు పరస్పర విభేదాలను పక్కనపెట్టి ఉమ్మడి లక్ష్యంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. చట్టసభల్లో బీసీల ప్రాతినిధ్యం పెరగడం, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓబీసీ లాకు 67 శాతానికి పెంచాలని తెలిపారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ ని సైంటిఫిక్ గా పరిశి పరిశీలించాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని అన్నారు.జనాభా ప్రాతిపదికన న్యాయమైన వాటా సాధించడం కోసం నిరంతర ఉద్యమం అవసరమని అన్నారు.బీసీ పోరుబాట-2'లో బీసీల సమస్యలు, వారి హక్కులు, రాజకీయ ప్రాతినిధ్యం, కులగణన తదితర అంశాలను చర్చించినట్లు తెలిపారు.పుస్తకం బీసీ సమాజంలో చైతన్యం తీసుకురావడంతో పాటు హక్కుల సాధనకు దిశానిర్దేశం చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో, బీసీ జనాధికార సమితి జనరల్ సెక్రటరీ కృష్ణమూర్తి, కోశాధికారి కీర్తి నాగార్జున, సభ్యులు పరికిపండ్ల సుమంత్, రామ్ ,వివర్స్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీనివాస్, జాతీయ బీసీ సంఘం ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం,హ్యాండ్లూమ్స్ చైర్మన్ వెంకట్రామన్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో శివసేనను బలోపేతం చేస్తాం



**రాజ్యసభ పక్ష నేత ఎంపీ మిలింద్ దేవర**

**భవిష్యత్తు ప్రజా పాలన/ హిమాయత్ నగర్ :** తెలంగాణలో శివసేన పార్టీని గ్రామీణ స్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు బలోపేతం చేసి, రాబోయే ఎన్నికల్లో పోటీ చేస్తామని రాజ్యసభ పక్ష నేత, మాజీ కేంద్ర మంత్రి మిలింద్ దేవర తెలిపారు. గురువారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో శివసేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సింకారు శివాజీ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్ర స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహారాష్ట్ర మోడల్‌ను తెలంగాణలో అమలు చేసేందుకు కృషి చేస్తామని, ప్రజా సమస్యలపై ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తామని మిలింద్ దేవర తెలిపారు. శివసేన అధినేత ఏక్‌నాథ్ షిండే నాయకత్వంలో దేశవ్యాప్తంగా పార్టీని విస్తరిస్తామని, తెలంగాణలో ఇకపై మహారాష్ట్ర నాయకుల పర్యటనలు కొనసాగుతాయని చెప్పారు. తెలంగాణలో గోమాతను రాజ్యమాతగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. శివసేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సింకారు శివాజీ మాట్లాడుతూ హుస్సేన్‌సాగర్‌కు 'వినాయక్ సాగర్' గా పేరు మార్చాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఆ పేరును ప్రకటించే వరకు పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శివసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. సుధాకర్, హైదరాబాద్ పార్లమెంట్ కన్వీనర్ రమేష్, మల్కాజ్‌గిరి పార్లమెంట్ కన్వీనర్ రాజారావు, సంగారెడ్డి జిల్లా నాయకులు లక్ష్మణ్, యువసేన రాష్ట్ర నాయకులు సాయి, మారుతి, విష్ణు, అఖిల్, వెంకటేష్, పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలి





●అకారణంగా అర్హులైన ఓటర్లను తొలగించకండి..

**బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్**

**ఉప్పల్, ఆగస్టు 27( భవిష్యత్తు ప్రజా పాలన):** బీరప్ప గడ్డ డివిజన్లోని ప్రశాంత్ నగర్ కమ్యూనిటీ హాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమగ్ర ఓటర్ జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన వార్డు సభా కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ బిఎల్ఏలతో కలిసి పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, అనంతరం వారు ఓటర్ సవరణ కార్యక్రమానికి విచ్చేసిన ఎలక్షన్ ఇంచార్జ్ మరియు బిఎల్ ఓ లతో మాట్లాడుతూ అర్హులైన ఏ ఒక్కరికి ఓట్ల తొలగించవద్ద ని బిఎల్ఏలు కూడా బిఎల్ఓలతో సమన్వయ పరుచుకుంటూ బూతుల వారీగా డాక్యుమెంట్లు సబ్మిట్ చేయవలసిన నోటీసులు పంపిణీ కార్యక్రమాన్ని ప్రతి ఒక్క ఓటర్ కు చేరే విధంగా సమన్వయంతో పనిచేసి ఓటరు జాబితాలో ప్రతి ఒక్క అర్హునికి ఓటు వచ్చే విధంగా చేయాలని వారిని అభ్యర్థించడం జరిగింది. అదేవిధంగా కొత్త ఓటర్లు 18 ఏళ్లు (సంవత్సరాలు) నిండిన వారు ఎవరైనా ఫారం 6 ద్వారా నమోదు చేసుకోవాలని అన్నారు. కొత్త ఓటర్లకు ఎటువంటి అపోహలు ఉన్న బిఎల్ఏ లు గాని బిఎల్వోలు గాని వారికి సహకరిస్తారని తెలిపారు. కార్యక్రమంలో బీరప్ప గడ్డ డివిజన్‌కు సంబంధించిన బిఎల్‌వోలు బిఎల్ఏలు మరియు వారి ఎలక్షన్ ఇన్చార్జి లు వివిధ పార్టీ నాయకులు మొదలగువారు పాల్గొన్నారు.

# హబ్సీగూడలో ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించిన జోనల్ కమిషనర్

● రామాలయం, జేఎస్ఎన్ కమ్యూనిటీ హాల్ లో ఎస్ఐఆర్ ఫేస్-2

● పాల్గొన్న డివిజన్ ప్రెసిడెంట్ కంది శ్రవణ్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ బీఎల్ఏలు



**ఉప్పల్,ఆగస్టు27(భవిష్యత్ ప్రజాపాలన):** హబ్సీగూడ డివిజన్‌లో ఎస్ఐఆర్ ఫేస్-2 ప్రక్రియ జోరుగా కొనసాగుతోంది. ఈ ప్రక్రియను ఉప్పల్ జోనల్ కమిషనర్ రాధికాగుప్త,డిప్యూటీ కమిషనర్ ఆనంద్ స్వయంగా పరిశీలించారు. హబ్సీగూడ రామాలయం, జేఎస్ఎన్ కమ్యూనిటీ హాల్ లో జరుగుతున్న ఎస్ఐఆర్ ఫేస్-2 ప్రక్రియను స్వయంగా పరిశీలించారు. బీఎల్వోలకు పలు సూచనలు చేశారు. ఎస్ఐఆర్ డ్రాఫ్ట్ ఓటర్ లిస్టులో పేర్లు లేని వారు సంబంధిత బీఎల్ఓలను సంప్రదించాలని ఓటర్లను కోరారు. సపోర్టింగ్ డాక్యుమెంట్లని సబ్మిట్ చేయాలన్నారు. ఏ ఒక్క అర్హులైన ఓటరు తమ హక్కు కోల్పోకుండా బీఎల్వోలు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హబ్సీగూడ కాంగ్రెస్ పార్టీ డివిజన్ ప్రెసిడెంట్ కంది శ్రవణ్ కుమార్ రెడ్డి, మాజీ డివిజన్ ప్రెసిడెంట్ గన్నారం విజయ్‌కుమార్, సీనియర్ నాయకులు మురళీ కృష్ణ ముదిరాజ్, మాలు నాయక్,వాసు నాయక్,రాము నాయక్, సాయి కుమార్, సాయి కిరణ్, సుమన్ నాయక్, కొలిపాక శివ,బీఎల్ఏలు పాల్గొన్నారు.



# 100 ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జా.. చర్యలు శూన్యం!

● సముద్రాల పెద్ద ఏనే గుట్టను కాపాడాలి

● చెట్లు తొలగించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

● ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలి

**టీఆర్‌పీ జిల్లా అధ్యక్షులు కట్ల సదానందం**




**జనగామ, ఆగస్టు 27 (భవిషత్ ప్రజాపాలన):** సముద్రాల గ్రామంలోని పెద్ద ఏనే గుట్టకు చెందిన సుమారు 100 ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జాకు గురవుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్‌పీ) జిల్లా అధ్యక్షుడు కట్ల సదానందం, స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ కర్నూల్ మాచర్ల బిక్షపతి ఆరోపించారు. గురువారం జనగామలోని టీఆర్‌పీ జిల్లా కార్యాలయంలో సముద్రాల గ్రామ యాదవ సంఘం నాయకులు వారిని కలిసి తమ సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. గత 70 ఏళ్లుగా సముద్రాల గ్రామానికి చెందిన గొల్ల, యాదవ కులస్తులు గొర్రెలు, మేకలను పెంచుకుంటూ పెద్ద ఏనే గుట్టపై మేపుతూ జీవనం సాగిస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం కొంతమంది భూకబ్జాదారులు గుట్టపై కన్నేసి ప్రభుత్వ భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. గుట్టపై ఉన్న చెట్లను సైతం తొలగిస్తున్నా సంబంధిత అధికారులు స్పందించకపోవడం దారుణమన్నారు. ప్రభుత్వ భూమిని వెంటనే గుర్తించి కబ్జాల నుంచి విముక్తి చేసి ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. గుట్టపై చెట్లను తొలగించిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా తొలగించిన చెట్ల స్థానంలో ప్రభుత్వం పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని సూచించారు. అలాగే యాదవ కుటుంబాల జీవనోపాధికి ఆధారమైన గొర్రెలు, మేకలు, పశువులను గుట్టపై మేపుకునే హక్కును కల్పించాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం టీఆర్‌పీ నిరంతరం పోరాడుతుందని జిల్లా నాయకులు స్పష్టం చేశారు. సముద్రాల గ్రామంలోని పెద్ద ఏనే గుట్ట భూముల పరిరక్షణకు అవసరమైన చర్యలు చేపట్టే వరకు పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో యాదవ సంఘం పెద్దలు గొల్ల తాటికొండ కొమురయ్య, కత్తుల రాజు, బండి రాములు, సొసైటీ డైరెక్టర్ తాటికొండ కుమార్, బండి అశోక్, టి.అశోక్, చిలువేరి రాజు తదితరులు పాల్గొన్నారు.

# కంటి దానం మరో ఇద్దరికి చూపు ప్రసాదం

-ప్రత్యేక శిబిరంలో 21 మందికి కంటి ఆపరేషన్లు...

**నాగర్ కర్నూలు : భవిష్యత్ ప్రజా పాలన జర్నలిస్ట్ రఘు సాగర్ :** జిల్లాలో నిర్వహిస్తున్న 41వ నేత్రదాన పక్షోత్సవాల భాగంగా గురువారం నాడు పాత కలెక్టరేట్లో నిర్వహించిన కంటి శిబిరంలో నేత్రదానంపై అవగాహన కల్పించారు.లింగ బేదం లేకుండా మరణించిన వ్యక్తి నుండి 6 గంటలలోపు నల్ల గుడ్డులోని కార్నియాను దానం చేస్తే మరో ఇద్దరికి కంటిచూపు ప్రసాదిస్తుందని ఆప్తాలమిక్ అధికారి కోట్ర బాలాజీ అన్నారు.ఇందులో భాగంగా నిర్వహించిన కంటి శిబిరంలో వివిధ ప్రాంతాలకు చెందిన 51 మంది కంటి పరీక్షలు నిర్వహించగా అందులో 21 మందిని కేటరాక్ట్ పొర గుర్తించి రామ్ రెడ్డి కంటి ఆసుపత్రికి ప్రత్యేక అంబులెన్స్ లో కంటి ఆపరేషన్లకు పంపారు. మరణించిన వ్యక్తి నుండి 6 గంటల్లోపు కంటి దానం చేయదలచిన కుటుంబ సభ్యులు సెల్ నెంబర్ 9440876556 లో సంప్రదించాలన్నారు.ఈ కార్యక్రమంలో పారామెడికల్ అధికారి సుకుమార్ రెడ్డి, సిబ్బంది అన్వర్ తదితరులు పాల్గొన్నారు.





# మహా ధర్నా కార్యక్రమం






**● పెండింగ్ డిఏల విడుదల పిఆర్సిని అమలుపరచడం పాత పెన్షన్ విధానం పునరుద్ధరణ లాంటి దీర్ఘకాలికంగా ప్రభుత్వం పెండింగ్లో పెట్టిన ఉద్యోగులకు రావాల్సిన న్యాయమైన డిమాండ్ల సాధన కొరకు మహా ధర్నా**

**నాగర్ కర్నూల్: భవిష్యత్ ప్రజా పాలన జర్నలిస్ట్ రఘు సాగర్ :** జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో తెలంగాణ రాష్ట్ర ఎంప్లాయిస్ జేఏసీ నిర్ణయం మేరకు నాగర్ కర్నూలు జిల్లా ఎంప్లాయిస్ జేఏసీ ఆధ్వర్యంలో జిల్లా జేఏసీ చైర్మన్ శ్రీ భావండ్ల వెంకటేష్ అధ్యక్షతన పెండింగ్ డిఏల విడుదల పిఆర్సిని అమలుపరచడం పాత పెన్షన్ విధానం పునరుద్ధరణ లాంటి దీర్ఘకాలికంగా ప్రభుత్వం పెండింగ్లో పెట్టిన ఉద్యోగులకు రావాల్సిన న్యాయమైన డిమాండ్ల సాధన కొరకు మహా ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో జేఏసీ సెక్రటరీ జనరల్ రాజశేఖర్ రావు అడిషనల్ సెక్రటరీ జనరల్ గార్లు సత్యనారాయణ రెడ్డి శ్రీధర్ శర్మ శ్రీధర్ రావు జేఏసీ భాగస్వామ్య సంఘాల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సంఘ బాధ్యులు ప్రాథమిక సభ్యులు జిల్లాలోని అన్ని రకాల డిపార్ట్మెంట్ల ఉద్యోగులు పాల్గొని మహా ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# టీజీఈజేఏసీ రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు

# ఇందిరా పార్క్ వద్ద భారీ ధర్నా

**హైదరాబాద్ భవిష్యత్ ప్రజాపాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు. 27:** సుమారు 10000 మంది ఉద్యోగుల భాగస్వామ్యంతో ఘన విజయం టీజీఈజేఏసీ రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలలో నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో భాగంగా, టీజీఈజేఏసీ **హైదరాబాద్ సిటీ చైర్మన్ కట్కూరి శ్రీకాంత్ హైదరాబాద్ జిల్లా చైర్మన్ శ్రీ విక్రమ్, రంగారెడ్డి జిల్లా చైర్మన్ వూటు యశ్వంత్** నాయకత్వం వహించారు. అలాగే **హైదరాబాద్ సిటీ కన్వీనర్ శ్రీ గండూరి వెంకటేష్ హైదరాబాద్ జిల్లా కన్వీనర్ శ్రీ కృష్ణ యాదవ్** రంగారెడ్డి జిల్లా కన్వీనర్ రామారావులి కార్యక్రమ నిర్వహణలో కీలక పాత్ర పోషించారు. హైదరాబాద్ సిటీ, హైదరాబాద్ జిల్లా రంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద నిర్వహించిన భారీ ధర్నా కార్యక్రమం ఘనవిజయం సాధించింది. ఈ ధర్నా కార్యక్రమానికి **ముఖ్య అతిథిగా మారం జగదీశ్వర్, చైర్మన్ హాజరయ్యారు. అలాగే లిఎలూరి శ్రీనివాస్ రావు, జనరల్ సెక్రటరీ** డా. ఎస్.ఎం. హుస్సైనీ (ముజీబ్), టీఎన్జీవోస్ జనరల్ సెక్రటరీ బి. శ్యామ్, టీజీఓ జనరల్ సెక్రటరీ పాల్గొని ఉద్యోగుల సమస్యలు,డిమాండ్లపై ప్రసంగించారు.

ఈ కార్యక్రమానికి టీజీఈజేఏసీ

ఈ సందర్భంగా టీజీఈజేఏసీ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

**ధర్నా ప్రధాన డిమాండ్లు:**

2వ పీఆర్సీని వెంటనే అమలు చేయాలి

ప్రభుత్వ ఉద్యోగులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న పీఆర్సీని ఎటువంటి జాప్యం లేకుండా వెంటనే అమలు చేయాలనిలిలి డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న 6 డీఏలను వెంటనే విడుదల చేయాలి ప్రభుత్వ ఉద్యోగులకు రావలసిన **ఆరు డియర్‌నెస్ అలవెన్స్‌లు పెండింగ్‌లో ఉన్నాయని** వాటిని వెంటనే విడుదల చేసి ఉద్యోగుల ఆర్థిక ఇబ్బందులను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.సీపీఎస్‌ను రద్దు చేసి **పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి**

సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి, ప్రభుత్వ ఉద్యోగులకు సామాజిక మరియు ఆర్థిక భద్రత కల్పించే విధంగా పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలనిలి డిమాండ్ చేశారు.

పెండింగ్‌లో ఉన్న **రూ.10,000 కోట్ల బిల్లులను వెంటనే విడుదల చేయాలి. ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉన్న లిరూ.10,000 కోట్ల బిల్లులను తక్షణమే విడుదల చేసి, బకాయిలను సంబంధిత వారికి చెల్లించాలని** టీజీఈజేఏసీ నాయకులు డిమాండ్ చేశారు.

హెల్త్ కార్డు పథకాన్ని సక్రమంగా అమలు చేయాలి

ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు వారి కుటుంబ సభ్యులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా నగదు రహిత వైద్య సేవలు అందే విధంగా **హెల్త్ కార్డు పథకాన్ని పూర్తిస్థాయిలో, సక్రమంగా అమలు చేయాలని** డిమాండ్ చేశారు.

హెడ్ ఆఫ్ డిపార్ట్‌మెంట్స్ ఉద్యోగులకు 12.5 శాతం కోటాను అమలు చేయాలి. హెడ్ ఆఫ్ డిపార్ట్‌మెంట్స్ కార్యాలయాలలో పనిచేస్తున్న అర్హులైన ఉద్యోగులకు తెలంగాణ సచివాలయంలో అపాయింట్‌మెంట్ బై ట్రాన్స్‌ఫర్ ద్వారా 12.5 శాతం కోటాను వెంటనే అమలు చేసి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ భారీ ధర్నా కార్యక్రమంలో **శ్రీ కె. వెంకటేశ్వర్లు, శ్రీ సత్యనారాయణ గౌడ్, శ్రీమతి ఉమాదేవి, శ్రీ చంద్రశేఖర్, శ్రీ నాగిరెడ్డి, శ్రీ అమరేందర్, శ్రీమతి వరలక్ష్మి, శ్రీ మహేష్ గౌడ్, శ్రీ పి.ఎల్. నరసింహస్వామి, శ్రీ బి. అవినాష్, శ్రీమతి లక్ష్మి** తదితర నాయకులు పాల్గొని తమ సంఘీభావాన్ని తెలియజేశారు. సుమారు 10,000 మంది ప్రభుత్వ ఉద్యోగులుఈ ధర్నా కార్యక్రమంలో భారీ సంఖ్యలో పాల్గొని, కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా విజయవంతం చేశారు. ధర్నాకు హాజరైన ఉద్యోగులందరికీ టీజీఈజేఏసీ నాయకత్వం హృదయపూర్వక అభినందనలు ధన్యవాదాలు తెలియజేసింది.

**ఉద్యోగుల ఐక్యతే మన బలం - హక్కుల సాధన కోసం పోరాటం కొనసాగుతుంది!**

ప్రధాన నినాదాలు

**2వ పీఆర్సీ - వెంటనే అమలు చేయాలి!**

**పెండింగ్‌లో ఉన్న 6 డీఏలు - వెంటనే విడుదల చేయాలి!**

**సీపీఎస్ రద్దు చేయాలి - పాత పెన్షన్ విధానం అమలు చేయాలి!**

**రూ.10,000 కోట్ల పెండింగ్ బిల్లులు - వెంటనే విడుదల చేయాలి!**

**హెల్త్ కార్డులను సక్రమంగా అమలు చేయాలి!**

**హెడ్ ఆఫ్ డిపార్ట్‌మెంట్స్ ఉద్యోగులకు 12.5 శాతం కోటాను వెంటనే అమలు చేయాలి!**

# అభివృద్ధి అంటే రోడ్లు, భవనాలే కాదు..

## ప్రజలకు అవసరమైన సేవలు అందుబాటులోకి రావడమే నిజమైన అభివృద్ధి

**● అజ్మాపురంలో నూతన పెట్రోల్ బంకు ప్రారంభం.. మొదటి విడత పెట్రోల్ సర్వీస్ ప్రారంభించిన జనసేన సీనియర్ నాయకులు కొర్ర చందు నాయక్**




**రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం భవిష్యత్ ప్రజాపాలన :** పీఏ పల్లి మండలం గ్రామీణ ప్రాంతాల్లో కొత్త వ్యాపార సంస్థలు ఏర్పాటై ప్రజలకు అవసరమైన సేవలు అందుబాటులోకి రావడంతో పాటు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభించడం అభివృద్ధికి సంకేతమని జనసేన పార్టీ సీనియర్ నాయకులు కొర్ర చందు నాయక్ అన్నారు. పీఏ పల్లి మండలం అజ్మాపురం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన పెట్రోల్ బంకును ఆయన ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. అనంతరం మొదటి విడత పెట్రోల్ సర్వీస్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కొర్ర చందు నాయక్ మాట్లాడుతూ.. "ఒక గ్రామంలో వెలిగే ప్రతి కొత్త వ్యాపార దీపం.. ఆ ప్రాంత అభివృద్ధికి వెలుగునిస్తుంది. ప్రజలకు సేవ అందించే ప్రతి సంస్థ గ్రామీణ ప్రగతిలో ఒక కొత్త అధ్యాయానికి నాంది పలుకుతుంది" అని అన్నారు. అజ్మాపురం గ్రామంలో నూతన పెట్రోల్ బంకు ఏర్పాటు కావడం స్థానిక ప్రజలకు, చుట్టుపక్కల గ్రామాల వాహనదారులకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని తెలిపారు. నాణ్యమైన ఇంధనాన్ని, మెరుగైన సేవలను అందిస్తూ ప్రజల విశ్వాసాన్ని పొందాలని బంకు నిర్వాహకులకు సూచించారు. తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ వస్కుల కృష్ణయ్య, ఆయన తనయుడు రాజ్ కుమార్ నూతన పెట్రోల్ బంకును ఏర్పాటు చేసి ప్రారంభించుకోవడం అభినందనీయ మన్నారు. "కష్టపడే చేతులను ప్రోత్సహిస్తేనే బలమైన సమాజం నిర్మాణమవుతుంది. బడుగు బలహీన వర్గాల నుంచి ఎదుగుతున్న నాయకులు వ్యాపార రంగంలో ముందుకు రావడం యువతకు స్ఫూర్తిదాయకం" అని పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాలకు చెందిన నాయకులు, యువత స్వయం ఉపాధి, వ్యాపార రంగాల్లో రాణించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన ప్రజలను కోరారు. ఒకరి ఎదుగుదల మరో పది మందికి మార్గం చూపేలా ఉండాలని, స్థానికంగా ఏర్పడే వ్యాపార సంస్థలు ప్రజలకు సేవ చేయడంతో పాటు మరింత మందికి ఉపాధి కల్పించే దిశగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. "వ్యాపారం అంటే కేవలం లాభం కాదు.. ప్రజల అవసరాన్ని గుర్తించి నాణ్యమైన సేవ అందించడం కూడా ఒక సామాజిక బాధ్యత. ప్రజల నమ్మకమే ఏ సంస్థకైనా అసలైన పెట్టుబడి" అని కొర్ర చందు నాయక్ అన్నారు. నూతన పెట్రోల్ బంకు నిర్వాహకులకు ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. సంస్థ విజయవంతంగా కొనసాగుతూ అజ్మాపురం, పరిసర గ్రామాలప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని ఆకాంక్షించారు.

**ఘనంగా పాల్గొన్న నాయకులు**

ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కొత్తకోళ్ల నరేష్, కాటేపాక నవీన్, నల్లవెల్లి శ్రీను, జటావత్ మోహన్ (మాజీ సర్పంచ్)తో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, బంకు నిర్వాహకులు, స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. నూతన పెట్రోల్ బంకు ప్రారంభంతో అజ్మాపురం గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల వాహనదారులకు ఇంధన సేవలు మరింత చేరువయ్యాయని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

# తెల్కపల్లి సిద్దార్థ విద్యాలయం

## ప్రైమరీ పాఠశాలలో ఘనంగా రక్షాబంధన్





**తెలకపల్లి: భవిష్యత్ ప్రజా పాలన జర్నలిస్ట్ రఘు సాగర్:** 'మండల కేంద్రంలోని వివిధ పాఠశాలల్లో రక్షాబంధన్ కార్యక్రమం గురువారం నిర్వహించారు. మరి కొంతమంది విద్యార్థులు పట్టణంలో తిరుగుతూ ప్రజలకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. మండల కేంద్రంలోని సిద్ధార్థ మోడల్ స్కూల్ లో విద్యార్థులు రక్షాబంధన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రాఖీలు ఒకరికి ఒకరు కట్టుకొని నేను నీకు రక్ష నీవు నా రక్ష మన అందరం కలిసి దేశానికి రక్ష అంటూ నినదీస్తూ రాఖీలు కట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు ఉపాధ్యాయ బృందం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం శ్రీనివాస్ గౌడ్, పాఠశాల డైరెక్టర్ ఎం సువర్ణ,పాఠశాల ప్రిన్సిపల్ ఎం శివప్రసాద్ ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నాగారం గ్రామంలో ఎస్ఐఆర్ కార్యక్రమం విజయవంతం



**నాగారం:** ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించడమే లక్ష్యంగా నాగారం గ్రామంలో ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ గౌరవ గొరిగే ఉప్పలమ్మ బిక్షపతి గారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గౌరవ ఎమ్మార్వో అండాలు మేడం గారు, ఎంపీడీవో శివశంకర్ రెడ్డి గారు హాజరై కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఓటు నమోదు కానివారు,అలాగే తల్లిదండ్రులు, బంధువుల పేర్లు ఓటరు జాబితాలో సక్రమంగా నమోదు కాని వారికి నోటీసులు అందజేశారు. అనంతరం 20 మంది దరఖాస్తుదారుల ఫారాలను తగిన ఆధారాలను పరిశీలించి స్వీకరించి, వారికి ఓటు హక్కు కల్పించే దిశగా దరఖాస్తు ప్రక్రియను పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మధు గారు, గ్రామ పెద్దలు గొరిగే అనిల్,సానికే రాములు సానికే బీరయ్య, బొట్ల ప్రశాంత్, ఉపేందర్, కందుల కర్ణాకర్, అక్షిత్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమానికి సంపూర్ణ సహకారం అందించి విజయవంతం చేశారు. "అర్హత ఉన్న ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండాలి.. ఎవరి ఓటు హక్కు కోల్పోకూడదు" అనే లక్ష్యంతో నాగారం గ్రామపంచాయతీ ప్రజలతో కలిసి ముందుకు సాగుతోంది.

# బంజారా సంస్కృతి-సంప్రదాయాలను రాబోయే తరాలకు అందించాలి

**● తీజ్ నిమజ్జన వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర జనసేన పార్టీ వీర మహిళ అధ్యక్షురాలు పుష్ప భాయి**

**మహేశ్వరం భవిష్యత్ ప్రజాపాలన, రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం:** కడ్తాల్ మండలం మైసిగండి గ్రామంలో బంజారా జాతి తరతరాలుగా ఆచరిస్తూ వస్తున్న సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలను పరిరక్షించి రాబోయే తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలంగాణ రాష్ట్ర జనసేన పార్టీ వీర మహిళ అధ్యక్షురాలు పుష్ప భాయి అన్నారు. బంజారా సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే తీజ్ పండుగ నిమజ్జన కార్యక్రమంలో ఆమె కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పుష్ప భాయి మాట్లాడుతూ.. "బంజారా సంస్కృతి మన పూర్వీకులు మనకు అందించిన అమూల్యమైన వారసత్వం. తరాలు మారినా మన సంప్రదాయాలు మారకూడదు.. కాలం మారినా మన సంస్కృతి కనుమరుగుకాకూడదు. మన మూలాలను మనం కాపాడుకుంటేనే రాబోయే తరాలకు మన అస్తిత్వాన్ని గర్వంగా అందించగలం" అని అన్నారు. తీజ్ పండుగ కేవలం ఒక వేడుక మాత్రమే కాదని, బంజారా సమాజ జీవన విధానం, ఆచారాలు, కుటుంబ అనుబంధాలు, మహిళల పాత్ర, ప్రకృతితో ఉన్న అనుబంధం, సమాజ ఐక్యతను ప్రతిబింబించే గొప్ప సాంస్కృతిక పండుగ అని తెలిపారు."తీజ్‌లో మొలిచే ప్రతి పచ్చని మొక్కలో బంజారా ఆడబిడ్డల ఆశలు కనిపిస్తాయి.. నిమజ్జనంలో కనిపించే ప్రతి అడుగులో మన పూర్వీకుల జ్ఞాపకాలు ప్రతిధ్వనిస్తాయి. తీజ్ నిమజ్జనం పండుగకు ముగింపు కాదు.. మన సంస్కృతిని మరో తరానికి అందించే పవిత్రమైన సందర్భం" అని పుష్ప భాయి పేర్కొన్నారు. బంజారా మహిళలు తీజ్ పండుగలో భక్తిశ్రద్ధలతో పాల్గొని తమ సంప్రదాయాలను కొనసాగించడం అభినందనీయమన్నారు. చిన్నారులు, యువతకు బంజారా సంస్కృతి గొప్పతనాన్ని తెలియజేసి వారిని కూడా సంప్రదాయ కార్యక్రమాల్లో భాగస్వాములనుచేయాలని సూచించారు. "ప్రపంచం ఎంత ఆధునికమైనా.. మన మూలాలే మన బలం. సంస్కృతి ఉన్న చోటే సమాజానికి ప్రత్యేక గుర్తింపు ఉంటుంది. మన పిల్లలకు ఆస్తులు ఇవ్వడం కంటే ముందుగా మన సంస్కృతిని వారసత్వంగా అందిద్దాం" అని పుష్ప భాయి పిలుపునిచ్చారు. బంజారా జాతి సంస్కృతి, సంప్రదాయాలు ప్రపంచ దేశాలకు సైతం భారతదేశ గిరిజన వారసత్వపు గొప్పతనాన్ని చాటిచెప్పే విధంగా ఉన్నాయని ఆమె అన్నారు.పాటలు, నృత్యాలు, సంప్రదాయ దుస్తులు, ఆభరణాలు, ఆచారాలు బంజారా జీవన విధానానికి ప్రతిబింబాలని తెలిపారు. తీజ్ నిమజ్జన కార్యక్రమంలో మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ ఉత్సాహంగా పాల్గొన్నారు. కుటుంబ సభ్యులతో కలిసి పెద్ద సంఖ్యలో బంజారా ప్రజలు పాల్గొని నిమజ్జన వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాబోయే తరాల్లోనూ తీజ్ పండుగ వైభవం ఇలాగే కొనసాగాలని, బంజారా సంస్కృతి, సంప్రదాయాలు ప్రపంచవ్యాప్తంగా మరింత గుర్తింపు పొందాలని పుష్ప భాయి ఆకాంక్షించారు. "మన సంస్కృతిని మనమే కాపాడుకుందాం.. మన సంప్రదాయాలను మనమే కొనసాగిద్దాం.. బంజారా అస్తిత్వాన్ని ప్రపంచ వేదికపై గర్వంగా నిలబెడదాం" అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో పుష్ప భాయి కుటుంబ సభ్యులతో పాటు బంజారా పెద్దలు, మహిళలు, యువత, చిన్నారులు, స్థానిక నాయకులు,ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.







## అంబేద్కర్ అభయ హస్తం పథకాన్ని అమలు పరచక పోతే

### కాంగ్రెస్ నాయకులను గ్రామాల్లో తిరుగనివ్వం బొంకూరి సురేందర్ సన్ని, కందెల వెంకటేశ్వర్లు






**హైదరాబాద్ భవిష్యత్ ప్రజాపాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 27:** అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల భారీ భహిరంగ సభలో తెలంగాణలోని దళిత,గిరిజన,ఆదివాసి ప్రజలను అభివృద్ధి చేస్తామని అంబేద్కర్ అభయ హస్తం పేరుతో ప్రతి ఎస్సీ,ఎస్టీ కుటుంబానికి 12లక్షల రూపాలను అందిస్తామని మూడు ఎస్సీ కార్పొరేషన్ లను అందిస్తామని, ఎస్టీలకు మూడు కార్పొరేషన్ లను ఏర్పాటు చేస్తామని 12అంశాలతో కూడిన వాగ్దానలను 2023న ఇదే రోజున చేవెళ్లలోని కెవిఆర్ గ్రౌండ్‌లో మల్లీ కార్జున కర్గే, రేవంత్ రెడ్డి, దామోదర రాజ నర్సింహ, మల్లు బట్టి విక్రమార్క, సంపత్ కుమార్, బెల్లయ్య నాయక్, నాగరి గారి ప్రితం గార్లు ప్రకటించడం జరిగింది. ప్రభుత్వం ఏర్పడిన మొదటి మంత్రి వర్గ సమావేశంలోనే అమలు పరుస్తామని గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను ఇచ్చి నేటికీ మూడు సంవత్సరం లు అవుతున్నప్పటికి హామీలను అమలు పరిచడంలో నిర్లక్ష్యం వహిస్తున్న తీరుకు నిరసనగా ఈ రోజు ఇదే గ్రౌండ్‌లో చాయ్ పే చర్చ కార్యక్రమాన్ని దళిత, గిరిజన,ఆదివాసి జె.ఎ.సి అద్వర్యంలో నిర్వహించడం జరిగినది. కార్యక్రమంలో మొదటగా చేవెళ్ల చౌరస్తాలోని పూలే,అంబేద్కర్, గార్ల విగ్రహాలకు పూల మాలలతో నివాళులు అర్పించి అంబేద్కర్ అంబేద్కర్ గారి విగ్రహానికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం ఎరుకల నాంచారమ్మను సోది అడగడం జరిగింది ఇరుకుల నాంచారమ్మ సోది చెబుతూ అన్నగారిన కులాలు ఏకమైతే తప్ప ఏ పార్టీ కూడా బడుగు బలహీన వర్గాలకు దళిత గిరిజలకి మేలు చేయదు అంబేద్కర్ అభయ హస్యం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలుచే ఏది కనుక రానున్న ఎలక్షన్లలో కాంగ్రెస్ పార్టీకి గెలవడం కష్టంగా ఉంటుందని భవిష్యవాణి చెప్పడం జరిగింది.బొంకూరి సురేందర్ సన్ని, కండెల వెంకటేస్వర్లు, బొంగు వెంకటేష్ గౌడ్, కండెల పెద్ద వేంకటేష్, మద్దెల భవాని, కళ్లేపల్లి రవి, వనం గంగయ్య, మిట్టపెల్లి రాధిక, వనం పుల్లయ్య, మిక్కిలి సుంకయ్య, జగన్నాధం మహేష్, జగన్నాధం శేఖర్, మ్యారడి అంజయ్య వనం కావేరి వనం లలిత. వనం పద్మ, మద్దెల ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## చెట్లను సోదరుల్లా భావించి.. రాఖీలు కట్టిన విద్యార్థులు



**నాగర్‌కర్నూల్: భవిష్యత్ ప్రజా పాలన జర్నలిస్ట్ రఘు సాగర్ :** రాఖీ పండుగను పురస్కరించుకొని నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో అధ్యాపకులు, విద్యార్థులు వినూత్న కార్యక్రమం నిర్వహించారు. నేషనల్ గ్రీన్ క్రాప్స్ మరియు కళాశాల ఎకోక్లబ్ మరియు డిపార్ట్మెంట్ శీట బొటనీ ఆధ్వర్యంలో ప్రకృతిని పరిరక్షించాలనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేలా కళాశాల ఆవరణలోని చెట్లకు రాఖీలు కట్టి వాటి సంరక్షణ బాధ్యతలను విద్యార్థులకు అప్పగించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మదన్ మాట్లాడుతూ.. ప్రస్తుతమే కాకుండా భవిష్యత్తు కూడా ప్రకృతి పైనేఆధారపడి ఉందన్నారు. ప్రకృతిని కాపాడితే అది మనల్ని కాపాడుతుందని పేర్కొన్నారు. అన్నాచెల్లెళ్లు ఒకరినొకరు రక్షించుకునే ప్రతిజ్ఞతో రాఖీ కట్టుకున్నట్లే, చెట్లకు రాఖీలు కట్టి వాటిని సంరక్షించాలనే సంకల్పం తీసుకోవడం మంచి సందేశాన్ని ఇస్తుందని తెలిపారు. విద్యార్థులు ఒక్కొక్కరు చెట్లను దత్తత తీసుకొని వాటి సంరక్షణ బాధ్యతలు చేపట్టాలని ఆయన పిలుపునిచ్చారు.ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన, బాధ్యతను పెంపొందించేందుకు ఎంతో దోహదపడ తాయని అన్నారు. కార్యక్రమంలో ఏఓ మహ్మద్ ఇర్ఫాన్ అధ్యాపకులు అంజయ్య, వనిత, ఉమాదేవి, కోదండరాములు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బీఎస్ మక్తా వెల్ఫేర్ కమిటీ ఆధ్వర్యంలో

### హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ ఎండీ అశోక్‌రెడ్డిని కలిసిన ప్రతినిధులు



**హైదరాబాద్, ఆగస్టు 27(భవిష్యత్ ప్రజాపాలన):** బీఎస్ మక్తా వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కమిటీ ఆధ్వర్యంలో కమిటీ ప్రతినిధులు హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ ఎండీ అశోక్‌రెడ్డి, ఐఏఎస్‌ను కలిసి బీఎస్ మక్తా ప్రాంతానికి సంబంధించిన డ్రైనేజీ, మంచినీటి సమస్యల పరిష్కారంపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మక్తా ప్రాంతంలో నెలకొన్న మంచినీటి సరఫరా, డ్రైనేజీ సమస్యలను ఎండీ అశోక్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, ప్రజలకు ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. సమస్యలను పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చినట్లు కమిటీ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఎస్ మక్తా వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కమిటీ జనరల్ సెక్రటరీ తలారి శ్రీనివాసరావుతో పాటు సరుగు రమేష్, ఆరుట్ల శ్రీనివాస్, గంగాల జ్ఞానేశ్వర్, కోమటి సురేష్, ఎస్.లక్ష్మణ్,మంద జితేందర్,ఎం. నర్సింగ్‌రావు, నరేష్ చారి తదితరులు పాల్గొన్నారు.

# టీజీఈజేఏసీ రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు ఇందిరా పార్క్ వద్ద భారీ ధర్నా




- **సుమారు 10000 మంది ఉద్యోగుల భాగస్వామ్యంతో ఘన విజయం**
- **టీజీఈజేఏసీ రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలలో నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో భాగంగా, టీజీఈజేఏసీ**

**హైదరాబాద్ సిటీ చైర్మన్ శ్రీ కట్కూరి శ్రీకాంత్, హైదరాబాద్ జిల్లా చైర్మన్ శ్రీ విక్రమ్, రంగారెడ్డి జిల్లా చైర్మన్ శ్రీ పూటు యశ్వంత్** నాయకత్వం వహించారు.అలాగే **హైదరాబాద్ సిటీ కన్వీనర్ శ్రీ గండూరి వెంకటేష్, హైదరాబాద్ జిల్లా కన్వీనర్ శ్రీ కృష్ణ యాదవ్, రంగారెడ్డి జిల్లా కన్వీనర్ శ్రీ రామారావు** కార్యక్రమ నిర్వహణలో కీలక పాత్ర పోషించారు. హైదరాబాద్ సిటీ, హైదరాబాద్ జిల్లా మరియు రంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద నిర్వహించిన భారీ ధర్నా కార్యక్రమం ఘనవిజయం సాధించింది. ఈ ధర్నా కార్యక్రమానికి **ముఖ్య అతిథిగా శ్రీ మారం జగదీశ్వర్, చైర్మన్ హాజరయ్యారు. అలాగే శ్రీ ఎలూరి శ్రీనివాస్ రావు, జనరల్ సెక్రటరీ, డా. ఎస్.ఎం. హుస్సేనీ (ముజీబ్), టీఎన్జీవోస్ జనరల్ సెక్రటరీ,** శ్రీ బి. శ్యామ్, టీజీఓ జనరల్ సెక్రటరీ పాల్గొని ఉద్యోగుల సమస్యలు, డిమాండ్లపై ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి టీజీఈజేఏసీ, ఈ సందర్భంగా టీజీఈజేఏసీ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

**ధర్నా ప్రధాన డిమాండ్లు:**

1. 2వ పీఆర్సీని వెంటనే అమలు చేయాలి

ప్రభుత్వ ఉద్యోగులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న **2వ పీఆర్సీని ఎటువంటి జాప్యం లేకుండా వెంటనే అమలు చేయాలని** డిమాండ్ చేశారు.

2. పెండింగ్‌లో ఉన్న 6 డీఏలను వెంటనే విడుదల చేయాలి

ప్రభుత్వ ఉద్యోగులకు రావలసిన **ఆరు డియర్‌నెస్ అలవెన్స్‌లు పెండింగ్‌లో ఉన్నాయని,** వాటిని వెంటనే విడుదల చేసి ఉద్యోగుల ఆర్థిక ఇబ్బందులను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

3. సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి, ప్రభుత్వ ఉద్యోగులకు సామాజిక మరియు ఆర్థిక భద్రత కల్పించే విధంగా పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.

4. పెండింగ్‌లో ఉన్న రూ.10,000 కోట్ల బిల్లులను వెంటనే విడుదల చేయాలి

ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉన్న **రూ.10,000 కోట్ల బిల్లులను తక్షణమే విడుదల చేసి, బకాయిలను సంబంధిత వారికి చెల్లించాలని** టీజీఈజేఏసీ నాయకులు డిమాండ్ చేశారు.

5. హెల్త్ కార్డు పథకాన్ని సక్రమంగా అమలు చేయాలి

ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు మరియు వారి కుటుంబ సభ్యులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా నగదు రహిత వైద్య సేవలు అందే విధంగా **హెల్త్ కార్డు పథకాన్ని పూర్తిస్థాయిలో, సక్రమంగా అమలు చేయాలని** డిమాండ్ చేశారు.

6. హెడ్ ఆఫ్ డిపార్ట్‌మెంట్స్ ఉద్యోగులకు 12.5% కోటాను అమలు చేయాలి

హెడ్ ఆఫ్ డిపార్ట్‌మెంట్స్ కార్యాలయాలలో పనిచేస్తున్న అర్హులైన ఉద్యోగులకు తెలంగాణ సచివాలయంలో **అపాయింట్‌మెంట్ బై ట్రాన్స్‌ఫర్ ద్వారా 12.5% కోటాను వెంటనే అమలు చేసి న్యాయం చేయాలని** డిమాండ్ చేశారు. ఈ భారీ ధర్నా కార్యక్రమంలో **శ్రీ కె. వెంకటేశ్వర్లు, శ్రీ సత్యనారాయణ గౌడ్, శ్రీమతి ఉమాదేవి, శ్రీ చంద్రశేఖర్, శ్రీ నాగిరెడ్డి, శ్రీ అమరేందర్, శ్రీమతి వరలక్ష్మి,** శ్రీ మహేష్ గౌడ్, శ్రీ పి.ఎల్. నరసింహస్వామి, శ్రీ బి. అవినాష్, శ్రీమతి లక్ష్మిలి తదితర నాయకులు పాల్గొని తమ సంఘీభావాన్ని తెలియజేశారు. సుమారు **10,000 మంది ప్రభుత్వ ఉద్యోగులు** ఈ ధర్నా కార్యక్రమంలో భారీ సంఖ్యలో పాల్గొని, కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా విజయవంతం చేశారు. ధర్నాకు హాజరైన ఉద్యోగులందరికీ టీజీఈజేఏసీ నాయకత్వం హృదయపూర్వక అభినందనలు మరియు ధన్యవాదాలు తెలియజేసింది.

**ఉద్యోగుల ఐక్యతే మన బలం - హక్కుల సాధన కోసం పోరాటం కొనసాగుతుంది!**

**ప్రధాన నినాదాలు**

**2వ పీఆర్సీ - వెంటనే అమలు చేయాలి!**
**పెండింగ్‌లో ఉన్న 6 డీఏలు - వెంటనే విడుదల చేయాలి!**
**సీపీఎస్ రద్దు చేయాలి- పాత పెన్షన్ విధానం అమలు చేయాలి!**
**రూ.10,000 కోట్ల పెండింగ్ బిల్లులు - వెంటనే విడుదల చేయాలి!**
**హెల్త్ కార్డులను సక్రమంగా అమలు చేయాలి!**
**హెడ్ ఆఫ్ డిపార్ట్‌మెంట్స్ ఉద్యోగులకు 12.5% కోటాను వెంటనే అమలు చేయాలి!**
**టీజీఈజేఏసీ వర్ధిల్లాలి!**
**ఉద్యోగుల ఐక్యత వర్ధిల్లాలి!**
**జై తెలంగాణ!**
**టీజీఈజేఏసీ - హైదరాబాద్ సిటీ, హైదరాబాద్ జిల్లా & రంగారెడ్డి జిల్లా.**









# బొగ్గు మైనింగ్‌లో కలిసి నడుద్దాం





- **కర్ణాటక జెన్కో క్యాప్టివ్ బొగ్గు గనులలో జాయింట్ వెంచరుగా పనిచేయడానికి సింగరేణి సిద్ధం**
- **కర్ణాటక ఇంధన మంత్రికి ప్రతిపాదించిన తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

**హైదరాబాద్ భవిష్యత్ ప్రజాపాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ ఆగస్టు 27 :** సానుకూలంగా స్పందించిన కర్ణాటక రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి శ్రీ కె.జె. జార్జ్ తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క బెంగళూరు పర్యటనలో భాగంగా కర్ణాటక ఇంధన శాఖ మంత్రి కె.జె. జార్జ్‌తో గురువారం సమావేశం అయ్యారు . రెండు రాష్ట్రాల మధ్య ఇంధన రంగ పురోగతి, బొగ్గు సరఫరా, బొగ్గు కొనుగోళ్ళ చెల్లింపులు, సాంకేతికత మార్పిడిపై ఈ భేటీలో విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశంలో కర్ణాటక అడిషనల్ చీఫ్ సెక్రెటరీ గౌరవ్ గుప్తా, సింగరేణి సంస్థ ఛైర్మన్ ఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి, కెపిసిఎల్ ఎం.డి రాజేంద్ర చోళన్, కెపిసిఎల్ ఫైనాన్స్ డైరెక్టర్ నాగరాజు, సింగరేణి సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూవ్ మెంట్) బి. వెంకన్న, జిఎం శ్రీనివాస్ ఇతర అధికారులు పాల్గొన్నారు. పెరుగుతున్న విద్యుత్తు డిమాండు కు అనుగుణంగా తగినంత బొగ్గును అందించడం కోసం సింగరేణి సంస్థ మరియు కర్ణాటక పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ సంస్థలు ఒక జాయింట్ వెంచర్ (సంయుక్త భాగస్వామ్యం)గా కలిసి పని చేద్దామని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కర్ణాటక రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి శ్రీ కె. జె. జార్జ్ కు ప్రతిపాదన చేశారు. పెరుగుతున్న కర్ణాటక విద్యుత్ అవసరాల నేపథ్యంలో కర్ణాటక పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ ఛత్తీస్ గఢ్, ఒడిషా రాష్ట్రాల్లో చేపట్టిన క్యాప్టివ్ కోల్ బ్లాక్‌లలో బొగ్గు తవ్వకంలో అనుభవం కలిగిన సింగరేణి సంస్థతో ఆ బ్లాకుల్లో మైనింగ్ జరపడానికి ఒక జాయింట్ వెంచర్ కంపెనీగా ఏర్పడి కలిసి ముందుకుపోతే బాగుంటుందని డిప్యూటీ సీఎం ప్రతిపాదించారు. సింగరేణి సంస్థకు బొగ్గు మైనింగ్ లో దాదాపు 137 సంవత్సరాల అనుభవం ఉందని కనుక కర్ణాటక పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ సంస్థ చేపట్టిన బొగ్గు బ్లాక్ లలో మైనింగ్ జరపగలదని, అలాగే కర్ణాటక రాష్ట్రానికి విద్యుత్ రంగంలో ఉన్న అపార అనుభవాన్ని సింగరేణి సంస్థ కూడా తాను చేపట్టబోయే పవర్ ప్లాంట్‌ల నిర్వహణలో వినియోగించుకోవచ్చని, ఈ విధంగా ఇరు రాష్ట్రాల ప్రభుత్వ సంస్థల పరస్పర సహకారంతో అభివృద్ధి విస్తరణ లక్ష్యంగా ఒక జాయింట్ వెంచర్ సంస్థగా సింగరేణి కె.పి.సి.ఎల్ కలిపి ఏర్పడే అవకాశం పై అధ్యయనం చేయాలని సూచించారు. దీనిపై కర్ణాటక రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి కె. జె. జార్జ్ సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా సింగరేణి సంస్థ కర్ణాటక రాష్ట్రానికి సరఫరా చేస్తున్న బొగ్గు పై కూడా చర్చించారు. కర్ణాటకలో పారిశ్రామిక ప్రగతి కారణంగా విద్యుత్‌కు విపరీతమైన డిమాండ్ పెరుగుతోందని, థర్మల్ పవర్ ప్రాజెక్టుల నిర్వహణకు తెలంగాణ నుంచి బొగ్గును నిరంతరం సరఫరా చేయాలని కర్ణాటక మంత్రి కె.జె. జార్జ్ కోరారు. ఇందుకు తెలంగాణ డిప్యూటీ సీఎం సానుకూలంగా స్పందించారు. కేంద్ర బొగ్గు గనుల మంత్రిత్వ శాఖ కేటాయింపుల మేరకు బొగ్గు సరఫరా జరిగేలా చూస్తామన్నారు. కర్ణాటక రాష్ట్రానికి సింగరేణి సంస్థ ఏడాదికి బొగ్గు లింకేజీ ద్వారా 10.54 మిలియన్ టన్నుల బొగ్గును సరఫరా చేస్తోందన్నారు. సింగరేణి సంస్థ ప్రస్తుతం కర్ణాటకలోని ఎర్రమారుస్ థర్మల్ పవర్ ప్లాంట్ కు 5.24 మిలియన్ టన్నుల బొగ్గును పూర్తి లింకేజీ ద్వారా సరఫరా చేస్తుందని, పాక్షిక లింకేజీతో రాయచూరులోని థర్మల్ పవర్ ప్లాంట్ కు 3.01 మిలియన్ టన్నుల బొగ్గు, బళ్ళారి యూనిట్-3 థర్మల్ ప్లాంట్ కు 2.29 మిలియన్ టన్నుల బొగ్గు సరఫరా చేస్తున్నామని వివరించారు. రోజుకు కనీసం 4 రేకుల ద్వారా బొగ్గు సరఫరా జరుగుతోందన్నారు.





## టీజీఈజేఏసీ రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు

# ఇందిరా పార్క్ వద్ద భారీ ధర్నా

**హైదరాబాద్ భవిష్యత్ ప్రజాపాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు. 27:** సుమారు 10000 మంది ఉద్యోగుల భాగస్వామ్యంతో ఘన విజయం టీజీఈజేఏసీ రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలలో నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో భాగంగా, టీజీఈజేఏసీ **హైదరాబాద్ సిటీ చైర్మన్ కట్కూరి శ్రీకాంత్ హైదరాబాద్ జిల్లా చైర్మన్ శ్రీ విక్రమ్, రంగారెడ్డి జిల్లా చైర్మన్ వూటు యశ్వంత్** నాయకత్వం వహించారు. అలాగే **హైదరాబాద్ సిటీ కన్వీనర్ శ్రీ గండూరి వెంకటేష్ హైదరాబాద్ జిల్లా కన్వీనర్ శ్రీ కృష్ణ యాదవ్** రంగారెడ్డి జిల్లా కన్వీనర్ రామారావులి కార్యక్రమ నిర్వహణలో కీలక పాత్ర పోషించారు. హైదరాబాద్ సిటీ, హైదరాబాద్ జిల్లా రంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద నిర్వహించిన భారీ ధర్నా కార్యక్రమం ఘనవిజయం సాధించింది. ఈ ధర్నా కార్యక్రమానికి **ముఖ్య అతిథిగా మారం జగదీశ్వర్, చైర్మన్ హాజరయ్యారు. అలాగే ఏలూరి శ్రీనివాస్ రావు, జనరల్ సెక్రటరీ** డా. ఎస్.ఎం. హుస్సైనీ (ముజీబ్), టీఎన్జీవోస్ జనరల్ సెక్రటరీ బి. శ్యామ్, టీజీఓ జనరల్ సెక్రటరీ పాల్గొని ఉద్యోగుల సమస్యలు,డిమాండ్లపై ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి టీజీఈజేఏసీ ఈ సందర్భంగా టీజీఈజేఏసీ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

**ధర్నా ప్రధాన డిమాండ్లు:**

2వ పీఆర్సీని వెంటనే అమలు చేయాలి

ప్రభుత్వ ఉద్యోగులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న పీఆర్సీని ఎటువంటి జాప్యం లేకుండా వెంటనే అమలు చేయాలనిలిలి డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న 6 డీఏలను వెంటనే విడుదల చేయాలి ప్రభుత్వ




ఉద్యోగులకు రావలసిన **ఆరు డియర్‌నెస్ అలవెన్స్‌లు పెండింగ్‌లో ఉన్నాయని** వాటిని వెంటనే విడుదల చేసి ఉద్యోగుల ఆర్థిక ఇబ్బందులను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.సీపీఎస్‌ను రద్దు చేసి **పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి**

సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి, ప్రభుత్వ ఉద్యోగులకు సామాజిక మరియు ఆర్థిక భద్రత కల్పించే విధంగా పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలనిలి డిమాండ్ చేశారు.

పెండింగ్‌లో ఉన్న **రూ.10,000 కోట్ల బిల్లులను వెంటనే విడుదల చేయాలి. ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉన్న లిరూ.10,000 కోట్ల బిల్లులను తక్షణమే విడుదల చేసి, బకాయిలను సంబంధిత వారికి చెల్లించాలని** టీజీఈజేఏసీ నాయకులు డిమాండ్ చేశారు.

హెల్త్ కార్డు పథకాన్ని సక్రమంగా అమలు చేయాలి

ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు వారి కుటుంబ సభ్యులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా నగదు రహిత వైద్య సేవలు అందే విధంగా **హెల్త్ కార్డు పథకాన్ని పూర్తిస్థాయిలో, సక్రమంగా అమలు చేయాలని** డిమాండ్ చేశారు.

హెడ్ ఆఫ్ డిపార్ట్‌మెంట్స్ ఉద్యోగులకు 12.5 శాతం కోటాను అమలు చేయాలి. హెడ్ ఆఫ్ డిపార్ట్‌మెంట్స్ కార్యాలయాలలో పనిచేస్తున్న అర్హులైన ఉద్యోగులకు తెలంగాణ సచివాలయంలో అపాయింట్‌మెంట్ బై ట్రాన్స్‌ఫర్ ద్వారా 12.5 శాతం కోటాను వెంటనే అమలు చేసి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ భారీ ధర్నా కార్యక్రమంలో **శ్రీ కె. వెంకటేశ్వర్లు, శ్రీ సత్యనారాయణ గౌడ్, శ్రీమతి ఉమాదేవి, శ్రీ చంద్రశేఖర్, శ్రీ నాగిరెడ్డి, శ్రీ అమరేందర్, శ్రీమతి వరలక్ష్మి, శ్రీ మహేష్ గౌడ్, శ్రీ పి.ఎల్. నరసింహస్వామి, శ్రీ బి. అవినాష్, శ్రీమతి లక్ష్మి** తదితర నాయకులు పాల్గొని తమ సంఘీభావాన్ని తెలియజేశారు. సుమారు 10,000 మంది ప్రభుత్వ ఉద్యోగులుఈ ధర్నా కార్యక్రమంలో భారీ సంఖ్యలో పాల్గొని, కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా విజయవంతం చేశారు. ధర్నాకు హాజరైన ఉద్యోగులందరికీ టీజీఈజేఏసీ నాయకత్వం హృదయపూర్వక అభినందనలు ధన్యవాదాలు తెలియజేసింది.

**ఉద్యోగుల ఐక్యతే మన బలం - హక్కుల సాధన కోసం పోరాటం కొనసాగుతుంది!**

ప్రధాన నినాదాలు

**2వ పీఆర్సీ - వెంటనే అమలు చేయాలి!**

**పెండింగ్‌లో ఉన్న 6 డీఏలు - వెంటనే విడుదల చేయాలి!**

**సీపీఎస్ రద్దు చేయాలి - పాత పెన్షన్ విధానం అమలు చేయాలి!**

**రూ.10,000 కోట్ల పెండింగ్ బిల్లులు - వెంటనే విడుదల చేయాలి!**

**హెల్త్ కార్డులను సక్రమంగా అమలు చేయాలి!**

**హెడ్ ఆఫ్ డిపార్ట్‌మెంట్స్ ఉద్యోగులకు 12.5 శాతం కోటాను వెంటనే అమలు చేయాలి!**

## రేషన్ బియ్యం కోసం పేదల అవస్థలు..

# స్పందించిన సామిడి గోపాల్‌రెడ్డి



- **24 గంటల్లో సమస్య పరిష్కరించాలని అధికారులకు విజ్ఞప్తి.. రేపటి నుంచి రేషన్ దుకాణాల్లో బియ్యం అందుబాటులోకి వస్తుందని వెల్లడి**

**మహేశ్వరం భవిష్యత్ ప్రజాపాలన, రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం పరిధిలోని:** ప్రశాంతిహిల్స్ డివిజన్ 58 పరిధిలోని రేషన్ దుకాణాల్లో గత నాలుగు రోజులుగా బియ్యం అందుబాటులో లేకపోవడంతో పేద, మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. రేషన్ బియ్యం కోసం దుకాణాల వద్దకు వెళ్లిన లబ్ధిదారులకు బియ్యం లేదని, మరికొన్ని దుకాణాల్లో డీలర్లు బియ్యం ఇవ్వడం లేదని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని స్థానిక ప్రజలు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యుడు సామిడి గోపాల్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ప్రజల సమస్యను తెలుసుకున్న సామిడి గోపాల్‌రెడ్డి వెంటనే స్పందించి రేషన్ దుకాణాలను సందర్శించారు. అక్కడి పరిస్థితులను స్వయంగా పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడి సమస్యకు గల కారణాలను తెలుసుకున్నారు. అనంతరం సంబంధిత జిల్లా సరఫరా అధికారి, సహాయ సరఫరా అధికారులతో ఫోన్‌లో మాట్లాడి రేషన్ బియ్యం సరఫరాలో ఏర్పడిన ఇబ్బందులను వివరించారు. పేదలకు ప్రభుత్వం అందించే రేషన్ బియ్యం విషయంలో ఎలాంటి జాప్యం జరగకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఈ సందర్భంగా సమస్యకు ప్రధాన కారణాలను పరిశీలించగా.. వివిధ జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు నగరానికి వచ్చి ప్రశాంతిహిల్స్ డివిజన్‌లో నివాసం ఉంటుండటంతో రేషన్ కార్డుల పరిధిలో బియ్యం డిమాండ్ పెరిగినట్లు గుర్తించారు. దీంతో కొన్ని రేషన్ దుకాణాల్లో బియ్యం నిల్వలు తగ్గిపోయి కొరత ఏర్పడినట్లు అధికారులు వివరించారు. అయితే కారణాలు ఏవైనా పేద ప్రజలు ఇబ్బందులు పడే పరిస్థితి ఉండకూడదని సామిడి గోపాల్‌రెడ్డి స్పష్టం చేశారు. 'రేషన్ బియ్యం పేద కుటుంబాలకు కేవలం ఆహారం మాత్రమే కాదు.. వారి కుటుంబ జీవనానికి ఎంతో అవసరమైన భరోసా. బియ్యం కోసం పేదలు రేషన్ దుకాణాల చుట్టూ తిరిగే పరిస్థితి రావడం బాధాకరం. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా 24 గంటల్లో సమస్యను పరిష్కరించి ప్రతి రేషన్ దుకాణంలో బియ్యం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి" అని అధికారులను కోరారు. ప్రజల సమస్యపై వెంటనే స్పందించి అధికారులతో మాట్లాడిన సామిడి గోపాల్‌రెడ్డికి స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. రేషన్ బియ్యం కోసం ప్రజలు ఇక ఇబ్బందులు పడాల్సిన అవసరం లేదని, అధికారులతో మాట్లాడిన నేపథ్యంలో రేపటి నుంచి రేషన్ దుకాణాల్లో బియ్యం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు సామిడి గోపాల్‌రెడ్డి తెలిపారు. పేదల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఆయన అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ సక్రమంగా అందేలా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలి. రేషన్ దుకాణాల్లో బియ్యం కొరత, డీలర్ల నుంచి ఎదురవుతున్న ఇబ్బందులపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని స్థానికులు కోరుతున్నారు. బియ్యం కోసం ఉదయం నుంచి రేషన్ దుకాణాల వద్ద వేచి ఉండే పరిస్థితి లేకుండా సరఫరా వ్యవస్థను మెరుగుపరచాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ముఖ్యంగా రోజువారీ కూలీలు, వృద్ధులు, మహిళలు రేషన్ కోసం పదేపదే దుకాణాల చుట్టూ తిరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సభ్యులు జెటవత్ రవినాయక్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి చరణ్ సామిడి, ప్రశాంతిహిల్స్ డివిజన్ యువజన అధ్యక్షుడు వరికుప్పల శివ, ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు అకిటి దీక్షిత్, ఆలేటి గిరిబాబు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు టిట్ల కృష్ణ, గడి వేముల కృష్ణ, లక్ష్మాచారి, వీరన్న, గుడేటి నర్సింహా, జానయ్య, కేతావత్ చిన్న, లోకేష్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

**టీజీవో జిల్లా అధ్యక్షుడు డాక్టర్ రామారావు**

**హైదరాబాద్, ఇందిరా పార్క్ ధర్నా చౌక్, భవిష్యత్ ప్రజాపాలన సీనియర్ జర్నలిస్ట్ వినోద్ కుమార్:-** ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి... టీజీవో జిల్లా అధ్యక్షుడు డాక్టర్ రామారావు, కార్యదర్శి శ్రీనేష్ కుమార్ నోరి, పిఆర్సి ప్రకటించాలని, కరువు భత్యం బకాయిలు మంజూరి చేయాలని, నూతన ఆరోగ్య భీమా పథకం సమర్థవంతంగా అమలు చేయాలని మరియు ఇతర పెండింగ్ డిమాండ్ల పరిష్కారం కోరుతూ ఈ రోజు తెలంగాణ ఉద్యోగుల, ఉపాధ్యాయుల, పెన్షనర్‌ల జాయింట్ యాక్షన్ కమిటి పిలుపు మేరకు ఇందిరాపార్క్ దగ్గర జరిగిన ధర్నా కార్యక్రమంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసినట్లు TGO అధ్యక్షుడు డాక్టర్ రామారావు, కార్యదర్శి శ్రీనేష్ కుమార్ గురువారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజాప్రభుత్వం గా చెప్పుకుంటున్న ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం, ప్రజలలో భాగమైన ఉద్యోగుల సమస్యలను పరిష్కరించకుండా తాత్సార్యం చెస్తూ ఉద్యోగులను తీవ్ర అశాంతికి గురిచేస్తుందని అయన అన్నారు. ముఖ్యమంత్రి గారి సూచన మేరకు ఉప ముఖ్యమంత్రి గారైన శ్రీ భట్ట విక్రమార్క క్యాబినెట్ సబ్ కమిటీని, శ్రీ నవీన్ మిట్టల్, IAS అధికారుల కమిటీని,







మంత్రులను ఎన్నో సార్లు కలిసినా సమస్యల పరిష్కారం కావడం లేదని దీనిపై ఉద్యోగుల రాష్ట్ర ప్రభుత్వం పట్ల తీవ్ర ఆగ్రహంగా ఉన్నారని అయన అన్నారు. TGEJAC ఇచ్చిన పిలుపుమేరకు ఇందిరాపార్క్ వద్ద జరిగిన మహా ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్ మాట్లాడుతూ ఉద్యోగులతో పెట్టుకున్న ఏ ప్రభుత్వం కూడా మనుగడ సాధించలేదని, ఇప్పటికైనా రాష్ట్రప్రభుత్వం పెండింగులో ఉన్న అన్ని సమస్యలను వెంటనే పరిష్కరించకుంటే భవిష్యత్‌లో రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర వ్యతిరేకతను మూటకట్టుకొనే అవకాశం ఉందని ఆయన హెచ్చరించారు. TGEJAC సెక్రెటరీ జనెరల్ శ్రీ ఏలూరి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ, PRC అమలు, D .A. బకాయిల కొరకు ప్రభుత్వానికి ఎన్ని సార్లు చెప్పినప్పటికీ చలనం లేదని, ఈరోజు జరిగిన ధర్నా ప్రభుత్వానికి ఒక గట్టి హెచ్చరిక అని , ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తమ డిమాండ్లను ఒప్పుకోకుంటే, భవిష్యత్తులో తాము తమ పోరాటాన్ని ఉదృతం చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో నూతనకంటి వెంకట్, శాంతి శ్రీ, సైదమ్మ, అనిత, రాకేష్, మహేశ్వరి, మసూద్ ఆలీ, నరేందర్, రోజా, శ్రీనివాస్, మహేష్ మరియు జెఏసి భాగస్వామ్య సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## రాఖీ పౌర్ణమి ప్రేమానుబంధానికి ప్రతీక



- **అన్నాచెల్లెళ్ల అనుబంధం చిరకాలం వర్ధిల్లాలి: ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**

**రంగారెడ్డి జిల్లా,మహేశ్వరం భవిష్యత్ ప్రజాపాలన:** రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలకు, ముఖ్యంగా అక్కాచెల్లెళ్లకు, అన్నదమ్ములకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. రాఖీ పౌర్ణమి అన్నాచెల్లెళ్ల మధ్య ప్రేమ, ఆప్యాయత, అనురాగం, నమ్మకానికి ప్రతీకగా నిలిచే పవిత్రమైన పండుగ అని ఆయన పేర్కొన్నారు. "రాఖీ కేవలం చేతికి కట్టే దారం కాదు.. జీవితాంతం తోడుగా నిలిచే ప్రేమ, నమ్మకం, ఆత్మీయతలకు ప్రతీక. అన్నాచెల్లెళ్ల అనుబంధం ప్రతి కుటుంబానికి ఆనందాన్ని, ప్రతి మనసుకు భరోసాను అందించాలి" అని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆకాంక్షించారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా అక్కాచెల్లెళ్లు తమ అన్నదమ్ములకు రాఖీలు కట్టి వారి సుఖసంతోషాలను కోరుకోవడం, అన్నదమ్ములు తమ సోదరీమణులకు అండగా ఉంటామని భరోసా ఇవ్వడం మన సంస్కృతిలోని గొప్ప కుటుంబ విలువలకు నిదర్శనమన్నారు. మారుతున్న కాలంలోనూ అన్నాచెల్లెళ్ల మధ్య ఉన్న ఆప్యాయత, అనుబంధం, పరస్పర గౌరవం మరింత బలోపేతం కావాల్సిన అవసరం ఉందన్నారు. మహిళల గౌరవం, భద్రత, సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా స్వావలంబన సాధించి ఆత్మగౌరవంతో జీవించేలా ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. మహిళలకు మరిన్ని అవకాశాలు కల్పించి సమాజ అభివృద్ధిలో వారిని భాగస్వాములను చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. "అక్కాచెల్లెళ్ల భద్రత, గౌరవం కాపాడటం ప్రతి అన్నదమ్ముడి బాధ్యత మాత్రమే కాదు.. సమాజం మొత్తం బాధ్యత. మహిళలు అభివృద్ధి చెందితేనే కుటుంబం, సమాజం, రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది" అని ఆయన అన్నారు. రాఖీ పౌర్ణమి ప్రతి ఇంటా సంతోషాన్ని, ప్రేమను, సోదరభావాన్ని నింపాలని, అన్నాచెల్లెళ్ల అనుబంధం మరింత దృఢంగా మారాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆకాంక్షించారు. కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆయన కోరుకున్నారు.

## ఉప్పల్ డివిజన్‌లో కొత్త ఓటర్లకు "సర్" సరికొత్త అవకాశం..!



**ఉప్పల్ మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి**

**ఉప్పల్, ఆగష్టు 27(భవిష్యత్ ప్రజాపాలన):** ఈరోజు ఉప్పల్ డివిజన్‌లో నిర్వహించిన సర్ వార్డు సభలకు రజిత పరమేశ్వర్ రెడ్డి పాల్గొని నిజమైన ఓటర్లకు "సర్" తో ఎలాంటి అన్యాయం జరుగకుండా చూడాలని మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. కారణం లేకుండా అకారణంగా తొలగించకూడదని సూచించారు. అయినప్పటికీ జాబితాలో పేరు లేకుంటే ఆధారాలతో తక్షణమే దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఉప్పల్ డివిజన్ లో గురువారం జరిగిన "సర్" వార్డు సభలకు రజిత పరమేశ్వర్ రెడ్డి హాజరై మాట్లాడారు. కొత్త ఓటర్లు ఎవరినైనా నమోదు చేసుకొని వారుంటే వెంటనే నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ అవకాశాన్ని అర్హత కలిగిన వారు ఉపయోగించుకోవాలని కోరారు.

కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఈగ ఆంజయ్య ముదిరాజ్, తుమ్మల దేవిరెడ్డి, లింగంపల్లి రామకృష్ణ, సల్ల ప్రభాకర్ రెడ్డి,ఖాజా మౌలానా,పబ్బతి వెంకటేష్ గుప్తా, కంచమిది



శ్రీనివాస్,కడప నర్సింగ్ రావు,అలుగుల అనీల్ కుమార్,ఈగ రాజేష్, అల్వాలా భాస్కర్,బొమ్మాజీ రత్నం,మహంకాళి రాజు ముదిరాజ్,తుమ్మల రాజేందర్ రెడ్డి, అన్వార్ పాషా,మహేందర్ రెడ్డి, బచ్చా రాము,చెంద్రశేఖర్ రెడ్డి,రంగుల శేఖర్, జిత్తు రెడ్డి,ప్రశాంత్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



Edited,Printed,Published and Owend by CHITLA DIVYA ,Printed at POTHUGANTI RACHANA , G2, TSRINIVAS, ROAD NO : 4 , RANGAREDDY , Hyderabad- 500035 . Published at H.NO : 177/P , PLOT NO : 402 ANJAMMA RESIDENCY , MANIKONDA , Hyderabad - 500089, Telangana. Editor : CHITLA VIJAYKUMAR REDDY , RNI : TGTEL/26/A0153 e-mail : bhavishyatprajapalana@gmail.com , Cell : 81061 86888

# విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం



● పాలకుర్తి మండలంలోని పీఎం శ్రీ పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్

జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**భవిష్యత్ ప్రజాపాలన పాలకుర్తి:** రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధతో పని చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. ప్రధానోపాధ్యాయురాలికి సూచించారు. పాఠశాల భవనాలను పరిశీలించిన కలెక్టర్ తరగతి గదులకు సున్నం వేయించడం, దెబ్బతిన్న కిటికీల మరమ్మతులు, ఫ్యాన్లు లేని గదుల్లో కొత్త ఫ్యాన్లు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వంటశాల పాతదిగా ఉండడంతో సమస్యలు తలెత్తుతున్నాయని గుర్తించి, వెంటనే ప్రతిపాదనలు సమర్పిస్తే నిధుల మంజూరును



గురువారం, జిల్లాలోని పాలకుర్తి మండలంలోని పీఎం శ్రీ పాఠశాలను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకస్మికంగా సందర్శించి, పాఠశాలలోని తరగతి గదులు, కంప్యూటర్ ల్యాబ్, వంటశాల, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. అలాగే విద్యార్థులతో నేరుగా మాట్లాడి హిందీ, ఇంగ్లీష్, గణిత శాస్త్రం, సాంఘిక శాస్త్రం వంటి సబ్జెక్టుల్లో వారి అభ్యాస సామర్థ్యాన్ని పరీక్షించారు. బ్లాక్‌బోర్డుపై గణిత శాస్త్రం, సాంఘిక శాస్త్రానికి సంబంధించిన అంశాలను స్వయంగా బోధిస్తూ విద్యార్థులకు వివరించారు. విద్యార్థులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ.. ఏకరూప దుస్తులు, నోట్ బుక్స్ అందాయా? పాఠ్యాంశాలు ఎంతవరకు పూర్తయ్యాయి? పాఠశాలలో అవసరమైన వసతులు ఉన్నాయా? అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు చదవడం, రాయడంతో పాటు ప్రతి సబ్జెక్టును సులభంగా అర్థం చేసుకునే విధంగా బోధన సాగించాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు చెస్, వాలీబాల్, ఖోఖో, క్యారమ్స్, టేబుల్ టెన్నిస్ వంటి క్రీడల్లో శిక్షణ అందించాలని పీఈటీని ఆదేశించారు. చదువుతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులు రాణించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పాఠశాలలో ఉన్న పాత బెంచీలను మరమ్మతులు చేసి అవసరమున్న ఇతర పాఠశాలలకు తరలించాలని, ఒక ప్రత్యేక గదిలో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని పరిశీలిస్తామని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమన్నారు. పాఠాలు చెప్పడానికే పరిమితం కాకుండా విద్యార్థుల్లో చదువుపై ఆసక్తి, విలువలు, క్రమశిక్షణ, క్రీడాస్ఫూర్తి పెంపొందించే దిశగా పని చేయాలని సూచించారు. చదువులో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి, కష్టంగా అనిపించే సబ్జెక్టులపై అదనపు బోధన అందించాలని తెలిపారు. సాంఘిక శాస్త్ర బోధనకు అవసరమైన మ్యాపులను ప్రతి తరగతి గదిలో ఏర్పాటు చేయాలని, కంప్యూటర్ల వినియోగంపై విద్యార్థుల్లో ఆసక్తి పెంచి కోడింగ్ వంటి నైపుణ్యాల్లో శిక్షణ ఇవ్వాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం డిజిటల్ బోర్డులు వంటి ఆధునిక సాంకేతిక వనరులను పాఠశాలలకు అందుబాటులోకి తెచ్చిందని, వాటిని సమర్థవంతంగా వినియోగించి, గుణాత్మక విద్య అందించాలని ఉపాధ్యాయులకు స్పష్టం చేశారు. విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించడంతో పాటు పాఠశాల పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని, పిచ్చి మొక్కలను తొలగించి ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో ఎంపీడీఓ వేదవతి, ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి, సర్పంచ్ కె. విజయ, గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కుల గణనలో ఖచ్చితత్వమే కీలకం..

## సరైన గణాంకాలతోనే సామాజిక న్యాయం

● ప్రతి కులానికి ఒకే గుర్తింపు.. ప్రతి వర్గానికి ఖచ్చితమైన సంఖ్య ఉండాలి

● ఓపెన్ ఎండెడ్ ప్రశ్నావళితో గందరగోళం తలెత్తే ప్రమాదం.. ప్రామాణిక కులాల జాబితాతో గణన చేపట్టాలి

● కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర విభజన న్యాయకులు, మహేశ్వరం నియోజకవర్గం పంతంగి రాము గౌడ్

**రంగారెడ్డి జిల్లా,మహేశ్వరం భవిష్యత్ ప్రజాపాలన:** దేశంలో సామాజిక న్యాయం, సమాన అవకాశాలు, సంక్షేమ విధానాలు, విద్యా–ఉద్యోగ రంగాల్లో ప్రాతినిధ్యం, రిజర్వేషన్లు వంటి కీలక నిర్ణయాలు ఖచ్చితమైన గణాంకాల ఆధారంగానే ఉండాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర విభజన న్యాయకులు, మహేశ్వరం నియోజకవర్గానికి చెందిన పంతంగి రాము గౌడ్ అన్నారు. కుల గణనలో ప్రతి కులానికి సంబంధించిన జనాభా సంఖ్యతో పాటు ఆయా సామాజిక వర్గాల సామాజిక, విద్యా, ఆర్థిక పరిస్థితులను కూడా స్పష్టంగా నమోదు చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. సరైన గణాంకాలు అందుబాటులోకి వచ్చినప్పుడే వెనుకబడిన, అత్యంత వెనుకబడిన, అణగారిన వర్గాల అభివృద్ధికి శాస్త్రీయమైన విధానాలను రూపొందించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. కుల గణన అనేది కేవలం జనాభాను లెక్కించే సాధారణ ప్రక్రియ కాదని, రాబోయే తరాలకు సామాజిక న్యాయం, సమాన అవకాశాలు, సమాన ప్రాతినిధ్యానికి పునాది వేసే అత్యంత కీలకమైన ప్రక్రియ అని పంతంగి రాము గౌడ్ స్పష్టం చేశారు. అందువల్ల కుల గణనలో ఒక్క కుటుంబం, ఒక్క వ్యక్తి వివరాలు కూడా తప్పుగా నమోదు కాకుండా అత్యంత పారదర్శకంగా, శాస్త్రీయ ప్రమాణాలతో నిర్వహించాలని కోరారు.

**ఓపెన్ ఎండెడ్ విధానంతో గందరగోళం**

ప్రస్తుతం ప్రతిపాదిస్తున్న ఓపెన్ ఎండెడ్ ప్రశ్నావళి విధానం ద్వారా కులాల సంఖ్యలో గందరగోళం ఏర్పడే ప్రమాదం ఉందని పంతంగి రాము గౌడ్ ఆందోళన వ్యక్తం చేశారు. ఒకే కులం వివిధ ప్రాంతాల్లో వివిధ పేర్లతో నమోదు కావడం, ఉపకులాలు, ప్రాంతీయ పేర్లు, స్థానికంగా వినియోగించే పేర్లు వేర్వేరుగా నమోదు కావడం వల్ల తుది గణాంకాలను క్రోడీకరించే సమయంలో అనేక సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందన్నారు. ఒకే సామాజిక వర్గానికి ప్రాంతానికో పేరు, ఉపకులానికో పేరు చొప్పున వివరాలు నమోదు అయితే వాస్తవ జనాభా కంటే తక్కువగా లేదా ఎక్కువగా లెక్కలు నమోదయ్యే ప్రమాదం ఉంటుందని వివరించారు. తద్వారా భవిష్యత్తులో కులాల వారీగా జనాభా గణాంకాలను విశ్లేషించడం, ప్రభుత్వ విధానాలను రూపొందించడం, రిజర్వేషన్లు, సంక్షేమ పథకాల అమలులో సరైన నిర్ణయాలు తీసుకోవడం కష్టతరమవుతుందని పేర్కొన్నారు.

**ప్రామాణిక కులాల జాబితా ఉండాలి**

కుల గణన ప్రారంభానికి ముందే దేశవ్యాప్తంగా ఉపయోగించగలిగే ప్రామాణిక కులాల జాబితాను రూపొందించాలని పంతంగి రాము గౌడ్ డిమాండ్ చేశారు. ప్రభుత్వాల వద్ద ఇప్పటికే అందుబాటులో ఉన్న సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన వర్గాలకు సంబంధించిన జాబితాలు, వివిధ ప్రభుత్వ సంస్థల గణాంకాలు, భారత మానవశాస్త్ర సర్వేకు సంబంధించిన సమాచారాన్ని పరిశీలించి సమగ్ర, శాస్త్రీయమైన జాబితాను రూపొందించవచ్చని సూచించారు. తెలంగాణలో నిర్వహించిన కుల సర్వే–2024, బీహార్‌లో నిర్వహించిన కుల సర్వే–2022లో ఉపయోగించిన కులాల జాబితాలను కూడా పరిశీలించి, ఆయా సర్వేలలో ఎదురైన అనుభవాలు, పద్ధతులు, లోపాలు, విజయవంతమైన అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. సంబంధిత కులాల జాబితాలను కూడా తన లేఖకు జత చేసినట్లు పంతంగి రాము గౌడ్ తెలిపారు.

**ఓబీసీ జనాభాపై స్పష్టత రావాలి**

కుల గణనలో అత్యంత కీలకమైన అంశాల్లో ఓబీసీ జనాభా ఒకటని ఆయన పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా వెనుకబడిన వర్గాల వాస్తవ జనాభా ఎంత? వారి సామాజిక, విద్యా, ఆర్థిక పరిస్థితి ఏమిటి? ప్రభుత్వ ఉద్యోగాలు, విద్యా సంస్థలు, ప్రజా ప్రతినిధ్య రంగాల్లో వారి ప్రాతినిధ్యం ఎంత? అనే అంశాలపై స్పష్టమైన గణాంకాలు అందుబాటులోకి రావాల్సిన అవసరం ఉందన్నారు. ఓబీసీ జనాభాకు సంబంధించిన వివరాలు ఖచ్చితంగా నమోదు కాకపోతే భవిష్యత్తులో సామాజిక న్యాయ విధానాలను శాస్త్రీయంగా రూపొందించడంలో ఇబ్బందులు ఎదురవుతాయని తెలిపారు. జనాభా నిష్పత్తి, సామాజిక పరిస్థితులు, విద్యా స్థాయి, ఆర్థిక స్థితిగతులు, ఉద్యోగ ప్రాతినిధ్యం




వంటి అంశాలను సమగ్రంగా విశ్లేషించినప్పుడే వెనుకబడిన వర్గాల అభివృద్ధికి సరైన ప్రణాళికలు రూపొందించగలమన్నారు.

**తప్పు గణాంకాలతో భవిష్యత్ విధానాలకు నష్టం**

కులాల వారీగా సరైన జనాభా లెక్కలు అందుబాటులో లేకపోతే విద్యా అవకాశాలు, ఉద్యోగాలు, సంక్షేమ పథకాలు, రిజర్వేషన్లు, సామాజిక అభివృద్ధి కార్యక్రమాల రూపకల్పనలో తీవ్ర ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉందని పంతంగి రాము గౌడ్ అన్నారు. ముఖ్యంగా చారిత్రకంగా వెనుకబడిన వర్గాలకు అందాల్సిన అవకాశాలు, ప్రభుత్వ వనరులు, సంక్షేమ ప్రయోజనాల పంపిణీలో అన్యాయం జరిగే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో ఏ సామాజిక వర్గానికి ఎంత జనాభా ఉంది? వారి సామాజిక, విద్యా, ఆర్థిక పరిస్థితి ఎలా ఉంది? విద్య, ఉద్యోగాల్లో వారి ప్రాతినిధ్యం ఎంత? ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు ఎంతమందికి చేరుతున్నాయి? వంటి ప్రశ్నలకు కుల గణన ద్వారా స్పష్టమైన సమాధానాలు లభించాలని అన్నారు.

**రాజకీయాలకు అతీతంగా.. శాస్త్రీయ దృక్పథంతో**

కుల గణనను రాజకీయ కోణంలో చూడకుండా సామాజిక, ఆర్థిక, శాస్త్రీయ దృక్పథంతో నిర్వహించాల్సిన అవసరం ఉందని పంతంగి రాము గౌడ్ పేర్కొన్నారు. రాజకీయ పార్టీలు, సామాజిక సంస్థలు, కుల సంఘాలు, గణాంక నిపుణులు, మానవశాస్త్ర నిపుణులు, ప్రజా ప్రతినిధులు, వివిధ వర్గాల ప్రజలతో విస్తృతంగా చర్చించిన అనంతరం ప్రశ్నావళిని రూపొందించాలని సూచించారు. ప్రస్తుత ప్రశ్నావళిని పూర్తిగా పునఃపరిశీలించి, కులాల పేర్లు, ఉపకులాలు, ప్రాంతీయ పేర్లు, సామాజిక గుర్తింపులకు సంబంధించి స్పష్టమైన మార్గదర్శకాలు రూపొందించాలని కోరారు. ప్రతి కులానికి ఒకే ప్రామాణిక గుర్తింపు ఉండేలా, ఒకే సామాజిక వర్గం వివిధ పేర్లతో విడిపోకుండా సాంకేతికంగా బలమైన విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.

**"సంఖ్యలు తప్పితే.. విధానాలు తప్పుతాయి"**

"సరైన గణాంకాలు లేకుండా సామాజిక న్యాయాన్ని సాధించడం సాధ్యం కాదు. సంఖ్యలు తప్పితే విధానాలు తప్పుతాయి.. విధానాలు తప్పితే నష్టపోయేది సమాజంలోని వెనుకబడిన, అత్యంత వెనుకబడిన, అణగారిన వర్గాలే. అందుకే కుల గణనలో ఒక్క కుటుంబం, ఒక్క వ్యక్తి వివరాలు కూడా తప్పకుండా ఖచ్చితంగా నమోదయ్యేలా శాస్త్రీయ విధానాన్ని అనుసరించాలి" అని పంతంగి రాము గౌడ్ అన్నారు. "ప్రతి కులం–ఒకే గుర్తింపుతో.. ప్రతి వర్గం–ఖచ్చితమైన సంఖ్యతో.. ప్రతి నిర్ణయం–సరైన గణాంకాలతో ఉండాలి" అని ఆయన స్పష్టం చేశారు.

**భవిష్యత్ తరాలకు సామాజిక న్యాయానికి పునాది**

కుల గణనలో ఎలాంటి పొరపాట్లకు అవకాశం లేకుండా ముందస్తు ప్రణాళికతో, ప్రామాణిక కులాల జాబితాతో, నిపుణుల సూచనలతో ప్రక్రియను నిర్వహించాలని పంతంగి రాము గౌడ్ కోరారు. ఖచ్చితమైన లెక్కల ఆధారంగానే వెనుకబడిన వర్గాల అభివృద్ధికి అవసరమైన విధానాలు, సంక్షేమ కార్యక్రమాలు, విద్యా అవకాశాలు, ఉద్యోగ ప్రాతినిధ్యం, సామాజిక అభివృద్ధి చర్యలను రూపొందించగలమని తెలిపారు. "కుల గణన అంటే కేవలం లెక్కలు కాదు.. సామాజిక న్యాయానికి భవిష్యత్ పునాది. ఖచ్చితమైన గణాంకాలే సమాన అవకాశాలకు మార్గం.. సరైన లెక్కలే అణగారిన వర్గాలకు న్యాయం చేసే ఆయుధం" అని పంతంగి రాము గౌడ్ పేర్కొన్నారు. ప్రతి కులానికి ఒకే గుర్తింపు, ప్రతి వర్గానికి ఖచ్చితమైన సంఖ్య, ప్రతి నిర్ణయానికి విశ్వసనీయమైన గణాంకాలు ఉండేలా కుల గణనను పకడ్బందీగా నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు.

# నేపాల్ వరదల ప్రభావితుల సహాయార్థం

## తెలంగాణ ప్రభుత్వ సమన్వయం కొనసాగింపు

**హైదరాబాద్ భవిష్యత్ ప్రజాపాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ ఆగస్టు 27 :** నేపాల్ పరిసర ప్రాంతాల్లో వరదల కారణంగా నెలకొన్న పరిస్థితులను తెలంగాణ ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షిస్తూ,న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్ హెల్ప్‌లైన్ మరియు సమన్వయ కేంద్రం హైదరాబాద్‌లోని తెలంగాణ సచివాలయం హెల్ప్‌లైన్‌తో సమన్వయంగా అవసరమైన సహాయక చర్యలను కొనసాగిస్తోంది. హెల్ప్‌లైన్ ప్రారంభించినప్పటి నుంచి కుటుంబ సభ్యులు, ఇతరుల నుంచి సమాచారంసహాయం కోరుతూ సుమారు 80నుంచి 100కాల్స్ అందాయి. అందినసమాచారాన్ని ప్రాథమికంగా పరిశీలించి ధృవీకరించిన అనంతరం 20కేసులను తదుపరి చర్యలు చేపట్టాల్సిన కేసులుగా గుర్తించారు. ఈ కేసులు మొత్తం 23 మందికి సంబంధించినవి. వీరిలో 6మంది తెలంగాణకు చెందినవారు కాగా, 17మంది తెలంగాణ మూలాలు కలిగిన ఎన్ఆర్ఐలు. ఈ క్రమంలో, కైలాస మానస సరోవర్ యాత్రకు వెళ్లిన రంగారెడ్డి జిల్లాకు చెందిన ఒకవ్యక్తి సురక్షితంగా ఉన్నట్లు తాజాగా నిర్ధారణ అయింది.ఆయన తనకుటుంబ సభ్యులను కూడా సంప్రదించారు. దీంతో, గుర్తించిన 23మందిలో ఒకరు సురక్షితంగా ఉన్నట్లు నిర్ధారణ కాగా,మిగిలిన 22మంది పరిస్థితిపై సంబంధిత అధికారులతో సమ న్వయం చేస్తూ నిరంతర ఫాలోఅప్ కొనసాగుతోంది. సంబంధితవ్యక్తుల్లో పలువురు నేపాల్–టిబెట్ ప్రాంతంలో ప్రయాణి స్తున్నవారు కాగా, మానస సరోవర్ యాత్రకు వెళ్తున్న లేదా తిరిగి వస్తున్న వారు కూడా ఉన్నారు. వారి చివరిగా తెలిసిన ప్రాంతాల్లో రసువా, రసువాగఢి, గ్యిరోంగ్ ప్రాంతాలు ఉన్నాయి. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు, తెలంగాణ భవన్ అధికారులు తెలంగాణ సచివాలయం, కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ,భారత రాయబార కార్యాలయం ఇతర సంబంధిత అధికారులతో నిరంతరం సమన్వయం చేస్తూ, సంబంధిత వ్యక్తుల ఆచూకీ గుర్తించడం,వారి క్షేమ సమాచారాన్ని నిర్ధారించడం అవసరమైన సహాయం అందించేందుకు చర్యలు చేపడుతున్నారు. న్యూఢిల్లీ లోని తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్ పరిస్థితిని స్వయంగా పర్యవేక్షిస్తూ, అధికారుల సమన్వయ చర్యలు ఫాలోఅప్‌ను ఎప్పటి కప్పుడు సమీక్షిస్తున్నారు. కుటుంబ సభ్యులు, ట్రావెల్ ఆపరేటర్లు అధికారిక వర్గాల నుంచి అందుతున్న సమాచారాన్ని ఎప్పటికప్పుడు ధృవీకరిస్తూ, ప్రతి కేసును ప్రాధాన్యతా ప్రాతిపదికన సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్తున్నారు. అవసరమైన సహాయం అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం నిరంతర చర్యలు కొనసాగిస్తోంది.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి



● వివాహ వేడుకకు హాజరై దంపతులకు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

● వైవాహిక జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్ష

**భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి- ఆగస్టు 27, బుల్కాపూర్, చేవెళ్ల నియోజకవర్గం :** శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని బుల్కాపూర్ వద్ద మునుగాల సుధాకర్ రెడ్డి ఫంక్షన్ హాల్‌లో గురువారం జరిగిన వివాహ వేడుకకు చేవెళ్ల పార్లమెంట్ మాజీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేసి, వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జి బీమ్ భరత్, శంకర్‌పల్లి మున్సిపల్ చైర్మన్ సాతా ప్రవీణ్ కుమార్, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు చంద్రమౌళి, డీసీసీ వైస్ ప్రెసిడెంట్ చేకుర్తి గోపాల్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఉదయ్ మోహన్ రెడ్డి, మైసయ్య, ఎజాస్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రశాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రవీందర్ రెడ్డి, ప్రశాంత్ తదితర మున్సిపల్, మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# పాలిటెక్నిక్ విద్యార్థుల ఆందోళనకు బీజేపీ మద్దతు



● జీవో 97ను తక్షణమే రద్దు చేయాలి

కేంద్రమంత్రి జి. కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 27:** పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తును ప్రభావితం చేసే వివాదాస్పద జీవో 97ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు చేపడుతున్న శాంతియుత ఆందోళనలకు భారతీయ జనతా పార్టీ మద్దతు ప్రకటించింది. విద్యార్థుల ఆందోళనలను అణచివేసేందుకు పోలీసులు లాఠీఛార్జీలు, అరెస్టులకు పాల్పడటాన్ని కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఇందిరాపార్క్, మాసాబ్‌ట్యాంక్, రామంతపూర్‌తో పాటు వనపర్తి, పరకాల తదితర ప్రాంతాల్లో విద్యార్థులు శాంతియుతంగా నిరసనలు చేపడుతుంటే వారిపై నిర్బంధ చర్యలు తీసుకోవడం సరికాదని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం పోలీసుల నిర్బంధంతో ఉద్యమాలను అణచివేయడం ప్రజా పాలన కాదని విమర్శించారు. రామంతపూర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థుల ఆందోళనకు మద్దతు తెలిపేందుకు వెళ్తున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్‌రావుతో పాటు పార్టీ ముఖ్య నాయకులను పోలీసులు హౌస్ అరెస్ట్ చేయడాన్ని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. ఇది కాంగ్రెస్ ప్రభుత్వ పిరికితనానికి నిదర్శనమని అన్నారు. పాలిటెక్నిక్ సాంకేతిక విద్యా వ్యవస్థను నిర్వీర్యం



చేసే నిర్ణయాలను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని, విద్యార్థులకు ఉన్నత విద్యలో ప్రవేశానికి ఉన్న ఈసెట్ అవకాశాలను దూరం చేయరాదని కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. కంటితుడుపు కమిటీల పేరుతో కాలయాపన చేయకుండా వివాదాస్పద జీవో 97ను తక్షణమే, బేషరతుగా రద్దు చేయాలని కోరారు. తెలంగాణ విద్యార్థుల న్యాయమైన హక్కుల కోసం భారతీయ జనతా పార్టీ అండగా నిలుస్తుందని, సమస్య పరిష్కారమయ్యే వరకు రాజీలేని పోరాటం కొనసాగిస్తుందని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు.

# తెలంగాణలో భారీగా ఆధునిక ధాన్య సైలోలు

- నిర్మాణం నుంచి నిర్వహణ వరకు మహిళా స్వయం సహాయక సంఘాలకు కీలక భాగస్వామ్యం
- అదనంగా 5 నుంచి 10 లక్షల మెట్రిక్ టన్నుల శాస్త్రీయ నిల్వ సామర్థ్యం లక్ష్యం
- పెరుగుతున్న వరి ఉత్పత్తి, ధాన్యం సేకరణకు అనుగుణంగా శాశ్వత నిల్వ వ్యవస్థ
- ఆటోమేటెడ్ హ్యాండ్లింగ్ నుంచి డిజిటల్ మానిటరింగ్ వరకు అత్యాధునిక సాంకేతికత
- బియ్యం మిల్లర్ల నుంచి బకాయిల వసూలుకు పటిష్ట కార్యాచరణ
- జీఈఎం, తెలంగాణ ఈ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా పారదర్శకంగా ధాన్యం వేలం

**నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**హైదరాబాద్ భవిష్యత్ ప్రజాపాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్, ఆగస్టు 27:** తెలంగాణలో ఏటేటా విస్తరిస్తున్న వరి సాగు, గణనీయంగా పెరుగుతున్న ధాన్యం ఉత్పత్తి, ప్రభుత్వ సేకరణ అవసరాలకు దీర్ఘకాలిక పరిష్కారంగా అత్యాధునిక ధాన్య సైలోల నిర్మాణానికి సమగ్ర ప్రణాళిక రూపొందించాలని నీటిపారుదల, పౌర సూచించారు. పౌర సరఫరాల సంస్థ కార్యకలాపాలపై సీనియర్ అధికారులతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గురువారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పెరుగుతున్న ధాన్యం ఉత్పత్తి, సేకరణకు అనుగుణంగా నిల్వ సామర్థ్యాన్ని విస్తరించాల్సిన అవసరాన్ని ఆయన వివరించారు. మెరుగైన సాగునీటి సదుపాయాలు, సాగు విస్తీర్ణం పెరగడం, కనీస మద్దతు ధరకు ప్రభుత్వం ధాన్యం సేకరిస్తుండడంతో తెలంగాణలో వరి ఉత్పత్తితో పాటు ధాన్యం కొనుగోళ్లు కూడా ఏటేటా పెరుగుతున్నాయని మంత్రి పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో సేకరించిన ధాన్యాన్ని సురక్షితంగా, శాస్త్రీయంగా నిల్వ చేసేందుకు వ్యూహాత్మక ప్రాంతాల్లో ఆధునిక నిల్వ కేంద్రాలను ఏర్పాటు చేయడం అత్యవసరమైందన్నారు.



**సంప్రదాయ గోదాములతోనే సరిపోదు**

భవిష్యత్ అవసరాలను కేవలం సంప్రదాయ గోదాములతో తీర్చడం సాధ్యం కాదని మంత్రి స్పష్టం చేశారు. తెలంగాణకు ఆటోమేటెడ్ హ్యాండ్లింగ్, శాస్త్రీయ సంరక్షణ, యాంత్రిక రవాణా, డిజిటల్ పర్యవేక్షణ వంటి అత్యాధునిక



సరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థను ఆదేశించారు. రాష్ట్రంలో అదనంగా 5 లక్షల నుంచి 10 లక్షల మెట్రిక్ టన్నుల శాస్త్రీయ ధాన్య నిల్వ సామర్థ్యాన్ని సృష్టించే దిశగా ప్రణాళికలు సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా ఈ సైలోల నిర్మాణం, నిర్వహణలో మహిళా స్వయం సహాయక సంఘాలను (ఎస్‌హెచ్‌జీ) పెద్ద ఎత్తున భాగస్వాములను చేయాలని మంత్రి సూచించారు. మహిళా సంఘాల ఆర్థిక సాధికారతకు కొత్త మార్గాలను తెరవడంతో పాటు, రాష్ట్ర ఆహార భద్రతకు అవసరమైన శాశ్వత మౌలిక సదుపాయాల నిర్మాణంలో వారిని భాగస్వాములను చేసే నమూనాలను పరిశీలించాలని అధికారులకు సాంకేతిక వ్యవస్థలతో కూడిన నిల్వ నెట్‌వర్క్ అవసరమన్నారు. తేమ, పురుగులు, ఇతర నిల్వ సంబంధిత కారణాలతో ధాన్యం నష్టపోకుండా సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాలని సూచించారు. ధాన్యం నిల్వ నుంచి తరలింపు వరకు ప్రతి దశలో నాణ్యత, భద్రత, సామర్థ్యాన్ని పెంచే విధంగా సైలో వ్యవస్థ ఉండాలని పేర్కొన్నారు. మహిళా స్వయం సహాయక సంఘాలు, గ్రామస్థాయి సంస్థలు, పౌర సరఫరాల సంస్థ భాగస్వామ్యంతో ఆధునిక సైలోల నిర్మాణం, నిర్వహణ చేపట్టేందుకు అనువైన నమూనాలను అధ్యయనం చేయాలని మంత్రి ఆదేశించారు. ఇందులో పౌర సరఫరాల సంస్థ, మహిళా సంఘాలు, ఇతర భాగస్వామ్య సంస్థల బాధ్యతలను స్పష్టంగా నిర్వచించాలని చెప్పారు. సైలోలు ఆర్థికంగా స్వయం సమర్థంగా, వృత్తిపరంగా నిర్వహించబడేలా తగిన ఆర్థిక, కార్యాచరణ నమూనాలను రూపొందించాలన్నారు. "రాష్ట్ర ధాన్య నిల్వ మౌలిక సదుపాయాలను కేవలం వచ్చే కొనుగోలు సీజన్‌ను దృష్టిలో పెట్టుకొని కాదు... రాబోయే దశాబ్దాల అవసరాలను ముందుగానే అంచనా వేసి నిర్మించాల్సిన ఆవశ్యకత ను ఆయన వివరించారు. ప్రస్తుతం తెలంగాణలో పౌర సరఫరాల సంస్థ, తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ, కేంద్ర గిడ్డంగుల సంస్థ, భారత ఆహార సంస్థ, వ్యవసాయ మార్కెట్ కమిటీలు, ప్రైవేటు పెట్టుబడిదారుల గోదాముల ద్వారా ధాన్యం నిల్వ సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని మంత్రి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థకు సొంతంగా సుమారు 6 లక్షల మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యం ఉన్నప్పటికీ, ప్రతి సీజన్‌లో భారీగా సేకరిస్తున్న ధాన్యాన్ని నిల్వ చేసేందుకు ఇతర సంస్థలు, అద్దె గోదాములపై ఆధారపడాల్సి వస్తోందన్నారు.

**90 లక్షల మెట్రిక్ టన్నుల సేకరణకు సిద్ధమైన వ్యవస్థ**

ఇటీవలి ధాన్యం సేకరణ పరిమాణమే రాష్ట్ర నిల్వ వ్యవస్థపై పెరుగుతున్న ఒత్తిడిని తెలియజేస్తోందని మంత్రి చెప్పారు. ఈ ఏడాది రబీ సీజన్‌లో పౌర సరఫరాల సంస్థ 90 లక్షల మెట్రిక్ టన్నుల వరకు ధాన్యం సేకరించేందుకు సిద్ధమైందని, సీజన్ కార్యాచరణ ప్రణాళికలో భాగంగా తక్షణమే సుమారు 12 లక్షల మెట్రిక్ టన్నుల నిల్వకు ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. భారీ స్థాయిలో పెరుగుతున్న ధాన్యం సేకరణకు, అందుబాటులో ఉన్న శాశ్వత శాస్త్రీయ నిల్వ సామర్థ్యానికి మధ్య పెరుగుతున్న అంతరం కొత్త సైలోల నిర్మాణం ఎంత అత్యవసరమో స్పష్టం చేస్తోందన్నారు.

**బియ్యం మిల్లర్ల బకాయిల వసూలుకు పటిష్ట వ్యూహం**

డిఫాల్టర్ కస్టమ్ రైస్ మిల్లర్ల నుంచి రావాల్సిన బకాయిల వసూలును వేగవంతం చేసేందుకు సమర్థవంతమైన కార్యాచరణ రూపొందించాలని మంత్రి పౌర సరఫరాల సంస్థను ఆదేశించారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆదేశాలు, ముఖ్యమంత్రి అధ్యక్షతన జరిగిన సమావేశంలో తీసుకున్న నిర్ణయాలకు అనుగుణంగా బకాయిల వసూలు వ్యూహాన్ని సిద్ధం చేయాలని చెప్పారు. డిఫాల్టర్లపై చేపట్టే న్యాయపరమైన, విజిలెన్స్, పరిపాలనాపరమైన చర్యలన్నింటిలోనూ ప్రజాధనం తిరిగి రాబట్టడమే ప్రధాన లక్ష్యంగా ఉండాలని మంత్రి స్పష్టం చేశారు.

**ధాన్యం వేలంలో పూర్తి పారదర్శకత**

ధాన్యం నిల్వల ప్రతిపాదిత వేలంపైనా మంత్రి సమీక్షించారు. తదుపరి విడత వేలం ప్రారంభించే ముందే లాట్ పరిమాణాలు, బిడ్డింగ్ నిబంధనలు, వేలం నిర్వహించే వేదికలను ఖరారు చేయాలని అధికారులను ఆదేశించారు. వేలం ప్రక్రియలో పారదర్శకత, ఏకరూపత, విస్తృత భాగస్వామ్యం ఉండేలా గవర్నమెంట్ ఈ-మార్కెట్‌ప్లేస్ తెలంగాణ ఈ-ప్రొక్యూర్‌మెంట్ పోర్టల్ వంటి గుర్తింపు పొందిన ప్రభుత్వ వేదికలను వినియోగించే అవకాశాలను పరిశీలించాలని సూచించారు. రాష్ట్రంలో పెరుగుతున్న ధాన్యం ఉత్పత్తికి తగిన నిల్వ సామర్థ్యాన్ని సృష్టించడం ద్వారా రైతుల కష్టార్జిత పంటకు భద్రత కల్పించడంతో పాటు, ప్రజాధనాన్ని కాపాడటం, నిల్వ నష్టాలను తగ్గించడం, పౌర సరఫరాల వ్యవస్థను మరింత ఆధునికంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ సమీక్ష సమావేశంలో పౌర సరఫరాల అదనపు సంచాలకులు రోహిత్ సింగ్, పౌర సరఫరాల సంస్థకు చెందిన ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

# రాఖీ పౌర్ణమికి 5 వేల ప్రత్యేక బస్సులు

- ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా టీజీఎస్ఆర్టీసీ ఏర్పాట్లు
- రద్దీకి అనుగుణంగా అదనపు బస్సులు సిద్ధం చేయాలి

**మంత్రి పొన్నం ప్రభాకర్**

**హైదరాబాద్, ఆగస్టు 27( భవిష్యత్ ప్రజాపాలన ):** రాఖీ పౌర్ణమి సందర్భంగా సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా టీజీఎస్ఆర్టీసీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. పండుగ రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆగస్టు 27 నుంచి 31 వరకు 5,000 ప్రత్యేక బస్సులను నడపనున్నట్లు రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈ మేరకు ఆర్టీసీ ఉన్నతాధికారులతో గురువారం ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. గతేడాది రాఖీ పౌర్ణమికి 4,760 ప్రత్యేక బస్సులు నడపగా.. ఈసారి మరో 240 బస్సులను పెంచి మొత్తం 5,000 బస్సులను అందుబాటులోకి తెచ్చినట్లు మంత్రి వెల్లడించారు. ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉన్న ప్రాంతాలను ముందుగానే గుర్తించి అవసరమైన చోట అదనపు బస్సులు నడపాలని అధికారులను ఆదేశించారు.

**తిరుగు ప్రయాణాలపై ప్రత్యేక దృష్టి**

ఆగస్టు 30 ఆదివారం మధ్యాహ్నం నుంచి 31 సోమవారం వరకు తిరుగు ప్రయాణాల రద్దీ అధికంగా ఉండే అవకాశం ఉందని మంత్రి తెలిపారు. ఈ నేపథ్యంలో అధికారులు ముందస్తు కార్యాచరణతో సిద్ధంగా ఉండాలని సూచించారు. బస్సుల రాకపోకలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ రద్దీకి అనుగుణంగా బస్సులను కేటాయించాలని ఆదేశించారు.

**క్షేత్రస్థాయిలో అధికారులు**

పండుగ రద్దీ సమయంలో ఆర్టీసీ అధికారులు క్షేత్రస్థాయిలోనే అందుబాటులో ఉండాలని పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ప్రధాన బస్‌స్టేషన్లు, రద్దీ ప్రాంతాల్లో స్వయంగా పర్యటిస్తూ ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టాలని సూచించారు.

**మహిళలకు ఉచిత ప్రయాణం**

రాఖీ పౌర్ణమి సందర్భంగా మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం యథావిధిగా కొనసాగుతుందని మంత్రి తెలిపారు. మహిళా ప్రయాణికుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నందున అందుకు అనుగుణంగా తగినన్ని బస్సులను సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు.

**సదుపాయాలపై ప్రత్యేక శ్రద్ధ**

బస్‌స్టేషన్లలో ప్రయాణికులకు మంచినీరు, మరుగుదొడ్లు, పరిశుభ్రమైన వాతావరణం వంటి మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని మంత్రి



సూచించారు. రద్దీ సమయంలో ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించేందుకు ఆర్టీసీ సిబ్బంది సమష్టిగా, ఓర్పుతో విధులు నిర్వహించాలని కోరారు.

**అన్ని చర్యలు చేపట్టాం: ఆర్టీసీ ఎండీ**

వరుస సెలవులు, రాఖీ పౌర్ణమి నేపథ్యంలో ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు ఏర్పాట్లు చేసినట్లు ఆర్టీసీ ఎండీ వై. నాగిరెడ్డి తెలిపారు. మహాలక్ష్మి పథకం కారణంగా మహిళా ప్రయాణికుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నందున రద్దీకి అనుగుణంగా బస్సులను నడిపేందుకు క్షేత్రస్థాయిలో ప్రణాళిక రూపొందించినట్లు పేర్కొన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ సూచనల మేరకు అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. రాఖీ పౌర్ణమి, తిరుగు ప్రయాణాల్లోనూ ప్రయాణాలు సాఫీగా సాగేలా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.

# ఒకే రకమైన నొప్పిని వ్యక్తులు వేర్వేరుగా అనుభవిస్తారు..

## ఎందుకని, నొప్పి ఏ విధంగా ఉంటుంది..?

ఒకే రకమైన గాయం ఇద్దరికి అయినప్పటికీ.. ఒకరికి తీవ్రమైన నొప్పి అనిపిస్తే, మరొకరు అదే గాయాన్ని తక్కువ నొప్పితోనే భరిస్తారు. అలాగే ఒకరు త్వరగా కోలుకుంటే, మరొకరికి పూర్తిగా కోలుకోవడానికి ఎక్కువ సమయం పడుతుంది. గాయం తీవ్రత ఒక్కటే నొప్పిని, కోలుకునే వేగాన్ని నిర్ణయించదని నిపుణులు చెబుతున్నారు. మెదడు, నరాలు, జన్యువులు, వయసు, ఆరోగ్య పరిస్థితులు, ఒత్తిడి, చికిత్స, పునరావాసం వంటి అనేక అంశాలు నొప్పి అనుభూతిని, రికవరీని ప్రభావితం చేస్తాయి. శరీరంలోని కణజాలం దెబ్బతిన్నప్పుడు నొప్పిని గుర్తించే ప్రత్యేక నరాల చివరలు స్పందిస్తాయి. వేడి, ఒత్తిడి లేదా కణజాలానికి జరిగిన నష్టం వంటి ప్రమాదకరమైన ఉద్దీపనలను ఇవి గుర్తించి, పరిధీయ నరాలు, వెన్నుపాము ద్వారా మెదడుకు సంకేతాలను పంపిస్తాయి. ఆ సంకేతాలను మెదడు విశ్లేషించి నొప్పిగా అనుభూతి చెందేలా చేస్తుంది. అయితే ఈ నొప్పి తీవ్రత కేవలం గాయం ఎంత పెద్దదన్న దానిపైనే ఆధారపడదు. జన్యువులు, వయసు, ఆరోగ్య పరిస్థితులు,ఒత్తిడి,భయం, గత అనుభవాలు,అంచనాలు, సామాజిక మద్దతు వంటి అంశాలు కూడా ప్రభావం చూపుతాయి.

**నొప్పి అంటే..**

నొప్పి అనేది కేవలం శరీరంలో కణజాలం దెబ్బతిన్నదానికి కొలమానం కాదు. ఇది శారీరక, మానసిక, సామాజిక అంశాల కలయికతో ఏర్పడే వ్యక్తిగత అనుభవం. అందుకే ఒకే రకమైన గాయం ఉన్న ఇద్దరు వ్యక్తులు పూర్తిగా భిన్నమైన స్థాయిలో నొప్పిని అనుభవిస్తారు. నొప్పి ప్రధానంగా వివిధ విధానాల్లో కనిపిస్తుంది. కణజాలం దెబ్బతినడం లేదా వాపు కారణంగా వచ్చే నొప్పిని నోసిసెప్టివ్ పెయిన్ అంటారు.నరాల వ్యవస్థకు నష్టం కలిగినప్పుడు వచ్చే నొప్పిని న్యూరోపాథిక్ పెయిన్ అంటారు. స్పష్టమైన కణజాల లేదా నరాల నష్టం లేకపోయినా నొప్పిని ప్రాసెస్ చేసే విధానంలో మార్పులవల్ల కలిగే నొప్పిని నోసిప్లాస్టిక్ పెయిన్‌గా పేర్కొంటారు. నొప్పిని ఎంత తీవ్రంగా అనుభవిస్తామన్నదానిలో నాడీ వ్యవస్థ, జన్యువులు కూడా ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. నొప్పి సంకేతాలను నియంత్రించే అనేక రసాయనాలు,రిసెప్టర్లు,నాడీ మార్గాలు శరీరంలో ఉంటాయి.నరాల చివరల సున్నితత్వం, హార్మోన్లు,శరీరంలోని వివిధ రసాయ నాల ప్రభావం మారడం వల్ల కూడా ఒకే గాయానికి ఇద్దరువ్యక్తులు భిన్నంగా స్పందిస్తారు.

# విద్యార్థులకు వర్క్‌బుక్స్ పంపిణీ





- ప్రభుత్వ సహకారాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలి

**భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి - ఆగస్టు 27, రావులపల్లి కలాన్, చేవెళ్ల నియోజకవర్గం :** రావులపల్లి కలాన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు విద్యాశాఖ ద్వారా సరఫరా చేసిన వర్క్‌బుక్స్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయసింహారెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వం అన్ని రకాల సహాయ, సహకారాలను అందిస్తోందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రశేఖర్ రెడ్డి, ప్రశాంతి, మోహన్ రెడ్డి, ఆనందం, రేష్మా బేగం, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

# భక్తి, సంప్రదాయం ఉట్టిపడేలా..

## అచ్చమ్మకుంట తండాలో తీజ్ ఉత్సవాల సందడి







- చిన్నారుల చేతిలో పెద్ద పండుగ.. పవిత్రంగా తీజ్ వేడుకలు

**దేవరకొండ భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి తిరుపతి వడ్త్య :** మండలంలోని అచ్చమ్మకుంట తండా గ్రామపంచాయతీలో తీజ్ పండుగ వేడుకలు అత్యంత ఘనంగా, పవిత్రంగా జరిగాయి. బంజారా గిరిజనుల అత్యంత పవిత్రమైన పండుగ అయిన తీజ్ పండుగను పురస్కరించుకుని గ్రామ చిన్నారులు 9 రోజుల పాటు కఠిన ఉపవాస చేపట్టి, సంప్రదాయ బద్ధంగా వేడుకలను నిర్వహించారు. చిన్నారులు సంప్రదాయ దుస్తులలో, చేతిలో తీజ్ తొట్టెలతో చేసిన నృత్యాలు, భజనలతో గ్రామమంతా సందడిగా మారింది. ఈ వేడుకలకు గ్రామ సర్పంచ్ నేనావత్ కుమార్ నాయక్ హాజరై చిన్నారులను అభినందించారు. గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ.. తమ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతూ చిన్నారులు ఇలా పండుగలు జరుపుకోవడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# సురంగల్‌లో ముసాయిదా ఓటర్ల జాబితా పరిశీలన






- ఎస్ఐఆర్-2026పై వార్డు సభ.. ఓటర్లకు అవగాహన కల్పించిన అధికారులు
- చైర్‌పర్సన్ సోనియా దర్శన్, కౌన్సిలర్లు, బీఎల్‌ఓలు పాల్గొనడం

**భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి - ఆగస్టు 27, సురంగల్, చేవెళ్ల నియోజకవర్గం :** ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా ఎస్ఐఆర్-2026 ముసాయిదా ఓటర్ల జాబితా పరిశీలనపై సురంగల్‌లో గురువారం వార్డు సభ నిర్వహించారు. సురంగల్ వార్డు కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముసాయిదా ఓటర్ల జాబితాను పరిశీలించి, ఓటర్ల వివరాలను సరిచూసుకునే విధానంపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మొయినాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి షాబాద్ సోనియా దర్శన్, మున్సిపల్ కమిషనర్, స్థానిక వార్డు కౌన్సిలర్లు గడ్డం లక్ష్మి వెంకటరెడ్డి, కర్రోల శ్రీధర్, బీఎల్‌ఓలు, నాయకులు, గ్రామ పెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు. ఓటర్ల జాబితాలో తమ పేరు, వివరాలను ప్రతి ఒక్కరూ పరిశీలించుకొని ఏవైనా తప్పులు లేదా అభ్యంతరాలు ఉంటే సంబంధిత అధికారులకు తెలియజేయాలని సూచించారు.

# కళాకారులకు గుర్తింపు కార్డులు



డైరెక్టర్ ఏనుగు నరసింహారెడ్డి

**హైదరాబాద్ భవిష్యత్ ప్రజాపాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 27:** రాష్ట్ర సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశాల మేరకు తెలంగాణ సాంస్కృతిక శాఖ డైరెక్టర్ ఏనుగు నరసింహారెడ్డి ఐడి కార్డులు ఛార్జ్ చేయడానికి ప్రణాళికలు రూపొందించారు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారులు ఆధ్వర్యంలో రాష్ట్ర సాంస్కృతిక శాఖకు సిఫారసు చేస్తారు వారు సిఫారసు చేసిన వాటిని మీ సేవ ద్వారా ఐడి కార్డులు జారీ ప్రక్రియకు చర్యలు తీసుకుంటారు ప్రతి కళాకారుడు తన కళారూపానికి సంబంధించిన ఫోటోలు ఐడి కార్డు కావాల్సిన వివరాలు తెలియజేస్తూ జిల్లాలోమండల రెవిన్యూ అధికారి గాని, ఎస్సై గాని సిఫారసు డిపిఆర్ కు చేయవలసి ఉంటుంది అక్కడనుండి రాష్ట్ర సాంస్కృతిక శాఖ డైరెక్టర్ కు సిఫారసు చేస్తారు డిపిఆర్ఓ సి ఫర్ చేసిన వారికి ఐడి కార్డులు జారీ చేయడం జరుగుతుంది ఈ విషయాన్ని ప్రతి నిరుద్యోగ కళాకారులు, కళాకారునిలు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర సాంస్కృతిక శాఖ డైరెక్టర్ ఏనుగు నరసింహారెడ్డి కోరారు.

# ఉద్యోగుల హక్కుల సాధనకు ఐక్య పోరాటం

- **ఇందిరాపార్క్ వద్ద మహాధర్నాలో టీజేఏసీ, టీయూఎన్‌టీఈఏ ప్రతినిధుల భాగస్వామ్యం**
- **ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి.. చర్చల ద్వారా సమస్యలకు ముగింపు పలకాలి**

**రంగారెడ్డి జిల్లా,మహేశ్వరం భవిష్యత్ ప్రజాపాలన :** ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని, ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించాలని కోరుతూ హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద గురువారం నిర్వహించిన మహాధర్నాలో టీజేఏసీ, టీయూఎన్‌టీఈఏ ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొని తమ సంఘీభావాన్ని ప్రకటించారు. ఉద్యోగుల హక్కులు, సంక్షేమం, భద్రతతో పాటు సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై ఉద్యోగుల సమస్యలపై తమ గళాన్ని వినిపించారు. ఉద్యోగుల సమస్యలు కేవలం వ్యక్తిగత సమస్యలు కాదని, వాటి వెనుక వేలాది మంది ఉద్యోగుల కుటుంబాల భవిష్యత్తు ముడిపడి ఉందని ప్రతినిధులు పేర్కొన్నారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లపై ప్రభుత్వం తక్షణమే దృష్టి సారించాలని, ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో చర్చలు నిర్వహించి సమస్యలకు పరిష్కార మార్గం చూపాలని వారు కోరారు. ఉద్యోగుల ప్రయోజనాలకు సంబంధించిన అంశాలను కాలయాపన చేయకుండా పరిష్కరించడం ద్వారా ప్రభుత్వంపై ఉద్యోగుల్లో మరింత విశ్వాసం పెరుగుతుందని అన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ఉద్యోగ సంఘాలు నిర్వహిస్తున్న ఉద్యమాలను ప్రభుత్వం




పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారం కోసం నిర్వహించిన ఈ మహాధర్నా ఉద్యమ వాతావరణాన్ని తలపించింది. మహాధర్నాలో టీజేఏసీ చైర్మన్ మరం జగదీశ్, టీఎన్జీవో ప్రధాన కార్యదర్శి ముజీబ్, టీయూఎన్‌టీఈఏ అధ్యక్షుడు ఖాదిర్‌ఖాన్‌లతో కలిసి టీయూఎన్‌టీఈఏ ప్రధాన కార్యదర్శి జయరామ్ పాల్గొన్నారు. ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, సానుకూల దృక్పథంతో చూడాలని విజ్ఞప్తి చేశారు.

**ఉద్యోగుల ఐక్యతే బలం**

ఈ సందర్భంగా టీయూఎన్‌టీఈఏ ప్రధాన కార్యదర్శి జయరామ్ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సంఘాల మధ్య ఐక్యత ఎంతో అవసరమన్నారు. "ఉద్యోగుల హక్కుల కోసం జరిగే పోరాటంలో ప్రతి ఉద్యోగి




భాగస్వామి కావాలి. న్యాయమైన డిమాండ్ల సాధన కోసం సంఘాలు ఐక్యంగా ముందుకు సాగితే ప్రభుత్వంపై సమస్యల పరిష్కారానికి మరింత ప్రభావవంతమైన ఒత్తిడి తీసుకురావచ్చు. ఉద్యోగుల గొంతుకను బలంగా వినిపించడమే మా లక్ష్యం" అని అన్నారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించే విషయంలో ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని, సంఘాల ప్రతినిధులతో చర్చలు జరిపి ప్రతి అంశాన్ని పరిష్కరించేందుకు కార్యాచరణ రూపొందించాలని జయరామ్ కోరారు. ఉద్యోగుల హక్కుల పరిరక్షణ విషయంలో ఎలాంటి రాజీ ఉండదని, అవసరమైన సందర్భాల్లో ప్రజాస్వామ్య పద్ధతిలో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు.

**ఉద్యమానికి సంఘీభావం**

మహాధర్నాలో పాల్గొన్న టీజేఏసీ చైర్మన్ మరం జగదీశ్, టీఎన్జీవో ప్రధాన కార్యదర్శి ముజీబ్, టీయూఎన్‌టీఈఏ అధ్యక్షుడు ఖాదిర్‌ఖాన్‌లతో కలిసి ఉద్యోగ సంఘాల ప్రతినిధులు సమస్యల పరిష్కారం కోసం తమ మద్దతును తెలియజేశారు. ఉద్యోగుల డిమాండ్లపై ప్రభుత్వం స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఉద్యోగుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ, పెండింగ్ సమస్యల పరిష్కారం వంటి అంశాలపై మహాధర్నా వేదికగా ప్రతినిధులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఉద్యోగుల సమస్యలు పరిష్కరించేవరకు సంఘాల తరఫున నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఉద్యోగుల ఐక్యతను మరింత బలోపేతం చేసి భవిష్యత్‌లో కూడా న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం సమష్టిగా ముందుకు సాగుతామని పేర్కొన్నారు.

**పలువురు ప్రతినిధుల పాల్గొ**

ఈ మహాధర్నాలో టీయూఎన్‌టీఈఏ ప్రధాన కార్యదర్శి జయరామ్, సంయుక్త కార్యదర్శి పరమేష్, ఏపీ రాజు, కే. ప్రవీణ్, ఎన్‌టీఈఏ సభ్యుడు, పీజేటీఏయూ ప్రతినిధులు పాల్గొన్నారు. ఇందిరాపార్క్ వద్ద జరిగిన మహాధర్నాలో ఉద్యోగ సంఘాల నాయకులు, ప్రతినిధులు, సభ్యులు పాల్గొని తమ సంఘీభావాన్ని తెలిపారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఐక్యంగా ముందుకు సాగుతామని, చర్చల ద్వారా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని ఉద్యోగ సంఘాల ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఉద్యోగుల హక్కుల పరిరక్షణే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.

# నిద్రిస్తున్న వ్యక్తి మెడలో నుండి వెండి గొలుసు చోరీ







- **ముగ్గురు యువకులను అరెస్టు చేసిన ఉప్పల్ పోలీసులు**

**ఉప్పల్,ఆగష్టు27(భవిష్యత్ ప్రజాపాలన):** ఉప్పల్ ఎల్ఎఫ్సీ బస్టాప్ వద్ద నిద్రిస్తున్న వ్యక్తి మెడలోని వెండి గొలుసును బలవంతంగా లాక్కెళ్లిన ఘటనలో ముగ్గురు యువకులను ఉప్పల్ పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం.. సత్యనారాయణపురం కాలనీకి చెందిన రాచకొండ శ్రీనివాస్ చారి (31) క్యాబ్ డ్రైవర్గా పనిచేస్తున్నాడు. ఈ నెల 24న రాత్రి నాగోల్లో స్నేహితుడి పుట్టినరోజు వేడుకలకు హాజరై జూపిటర్ స్కూటర్పై తిరిగి వస్తుండగా ఉప్పల్ ఎల్ఎఫ్సీ బస్ స్టాప్ వద్ద ఆగాడు. తెల్లవారుజామున 2 గంటల సమయంలో అక్కడే నిద్రపోయాడు.అదే సమయంలో గ్లామర్ మోటార్సైకిల్పై వచ్చిన ముగ్గురు వ్యక్తులు శ్రీనివాస్ చారి మెడలోని సుమారు మూడు తులాల వెండి గొలుసును బలవంతంగా లాక్కొని పరారయ్యారు.బాధితుడి ఫిర్యాదుతో ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.సీసీ కెమెరాల ఫుటేజీ, విశ్వసనీయ సమాచారం ఆధారంగా ఈ నెల 26న ఉప్పల్ రాజ్యలక్ష్మి థియేటర్ వద్ద బనాల కార్తీక్ కుమార్ (19), నంపల్లి శివ (19)లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మరో నిందితుడు కందలకోయ గణేశ్ (19)ను 27న ఉప్పల్ స్టేడియం మెట్రో వద్ద అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి చోరీకి ఉపయోగించిన మోటారైసైకిల్, వెండి గొలుసును స్వాధీనం చేసుకున్నారు.ముగ్గురూ చిన్ననాటి స్నేహితులని, చెడు అలవాట్లకు బానిసలై డబ్బుల కోసం చోరీకి పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. ప్రధాన నిందితుడు కార్తీక్ గతంలోనూ చోరీ కేసుల్లో ఉన్నట్లు వెల్లడించారు.

# హిందీలో విజ్ఞానం.. ఆవిష్కరణలకు వేదిక

- **సెప్టెంబర్ 25న ఐసీఏఆర్-సీఆర్ఐడీఏలో టెక్నికల్ హిందీ సెమినార్-2026**
- **శాస్త్రీయ, సాంకేతిక అంశాలపై హిందీలో మేధోమథనం.. పరిశోధన ఫలితాలు, ఆవిష్కరణలపై నిపుణుల చర్చ**

**రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం భవిష్యత్ ప్రజాపాలన:** శాస్త్రీయ, సాంకేతిక పరిజ్ఞానాన్ని హిందీ మాధ్యమంలో విస్తృతంగా అందుబాటులోకి తీసుకురావడంతో పాటు పరిశోధన, ఆవిష్కరణలు, నూతన సాంకేతికతలపై శాస్త్రవేత్తల మధ్య జ్ఞాన మార్పిడికి వేదిక కల్పించే లక్ష్యంతో హైదరాబాద్‌లోని ఐసీఏఆర్–సెంట్రల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ డ్రైలాండ్ అగ్రికల్చర్ ఆధ్వర్యంలో 'టెక్నికల్ హిందీ సెమినార్–2026' నిర్వహించనున్నారు. హిందీ పక్షోత్సవం–2026లో భాగంగా సెప్టెంబర్ 25న ఈ సదస్సును నిర్వహించనున్నట్లు ఐసీఏఆర్–సీఆర్ఐడీఏ డైరెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ సింగ్ తెలిపారు. శాస్త్రీయ, సాంకేతిక అంశాలపై హిందీలో విద్వత్ చర్చలను ప్రోత్సహించడం, పరిశోధన రంగంలో సాధించిన విజయాలు, అభివృద్ధి చెందుతున్న జ్ఞానం, నూతన ఆవిష్కరణలు, వృత్తిపరమైన అనుభవాలను పరస్పరం పంచుకోవడం ఈ సదస్సు ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. విజ్ఞానాన్ని కేవలం ఒక భాషకు పరిమితం చేయకుండా ప్రజలకు,పరిశోధకులకు సులభంగా అర్థమయ్యే రీతిలో అందించేందుకు భారతీయభాషల్లో శాస్త్రీయ సమాచార వ్యాప్తి ఎంతో అవసరమని పేర్కొన్నారు.

**వివిధ రంగాల నిపుణుల భాగస్వామ్యం**

టెక్నికల్ హిందీ సెమినార్‌లో ఐసీఏఆర్––సీఆర్ఐడీఏతో పాటు ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్‌కు చెందిన హైదరాబాద్‌లోని వివిధ సంస్థల శాస్త్రవేత్తలు, అధికారులు, పరిశోధక విద్యార్థులు, సిబ్బంది,



విషయ నిపుణులు పాల్గొననున్నారు. ఇతర పరిశోధన, విద్యాసంస్థలకు చెందిన నిపుణులు కూడా తమ పరిశోధనా అనుభవాలు, సాంకేతిక పరిజ్ఞానం, ఆవిష్కరణలను ఈ వేదిక ద్వారా పంచుకోనున్నారు. వివిధ శాస్త్రీయ రంగాలకు చెందిన నిపుణులు ఒకే వేదికపై సమావేశం కావడం ద్వారా మేధోపరమైన సంప్రదింపులకు, పరిశోధనా ఆలోచనల మార్పిడికి, కొత్త ఆవిష్కరణలకు దోహదం చేసే అవకాశం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. ముఖ్యంగా వర్షాధార వ్యవసాయం, వాతావరణ మార్పులు, సహజ వనరుల పరిరక్షణ, సుస్థిర అభివృద్ధి వంటి అంశాలపై సమగ్ర చర్చలు జరగనున్నాయి.

**సమకాలీన అంశాలపై పరిశోధనా పత్రాలకు ఆహ్వానం**

సెమినార్ కోసం పలు సమకాలీన అంశాలపై పరిశోధనా పత్రాలు, ప్రజెంటేషన్లను ఆహ్వానించారు. వికసిత్ భారత్ ఏ2047, వాతావరణ మార్పు–వర్షాధార వ్యవసాయం, విజ్ఞాన శాస్త్రం–అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలు, సహజ వనరులు–సుస్థిర అభివృద్ధి, పరిపాలన, అధికార భాష హిందీ–విజ్ఞాన ప్రసారం తదితర అంశాలపై పత్రాలను సమర్పించవచ్చని తెలిపారు. ఎంపికైన పరిశోధనా పత్రాలను సెమినార్‌లోని సాంకేతిక సమావేశాల్లో హిందీ భాషలో ప్రదర్శించనున్నారు. శాస్త్రవేత్తలు, పరిశోధకులు, విద్యార్థులు, అధికారులు, సంబంధిత రంగాల నిపుణులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని నిర్వాహకులు కోరారు.

**గడువులు ఇవే..**

సెమినార్‌లో పాల్గొనదలచిన వారు తమ పరిశోధనా పత్రాల సారాంశాలను సెప్టెంబర్ 6, 2026లోగా, పూర్తి పత్రాలను సెప్టెంబర్ 17, 2026లోగా సమర్పించాల్సి ఉంటుంది. ఎంపికైన పత్రాలను సెప్టెంబర్ 25న జరిగే సాంకేతిక సమావేశాల్లో హిందీలో ప్రదర్శించేందుకు అవకాశం కల్పిస్తారు. సెమినార్‌కు సంబంధించిన నేపథ్య అంశాలు, పత్రాల సమర్పణ విధానం, భాగస్వామ్య మార్గదర్శకాలు, ముఖ్యమైన తేదీలతో కూడిన పూర్తి సమాచారాన్ని ఐసీఏఆర్––సీఆర్ఐడీఏ అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.

**'బరానీ దర్పణ్'కు శ్రీకారం**

హిందీ ద్వారా శాస్త్రీయ, సాంకేతిక పరిజ్ఞాన వ్యాప్తిని మరింత విస్తృతం చేసే మరో ప్రయత్నంగా ఐసీఏఆర్––సీఆర్ఐడీఏ అర్ధవార్షిక హిందీ పత్రిక 'బరానీ దర్పణ్' ప్రచురణకు శ్రీకారం చుడుతోంది. ఈ పత్రిక ప్రారంభ సంచిక కోసం శాస్త్రీయ, సాంకేతిక అంశాలకు సంబంధించిన పాండిత్యపూర్వక, ప్రజాదరణ పొందిన వ్యాసాలను ఆహ్వానిస్తున్నారు. విజ్ఞాన శాస్త్రాన్ని ప్రజలకు చేరువ చేయడంలో భాష కీలక పాత్ర పోషిస్తుందని, పరిశోధనా ఫలితాలు సాధారణ ప్రజలకు కూడా అర్థమయ్యేలా అందించాల్సిన అవసరం ఉందని నిర్వాహకులు పేర్కొన్నారు. "విజ్ఞానం అభివృద్ధికి ఇంధనం అయితే.. ఆ విజ్ఞానాన్ని ప్రజలకు చేరవేసే భాష సమాజ పురోగతికి వంతెన. హిందీలో శాస్త్రీయ, సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా అందుబాటులోకి తీసుకురావడం ద్వారా పరిశోధనకు, ఆవిష్కరణలకు మరింత ప్రజా భాగస్వామ్యం కల్పించవచ్చు" అని డాక్టర్ వినోద్ కుమార్ సింగ్ పేర్కొన్నారు. టెక్నికల్ హిందీ సెమినార్–2026కు సంబంధించిన సారాంశాలు, పూర్తి పరిశోధనా పత్రాలతో పాటు 'బరానీ దర్పణ్' కోసం వ్యాసాలను ఎతీఅఋ.తీఋఎష్ఋంష్ఋఋఅబఎష్ఋస్త్రఏస్త్రఋ అశ్రీ.ఎశీఎకు పంపవచ్చని ఐసీఏఆర్–సీఆర్ఐడీఏ అధికారులు తెలిపారు. సెమినార్, పత్రిక ద్వారా శాస్త్రీయ పరిజ్ఞానాన్ని హిందీ భాషలో మరింత విస్తృతంగా ప్రచారం చేయడమే లక్ష్యంగా కార్యక్రమాలను కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు.

# ముసాయిదా ఓటర్ల జాబితాపై వార్డు సభలు



- **ఎస్ఐఆర్-2026పై ప్రజలకు అవగాహన.. అర్హులైన ఓటర్లు పేర్లు నమోదు చేసుకోవాలి**
- **వ్యత్యాసాలున్న ఓటర్లు ఆధార పత్రాలతో ఆగస్టు 28 నుంచి 31 వరకు హాజరుకావాలి**

**భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి - ఆగస్టు 27, శంకర్‌పల్లి, చేవెళ్ల నియోజకవర్గం :** శంకర్‌పల్లి పురపాలక సంఘం పరిధిలో ఎస్ఐఆర్–2026 ప్రక్రియలో భాగంగా ముసాయిదా ఓటర్ల జాబితాపై గురువారం ఉదయం 10 గంటలకు బుల్కాపూర్, సింగపూర్, రామంతాపూర్, ఫతేపూర్ వార్డు కార్యాలయాలతో పాటు శంకర్‌పల్లి మునిసిపల్ కార్యాలయంలో వార్డు సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా బూత్ స్థాయి అధికారులు ప్రజలకు, హాజరైన సభ్యులకు ఎస్ఐఆర్–2026 ప్రక్రియపై విస్తృత అవగాహన కల్పించారు. ముసాయిదా ఓటర్ల జాబితాలో ప్రతి ఒక్కరూ తమ పేరు, చిరునామా, ఇతర వివరాలను పరిశీలించుకోవాలని సూచించారు. జాబితాలో పేరు లేని అర్హులైన భారతీయ పౌరులు ఓటరుగా నమోదు చేసుకునేందుకు అవసరమైన ప్రక్రియను వివరించారు. 2026 అక్టోబర్ 1 నాటికి 18 సంవత్సరాలు పూర్తి చేసుకునే అర్హులు ఫారం–6తో పాటు ప్రకటన పత్రం, అవసరమైన ఆధార పత్రాలను సమర్పించి ఓటరుగా నమోదు చేసుకోవాలని తెలిపారు. పేరు, చిరునామా లేదా ఇతర వివరాల్లో తప్పులు, వ్యత్యాసాలు ఉంటే ఫారం–8తో పాటు ప్రకటన పత్రం, అవసరమైన ఆధార పత్రాలు సమర్పించాలని సూచించారు. ముసాయిదా జాబితాలో అనర్హులుగా గుర్తించిన వ్యక్తులపై అభ్యంతరాలు ఉంటే ఫారం–7 ద్వారా నమోదు చేయవచ్చని ప్రజలకు వివరించారు. ముసాయిదా ఓటర్ల జాబితాలో వ్యత్యాసాలకు సంబంధించి శంకర్‌పల్లి పట్టణంలో సుమారు 3,000 మంది ఓటర్లకు నోటీసులు జారీ చేసినట్లు అధికారులు తెలిపారు. నోటీసులు అందుకున్న వారు ఎన్నికల సంఘం నిర్దేశించిన ఆధార పత్రాలతో ఆగస్టు 28 నుంచి 31 వరకు నేరుగా సహాయ ఓటరు నమోదు అధికారి, మునిసిపల్ కమిషనర్ యోగేష్ ఎదుట హాజరై తమ వివరాలను సమర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్‌పర్సన్ సాత ప్రవీణ్ కుమార్, వైస్ చైర్‌పర్సన్ జూలకంటి శ్వేతా పాండురంగారెడ్డి, కౌన్సిల్ సభ్యులు, మునిసిపల్ కమిషనర్ యోగేష్, మేనేజర్ అంజన్ కుమార్, బూత్ స్థాయి అధికారులు, మునిసిపల్ సిబ్బంది, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# చదువుకు చేయూత - పిల్లలకు సామాగ్రి అందజేత



- **ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు 70 వేల రూపాయల విలువగల సామాగ్రి అందజేసిన ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారవేత్త కూటికంటి నరేష్**

**భవిష్యత్ ప్రజాపాలన పాలకుర్తి:** తిరుమలగిరి గ్రామంలోని ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు 70 వేల రూపాయల విలువ గల సామాగ్రిని మానవత్వంతో అందజేసిన తిరుమలగిరి వాస్తవ్యులు ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారవేత్త కూటి కంటి నరేష్ ఈ సందర్భంగా కూటి కంటి నరేష్ మాట్లాడుతూ.. ప్రైమరీ స్కూల్ విద్యార్థులు మంచి చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆశలు నెరవేర్చాలని అన్నారు. స్కూల్ విద్యార్థులకు విలువైన సామాగ్రిని అందజేసిన కూటి కంటి నరేష్ కు ఉపాధ్యాయ బృందం విద్యార్థులు శాలువాతో ఘనంగా సత్కరించారు.

# పాత కక్షలతో తమ్ముడిపై కొడవలితో దాడి



- **వ్యవసాయ పొలంలో పని చేసుకుంటుండగా అన్న దాడి.. భుజానికి గాయం**
- **కేసు నమోదు చేసి నిందితుడి అరెస్ట్.. జైలుకు తరలింపు**

**భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి - ఆగస్టు 27, ఇరుకుంట తండా, చేవెళ్ల నియోజకవర్గం :** ఇరుకుంట తండాలో పాత కక్షల నేపథ్యంలో అన్న తన తమ్ముడిపై కొడవలితో దాడికి పాల్పడిన ఘటన చోటుచేసుకుంది. వివరాల ప్రకారం.. బుధవారం సాయంత్రం విస్లావత్ రవి తన వ్యవసాయ పొలంలో పనులు చేసుకుంటుండగా, అతని అన్న శంకర్ పాత కక్షలను మనసులో పెట్టుకొని కొడవలితో రవిపై దాడి చేశాడు. ఈ దాడిలో కొడవలి దెబ్బ రవి ఎడమ భుజానికి తగలడంతో గాయమైంది. బాధితుడు రవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దాడికి పాల్పడిన శంకర్‌ను గురువారం అరెస్ట్ చేసి జైలుకు తరలించినట్లు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా పీఐ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా వ్యవహరిస్తే ఎంతటివారైనా ఉపేక్షించకుండా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## మంత్రి జూపల్లి కృష్ణారావు గారికి సమాచార హక్కు చట్టం

# ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమానికి ఆహ్వానం



సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జాతీయ చైర్మన్ డాక్టర్ చంటి ముదిరాజ్ గారి ఆధ్వర్యంలో కమిటీ ప్రతినిధులు తెలంగాణ రాష్ట్ర మంత్రి శ్రీ జూపల్లి కృష్ణారావు గారిని హైదరాబాద్ సెక్రటేరియట్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అక్టోబర్ నెలలో సమాచార హక్కు చట్టం ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని రవీంద్ర భారతిలో నిర్వహించనున్న ప్రత్యేక కార్యక్రమానికి మంత్రి శ్రీ జూపల్లి కృష్ణారావు గారిని ముఖ్య అతిథిగా హాజరు కావాలని కోరుతూ ఆహ్వానించడం జరిగింది. సమాచార హక్కు చట్టం ద్వారా ప్రజలకు కల్పించిన హక్కులు, పారదర్శక పాలనలో ఆర్టీఐ చట్టం ప్రాధాన్యత, ప్రజల్లో సమాచార హక్కుపై అవగాహన పెంపొందించడం తదితర అంశాలపై ఈ కార్యక్రమంలో చర్చించనున్నట్లు డాక్టర్ చంటి ముదిరాజ్ గారు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అలాగే సమాచార హక్కు చట్టం సమర్థవంతమైన అమలుకు తీసుకోవాల్సిన చర్యలు, ఆర్టీఐ కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యలపై కూడా మంత్రి గారితో చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు సూర స్రవంతి, జాతీయ ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం, రాష్ట్ర ఉపాధ్యక్షులు అరవింద్ యాదవ్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గుడ్డేటి ప్రవీణ్, రేపాక కిషన్ తదితరులు పాల్గొన్నారు. రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గుడ్డేటి ప్రవీణ్, రేపాక కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## నోటీసెమొ రాకపోయే ! విచారణకేమొ వేలాయే ! ఏమి సేతురా రామా !

ఓటర్ జాబితా సవరణ 2026 (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) పై ప్రజల సూచనలు, అభ్యంతరాలు వ్యక్త పరచక ముందే, క్రొత్తగా ఓటు నమోదు చేసుకోవడానికి ఫారమ్ 6 భౌతికముగా అందజేయక, భౌతికముగా నోటీసులు జారీ చేయకుండా, శనివారం 29 ఆగస్టు రోజు నుండి విచారణ మొదలు పెట్టడం ఎంతవరకు సమంజసమని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. భౌతికముగా ఫారమ్ 6, 7, 8 లు ఆగస్టు 17 నుండి ఇవ్వవలసి ఉండగా 10 రోజులు గడుస్తున్నా నేటికీ ఇవ్వకపోవటం అధికారుల నిర్లక్ష్యంనకు పరాకాష్టగా ఉన్నది. ఇట్టి విచారణలో సంతానం మధ్య 9 నెలల కంటే తక్కువ వయస్సు వ్యత్యాసం వుండకూడదని, తల్లి దండ్రులకు, సంతానానికి మధ్య 15 సంవత్సరాల వ్యత్యాసం వుండకూడదని, సంతాన సందర్భంగా తల్లి దండ్రులకు 50 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు వ్యత్యాసం వుండకూడదని, ఓటరుకు, తాతా మామ్మలకు మధ్య 40 సంవత్సరాల వయస్సు వ్యత్యాసం వుండకూడదని, ప్రస్తుత రోల్ మరియు చివరి ఓటర్ జాబితా సవరణలో తల్లిదండ్రుల పేరు వేరుగా ఉండటం. వేర్వేరు బంధువుల రకంతో (తండ్రి/తల్లి) మ్యాప్ చేయబడి ఉండటం. మొదట తండ్రిగా, చివరి ఓటర్ జాబితా సవరణలో భర్తగా మ్యాప్ చేయబడి ఉండటం వంటి కఠినతర నిబంధనలను పెట్టి: పాస్‌పోర్ట్, జనన ధృవీకరణ పత్రం, విద్యా/ మెట్రిక్యులేషన్ ధృవీకరణ పత్రంలను జత పరిచమనీ ఒత్తిడి



చేస్తున్నారు, లేదంటే ఓటు హక్కు కోల్పోతారని అధికారులు హెచ్చరిస్తున్నారు. అక్షరాస్యత శాతం అంతంత మాత్రమే ఉన్న మన రాష్ట్రంలో పాస్‌పోర్ట్, జనన ధృవీకరణ పత్రంలు ఎక్కడ నుండి తెస్తారని, ఓటు సవరణ సమయంలో ఎన్నికల సంఘం ఉన్నతాధికారులు ప్రజలకు తెలిపిన విషయం ఒకరకంగా ఉండగా, క్రింది స్థాయిలో ప్రజలకు అందుబాటులో లేకుండా విచారణ పేరుతో మిగిలి ఉన్న కాస్తా కూస్తా ఓట్లను అంతం చేయడానికి చేస్తున్న ప్రయత్నంగా ఉన్నదని భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు అందె లక్ష్మణ్ రావు, సుమనళిని, సింగదాసరి గణేష్, శ్రీ బాబు తదితరులు దుయ్యబట్టారు. గురువారం రోజున పుప్పలగూడ హరిజన బస్తీ, సంతోష్ నగర్ కమ్యూనిటీ హాల్ నందు బి.ఆర్.ఎస్ పార్టీ తరపున ఓటర్ల జాబితా సహాయ శిబిరం నిర్వహించడం జరిగిందని, శిబిరంనకు ప్రజా స్పందన బాగుందని, విచ్చేసిన ఓటర్లకు, ఓటు ముసాయిదాలో పేరు ఉందని మురసి పోకుండా సంబంధిత బూత్లెవల్ అధికారులను కలసి నోటీస్ విషయమై సమాచారం తెలుసుకోండని, బాధ్యతగా ఉండండని,

## కూకట్‌పల్లి నియోజకవర్గంలో భారీ కాంగ్రెస్ పార్టీ చేరికలు

- **కాంగ్రెస్ పార్టీకి రోజురోజుకు పెరుగుతున్న ప్రజాదరణ**



**భవిష్యత్ ప్రజాపాలన, కూకట్‌పల్లి, ఆగస్టు 27, 2026:** కూకట్‌పల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి ప్రజాదరణ రోజురోజుకు పెరుగుతోంది. నియోజకవర్గంలోని అల్లాపూర్ డివిజన్ శివాజీనగర్‌లో కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు జరిగాయి. వివిధ రాజకీయ పార్టీలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ విధానాలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి లక్ష్యాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. దీంతో



శివాజీనగర్‌లో రాజకీయ సందడి నెలకొంది. స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మణ్ గౌడ్ గారి సారథ్యంలో నిర్వహించిన ఈ చేరికల కార్యక్రమం టీపీసీసీ ఉపాధ్యక్షులు, తెలంగాణ కమ్మ కార్పొరేషన్ చైర్మన్, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ బండి రమేష్ గారి సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్తలకు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానం పలికారు.

**కాంగ్రెస్‌కు పెరుగుతున్న ఆదరణ**

ఈ సందర్భంగా శ్రీ బండి రమేష్ గారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల పట్ల ప్రజల్లో మంచి స్పందన లభిస్తోందని అన్నారు. ప్రభుత్వ విధానాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన



నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరడం శుభపరిణామమని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయడంతో పాటు, నియోజకవర్గ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ నిరంతరం పనిచేస్తోందని బండి రమేష్ తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి అవసరాలను గుర్తించి, క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న వారి సంఖ్య రోజురోజుకూ



పెరుగుతుండటం పార్టీ పట్ల ప్రజల్లో ఉన్న విశ్వాసానికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో కూకట్‌పల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలమైన శక్తిగా ఎదుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

**క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి పిలుపు**

కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడంలో ప్రతి నాయకుడు, కార్యకర్త భాగస్వామ్యం ఎంతో కీలకమని బండి రమేష్ అన్నారు. పార్టీ సిద్ధాంతాలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి లక్ష్యాలను ప్రతి ఇంటికీ, ప్రతి కుటుంబానికీ చేరేలా విస్తృతంగా ప్రచారం చేయాలని పార్టీ శ్రేణులకు సూచించారు. ప్రజలతో నిరంతరం మమేకమై వారి సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలే పార్టీకి వెన్నెముక అని, ప్రతి కార్యకర్తను కలుపుకొని సమష్టిగా ముందుకు సాగితే కూకట్‌పల్లి నియోజకవర్గంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని అన్నారు. కాంగ్రెస్ కుటుంబంలో కొత్తగా చేరిన ప్రతి ఒక్కరికీ బండి రమేష్ హృదయపూర్వక స్వాగతం పలికారు. పార్టీ బలోపేతం కోసం కొత్తగా చేరిన నాయకులు, కార్యకర్తలు సైతం చురుకుగా పనిచేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా ప్రజల పక్షాన నిలబడి సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని సూచించారు.

**భారీగా పాల్గొన్న కాంగ్రెస్ శ్రేణులు**

ఈ కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, మార్కెటింగ్ కమిటీ సభ్యులు, టెంపుల్ కమిటీ సభ్యులు, డివిజన్ అధ్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు, యూత్ కాంగ్రెస్, చీూఖ× నాయకులు, మైనారిటీ నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు, సేవాదళ్ నాయకులు, సోషల్ మీడియా ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన కొత్త నాయకులు, కార్యకర్తల రాకతో శివాజీనగర్‌లో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. రాబోయే రోజుల్లో మరిన్ని చేరికలు జరిగే అవకాశం ఉందని స్థానిక నాయకులు పేర్కొన్నారు. నియోజకవర్గంలో పార్టీని సంస్థాగతంగా మరింత బలోపేతం చేసి, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ కాంగ్రెస్ పార్టీని ప్రజలకు మరింత చేరువ చేయాలని నాయకులు, కార్యకర్తలు సంకల్పం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీకి పెరుగుతున్న ఆదరణతో కూకట్‌పల్లి నియోజకవర్గంలో రాజకీయంగా పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం కనిపిస్తోంది. ప్రజా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను ప్రధాన అజెండాగా తీసుకుని

## పుస్తక సమీక్ష.. వీరుని విజయం

ఎంతకాలం జీవించామన్నది కాదు, ఎలా జీవించామన్నదే ముఖ్యం. ఈ కోవకు చెందిన వాడే భారత స్వాతంత్ర్య సమరయోధుడు చంద్రశేఖర్ ఆజాద్. 'నా పేరు ఆజాద్, నా తండ్రి పేరు స్వతంత్రం, నా ఇల్లు జైలు..' అంటూ కోర్టులో చెప్పిన ఆ మాటలు 15 ఏళ్ల ప్రాయంలోనే ఈ దేశంపై ఆజాద్‌కున్న నిబద్ధతకు నిదర్శనం. ఆజాద్ సహచరుల్లో కొంతమంది ఆయనతో గడిపిన రోజులను గుర్తు చేసుకుంటూ రాసిన వ్యాసాలను ఇలా పుస్తక రూపంలో తీసుకురావడం గొప్ప విషయం. వాళ్లు ఎప్పుడో రాసిన వ్యాసాలను తెలుగులోకి అనువదించి ఈ తరానికి అందించిన రచయిత నిర్మలానంద కృషి ప్రశంసనీయం. దీశీశీఎం

ఆనాటి విప్లవ సహచరులు ఆజాద్‌తో తమ అనుబంధాన్ని ఇందులో ప్రస్తావించారు. ఆజాద్ జీవిత కథనంతా వారి మాటల్లో వ్యక్తపరిచారు. సంస్కృతం చదువుకునేందుకు తల్లిదండ్రులకు చెప్పకుండా బెనారస్ చేరుకున్న ఆజాద్ 'సహాయ నిరాకరణ సంస్కృత విద్యార్థి' సంఘంలో చేరి సంఘ కార్యక్రమాల్లో పాల్గొని 15 బెత్తం దెబ్బల శిక్షను అనుభవించాడు. అప్పటివరకు గాంధీజీ ఆలోచనలకు ఆకర్షితుడైన ఆజాద్.. చౌరీచౌరా ఘటన తర్వాత గాంధీ ఉద్యమాన్ని ఆపేయడంతో నిరాశకు గురయ్యాడు. ఆ తర్వాత దేశ స్వాతంత్ర్యం కోసం విప్లవ పంథాను అనుసరించడంలో భాగంగా హిందూ రిపబ్లికన్ అసోషియేషన్‌లో చేరాడు. కాకోరి కేసులో ప్రధాన నిందితుడిగా ఆజాద్ రహస్య జీవితాన్ని అనుభవించినా తన సహచరులను ఎన్నడూ వీడలేదు. అసెంబ్లీ బాంబు కేసు తీర్పులో భగత్‌సింగ్, బటుకేశ్వర్ దత్తులను కాపాడుకునేందుకు ఆజాద్ ఎంతో ప్రయత్నిస్తాడు. ఆ ప్రయత్నంలోనే తనకు అత్యంత సన్నిహితుడైన చరణ్ వోహ్రా మృతి చెందడం చూసి గంభీరమైన ఆ యువతేజం ఒక్కసారిగా దుఃఖిస్తుంది.

ఆజాద్‌కు విప్లవం ఎంత ముఖ్యమో విప్లవకారులన్నా ఎనలేని ప్రేమ. అందుకే జైల్లో ఉన్న భగత్‌సింగ్, ఇతర సహచరులను కాపాడుకునేందుకు గాంధీజీని కలిసి వేడుకుంటాడు. అయినా గాంధీజీ, కాంగ్రెస్





ఆజాద్ విజ్ఞప్తిని నిరాకరించిన తీరు ఎంతో నిరాశను కలిగిస్తుంది. ఆజాద్ కోసం ప్రాణమిచ్చే సహచరులున్నారు, ప్రాణాలు తీసే మిత్రద్రోహులూ ఉన్నారు. తన సహచరుడు వీరభద్ర తివారీ చేసిన ఆ ద్రోహం కారణంగానే ఆల్‌ఫ్రెడ్ పార్క్‌లో పోలీసులకు తటస్థపడతాడు ఆజాద్. ఆంగ్లేయుల చేతిలో ప్రాణాలు వదలొద్దని తనను తాను కాల్చుకొని అమరత్వాన్ని పొందుతాడు. తన యవ్వన ప్రాయాన్ని ఈ దేశానికి అంకితం చేసి ఆజాద్ అస్తికలతో 45 ఏళ్ల తర్వాత శోభాయాత్ర నిర్వహిస్తారు ఆయన సహచరులు. ఆజాద్ అమరుడైన చోటును చూసి ఆయన ఉద్యమ సహచరులు ఒక్కసారిగా భావోద్వేగానికి గురవుతారు. 'అక్కడున్న ఆజాద్ విగ్రహం మాకేదో విప్లవ సందేశం ఇస్తుంది. మేమంతా సిద్ధంగా ఉన్నాం. మాలోపల చైతన్యం ఉద్వేగం పొంగసాగాయి' అనే మాటాలు పాఠకులకు ఉత్తేజాన్నిస్తాయి. ఆజాద్ అస్తికలు బనారసీ బాగ్‌లోని మ్యూజియంలోనే ఉన్నా ఆయన ఆలోచనలు మాత్రం మన ఆచరణలో ఉన్నాయి. స్వేచ్ఛ అంటే కేవలం విదేశీ పాలన నుంచి విముక్తి పొందడం మాత్రమే కాదని, అన్యాయానికి ఎదురొడ్డి నిలబడే ధైర్యమని నిరూపించిన విప్లవకారుడు చంద్రశేఖర్ ఆజాద్.. నిరంతర స్ఫూర్తి.

# శుభకార్యాల్లో లక్ష్మీశ్రీ సందడి..

## ప్రజలతో ఆత్మీయ పలకరింపు





**మణికొండ, నార్సింగి, శంషాబాద్:** మణికొండ, నార్సింగి, శంషాబాద్ ప్రాంతాల్లో నిర్వహించిన పలు వివాహాలు, గృహప్రవేశ కార్యక్రమాల్లో లక్ష్మీశ్రీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను, నూతన గృహ యజమానులను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. వారి జీవితాలు సుఖసంతోషాలు, ఆరోగ్యం,ఐశ్వర్యంతో నిండాలని ఆకాంక్షించారు. ప్రజలతో ఆత్మీయంగా మమేకమవుతూ వారి కుటుంబ శుభకార్యాల్లో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని లక్ష్మీశ్రీ తెలిపారు.ప్రతి కుటుంబంలో సంతోషం, శాంతి ఐశ్వర్యం వెల్లివిరియాలని ఆమె ఆకాంక్షించారు.

## రాఖీ పండుగ సందర్భంగా శుభాకాంక్షలు



- **టంగుటూరు గ్రామ ప్రజలకు సర్పంచ్ బద్దం హరిత కృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి శుభాకాంక్షలు**
- **అన్నాచెల్లెళ్ల అనుబంధం చిరస్థాయిగా నిలవాలి.. ప్రతి కుటుంబంలో ఆనందం వెల్లివిరియాలి**

**భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి -ఆగస్టు 27, టంగుటూరు, చేవెళ్ల నియోజకవర్గం:** శంకర్‌పల్లి మండలం టంగుటూరు గ్రామ ప్రజలకు రాఖీ పండుగ సందర్భంగా గ్రామ సర్పంచ్ బద్దం హరిత కృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. రక్షాబంధన్ పండుగ అన్నాచెల్లెళ్ల మధ్య ప్రేమ, ఆప్యాయత, అనురాగానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యుల మధ్య ప్రేమాభిమానాలు మరింత బలపడాలని, అన్నాచెల్లెళ్ల అనుబంధం ఎల్లప్పుడూ చిరస్థాయిగా నిలవాలని కోరుకున్నారు. టంగుటూరు గ్రామ ప్రజలందరికీ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేస్తూ, పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## తిమ్మాజిపేట ఎస్ఐపై ఆరోపణలు అవాస్తవం





**నాగర్ కర్నూల్ డీఎస్పీ బుర్రి శ్రీనివాస్**

**నాగర్ కర్నూల్ : భవిష్యత్ ప్రజా పాలన జర్నలిస్ట్ రఘు సాగర్ :** తిమ్మాజిపేట ఎస్సైపై సోషల్ మీడియాలో వస్తున్న ఆరోపణల గురించి గురువారం సాయంత్రం నాగర్ కర్నూల్ సీఐ అశోక్ రెడ్డితో కలిసి డిఎస్పి బుర్రి శ్రీనివాస్ మీడియా సమావేశం నిర్వహించారు,ఈ సందర్భంగా బుర్రి శ్రీనివాస్ మాట్లాడుతూ.. తిమ్మాజిపేట ఎస్ఐపై సోషల్ మీడియాలో వస్తున్న ఆరోపణల్లో నిజం లేదని డీఎస్పీ బుర్రి శ్రీనివాస్ స్పష్టం.. ఎస్ఐ ఎలాంటి తప్పు చేయలేదని తేల్చిచెప్పిన డీఎస్పీ, ఎస్ఐ మూత్ర విసర్జన చేశారంటూ జరుగుతున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని వెల్లడి.. ఆరోపణలకు సంబంధించి ఎలాంటి మెడికల్ ఆధారాలు ఎలాంటి మెడికల్ ఆధారాలు లేవన్న విచారణ అధికారి సీఐ అశోక్ రెడ్డి, ఘటనలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని స్పష్టం చేసిన అధికారులు, కావాలనే కొందరు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని అధికారుల వెల్లడి. ఘటనపై ఎస్ఐతో పాటు విచారణ అధికారి సీఐ అశోక్ రెడ్డి పూర్తి వివరాలు వెల్లడించారు. వాస్తవాలు తెలుసుకోకుండా యూట్యూబ్ ఛానెళ్లు తప్పుడు వార్తలు ప్రచారం చేయవద్దని డీఎస్పీ హెచ్చరిక. అసత్యాలు, అవాస్తవాలను ప్రచారం చేస్తే సంబంధిత యూట్యూబ్ ఛానెళ్లపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం. ప్రజలు సోషల్ మీడియాలో వచ్చే అసత్య ప్రచారాలను నమ్మవద్దని అధికారులు సూచించారు.

# జీరో క్యాలరీలు అని చెప్పి కృత్రిమ స్వీటెనర్లను

## అధికంగా ఉపయోగిస్తున్నారా.. అయితే జాగ్రత్త..



కృత్రిమ స్వీటెనర్లను చక్కెరకు ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయాలుగా చాలామంది భావిస్తుంటారు. ముఖ్యంగా బరువు తగ్గాలని కోరుకునేవారు, మధుమేహం లేదా రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించుకోవాలనుకునేవారు వీటిని ఎక్కువగా ఉపయోగిస్తుంటారు. అయితే వీటిని దీర్ఘకాలం తీసుకోవడం వల్ల కలిగే ప్రభావాలపై తాజాగా నిర్వహించిన ఓ అధ్యయనం కొన్ని కీలక విషయాలను వెల్లడించింది. కృత్రిమ స్వీటెనర్ల వినియోగం టైప్-2 మధుమేహం, మెటబాలిక్ సిండ్రోమ్ వంటి సమస్యల ముప్పుతో సంబంధం కలిగి ఉంటుందని పరిశోధన సూచించింది. ఫ్రాంటియర్స్ ఆఫ్ న్యూట్రిషన్ జర్నల్‌లో ప్రచురితమైన ఈ మెటా-విశ్లేషణలో అమెరికా, యూరప్, జపాన్‌కు చెందిన సుమారు 7.2 లక్షల మంది పెద్దల సమాచారాన్ని పరిశీలించారు. ఇందులో ఆరు వేర్వేరు అధ్యయనాల నుంచి సేకరించిన డేటాను విశ్లేషించారు. ముఖ్యంగా కృత్రిమ స్వీటెనర్లను పదేళ్లకు పైగా తీసుకున్నవారిలో టైప్-2 మధుమేహం వచ్చే ప్రమాదం 31 శాతం అధికంగా ఉన్నట్లు అధ్యయనం గుర్తించింది. భౌతికశాస్త్రం అర్థంచేసుకోవడం

**ఎలాంటి ప్రభావం పడుతుంది..**

కృత్రిమ స్వీటెనర్లను తక్కువ క్యాలరీలు కలిగిన చక్కెర ప్రత్యామ్నాయాలుగా ఉపయోగిస్తారు. ఇవి డైట్ డ్రింక్స్, షుగర్-ఫ్రీ పానీయాలు, ప్రాసెస్డ్ ఫుడ్స్, కొన్ని పాల ఉత్పత్తుల్లో కూడా ఉంటాయి. అందువల్ల తాము తీసుకునే ఆహారంలో కృత్రిమ స్వీటెనర్లు ఉన్నాయా లేదా తెలుసుకోవడానికి ఉత్పత్తుల లేబుళ్లను పరిశీలించడం అవసరం. మధుమేహం లేదా రక్తంలో చక్కెర స్థాయిలకు సంబంధించిన సమస్యలు ఉన్నవారు చక్కెర వినియోగాన్ని తగ్గించేందుకు కృత్రిమ స్వీటెనర్లను ఎంచుకుంటారు. అయితే వీటిని ఎక్కువకాలం తీసుకోవడం వల్ల శరీరంలోని జీవక్రియపై ఎలాంటి ప్రభావం పడుతుందనే అంశంపై మరింత క్లినికల్ పరిశోధన అవసరమని నిపుణులు చెబుతున్నారు. కృత్రిమ స్వీటెనర్ల అధిక వినియోగం పేగుల్లోని సూక్ష్మజీవుల సమతుల్యతను ప్రభావితం చేస్తుందని అధ్యయనాలు సూచిస్తున్నాయి. గట్ మైక్రోబయోమ్‌లో మార్పులు చోటుచేసుకోవడం వల్ల ఇన్సులిన్ సెన్సిటివిటీపై ప్రభావం పడే అవకాశం ఉంటుంది. శరీరంలోని సాధారణ జీవక్రియ ప్రక్రియలకు కూడా అంతరాయం కలిగే అవకాశం ఉంటుందని పరిశోధనలు సూచిస్తున్నాయి.

Edited,Printed,Published and Owend by CHITLA DIVYA ,Printed at POTHUGANTI RACHANA , G2, TSRINIVAS, ROAD NO : 4 , RANGAREDDY , Hyderabad- 500035 . Published at H.NO : 177/P , PLOT NO : 402 ANJAMMA RESIDENCY , MANIKONDA , Hyderabad - 500089, Telangana. Editor : CHITLA VIJAYKUMAR REDDY , RNI : TGTEL/26/A0153 e-mail : bhavishyatprajapalana@gmail.com , Cell : 81061 86888